RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 327 | ఎడిటర్ : బి. వెంకటేశం | ఆదివారం, మార్చి , 2 , 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

# పేదల నివాసాల్లో "గృహజ్యోతి" వెలుగులు



- అల్పాదాయ వర్గాలకు "గృహజ్యోతి"తో ఊరట – "గృహజ్యోతి" పథకంపై అన్ని వర్గాల సంతృప్తి
- ఆర్థిక భారం తగ్గడం పట్ల వినియోగదారుల హర్షం – విద్యుత్ బిల్లుల డబ్బుల ఆదాతో ఇతర ఖర్చులకు వినియోగం
- రాష్ట్రవ్యాప్తంగా 25,85,652 మంది లబ్ధిదారులకు ప్రయోజనం
- ఫిబ్రవరిలో 25,71,046 మంది లబ్ధిదారులకు బిల్లులు అందజేత – 24,97,311 సర్వీసులకు జీరో బిల్లులు
- రాష్ట్రవ్యాప్తంగా 97.13 శాతం లబ్ధిదారులకు జీరో బిల్లుతో ఉపశమనం
- రాష్ట్రంలో 17,99,08,246 యూనిట్ల వినియోగానికి జీరో బిల్లు
- లబ్ధిదారులకు జనవరిలో రూ.76,24,38,273 సబ్సిడీ అందజేసిన ప్రభుత్వం

12లో..

### మణిపూర్‌లో శాంతి భద్రతల పరిస్థితిపై

## అమిత్ షా సమీక్షా



**న్యూఢిల్లీ,మార్చి,01:** మణిపూర్‌లో శాంతి భద్రతల పరిస్థితిపై నేడు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించ నున్నారు. మణిపూర్‌లో దాదాపు రెండు సంవత్స రాలుగా మైతీ, కుకీ జాతుల మధ్య ఘర్షణలు జరు గుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది ఫిబ్రవరి 9వ తేదీన ఆ రాష్ట్ర సిఎం బీరెన్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. అనంతరం ఫిబ్రవరి 13వ తేదీన ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పరిపా లన విధించడం జరిగింది. కాగా, హెూంమంత్రి అమిత్ షా గతేడాది నవంబర్‌లో శాంతి భద్రతలపై సీనియర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర సాయుధ బలగాలను (సిఎపిఎఫ్), ఆ రాష్ట్ర పోలీసు అధికారులను శాంతి భద్రతలు కాపాడాలని అమిత్ షా ఆదేశించారు. అయినప్పటికీ అక్కడ ఘర్షణలు చెలరేగిన సంగతి తెలిసిందే.

## ఢిల్లీలో ఆ వాహనాలకు పెట్రోల్, డీజిల్ బంద్

### రవాణశాఖ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా ఆదేశాలు



**న్యూఢిల్లీ,మార్చి,01:** దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య భూతంతో పోరాడుతున్న విషయం తెలిసిందే. రోజురో జుకీ అక్కడ కాలుష్యం పెరుగుతోంది. దీంతో కాలుష్య నివారణకు ఢిల్లీ సర్కార్ తాజాగా సంచలన నిర్ణయం తీసుకుంది. 15 ఏళ్లు పైబడిన వాహనాలకు మార్చి31 తర్వాత బంకుల్లో పెట్రోల్, డీజిల్ పోయవద్దని ఆదే శించింది. ఈ మేరకు రవాణశాఖ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా ఈరోజు ఢిల్లీలోని అన్ని పెట్రోల్ బంకులకు ఆదేశాలు జారీ చేశారు. ఏప్రిల్ 1 నుంచి అందరూ తప్పకుండా నిబంధనలు అమలు చేయాలని బంకుల యజమానులను ఆదేశించారు.

### మల్టీప్లెక్స్ థియేటర్లకు

## హైకోర్టులో ఊరట

### పిల్లలను అన్ని షోలకు అనుమతించాలి: తెలంగాణ హైకోర్టు

- 16 ఏళ్ల లోపు పిల్లలను అన్ని షోలకు అనుమతించాలని సవరణ ఉత్తర్వులు జారీ - మరోవైపు బెనిఫిట్, ప్రీమియర్, స్పెషల్ షోలకు అనుమతి నిరాకరణ - తదుపరి విచారణను మార్చి 17కు వాయిదా..



**హైదరాబాద్, మార్చి, 01, తెలంగాణ పత్రిక :** తెలంగాణలోని మల్టీప్లెక్స్ థియేటర్లకు హైకోర్టులో ఊరట లభించింది. 16 ఏళ్ల లోపు పిల్లలను అన్ని షోలకు అనుమతించాలని న్యాయస్థా నం సవరణ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జనవరి 21న ఇచ్చిన ఉత్తర్వులను సవరించింది. మ రోవైపు తెలంగాణలో బెనిఫిట్, ప్రీమియర్, స్పెషల్ షోలకు అనుమతి నిరాకరించింది. తదుపరి విచా రణను మార్చి 17కు వాయిదా వేసింది.

సినిమా టికెట్ల ధరల పెంపు, ప్రత్యేక షోల అనుమతి వ్యవహారంపై దాఖలైన పిటిషన్ల విచారణ సమయంలో జస్టిస్ బి. విజయ్ సేన్‌రెడ్డి ధర్మాసనం ఇటీవల కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. సెకండ్ షోలకు పిల్లలు వెళ్లడం ద్వారా వారి ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. న్యాయవాది వాదనలతో ఏకీభవించిన కోర్టు... రాత్రి 11 గంటల నుంచి ఉదయం 11 గంటల వరకు 16 ఏళ్ల లోపు పిల్లలను థియేటర్లలోకి అనుమతించొద్దని ఆదేశాలు జారీ చేసింది. అలాగే ఈ విషయమై అన్ని వర్గాలతో చర్చించి తగు నిర్ణయం తీసుకోవాలని సూచించింది. ఈ క్రమంలో మల్టీప్లెక్స్ యాజమాన్యాలు హైకోర్టు ఉత్తర్వులపై మధ్యంతర పిటిషన్ దాఖలు చేశాయి. పిల్లల ప్రవేశంపై ఆంక్షల కారణంగా తాము ఆర్థికంగా నష్టపోతున్నామని తమ పిటిషన్‌లో పేర్కొన్నాయి. దీనిపై రాష్ట్ర సర్కార్ నిర్ణయం తీసుకునేవరకు హైకోర్టు ఆంక్షలను ఎత్తివేయాలని కోరాయి. తాజాగా ఈ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం గత ఉత్తర్వులను సవరించి, 16 ఏళ్ల లోపు పిల్లలను అన్ని షోలకు అనుమతించాలని తెలిపింది.

### ఈ మార్చి నెల

## అధిక ఉష్ణోగ్రతలు

- 124 ఏళ్ల తర్వాత రికార్డు స్థాయిలో ఫిబ్రవరి నెలలో ఉష్ణోగ్రతలు
- మార్చిలోనూ సగటుని మించి ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్
- భారత వాతావరణ శాఖ హెచ్చరికలు..



**న్యూఢిల్లీ, మార్చి, 01:** భారత వాతావరణ శాఖ ఈ వేసవిలో పలు ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హెచ్చరిం చింది. దీని కారణంగా గోధుమ, శనగ వంటి పంటలకు నష్టం వాటిల్లవచ్చని తెలిపింది. మార్చి నెలలో దేశవ్యాప్తంగా ఎండలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరికలు జారీ చేసింది. దేశంలోని అనేక ప్రాంతాల్లో మార్చి నెలలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సగటు కం టే ఎక్కువగా ఉంటాయని భారత వాతావరణ శాఖ సీనియర్ శాస్త్రవేత్త డీఎస్ పాయ్ పేర్కొన్నారు. 2023 తరువాత ఉష్ణోగ్రతల పరంగా ఫిబ్రవరి 2025 రెండవ అత్యంత వేడిగా నమోదైందని ఆయన తెలిపారు. దేశంలో 1901తర్వాత ఫిబ్రవరి నెలలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదైన ట్లు వెల్లడించారు. సగటు ఉష్ణోగ్రత 22 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ నమో దైందని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా మొదటిసారి సగటు కనిష్ఠ ఉష్ణోగ్రత 15 డి గ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా నమోదైందని ఆయన తెలిపారు. 124ఏళ్ల తర్వా త అత్యంత వేడి కలిగిన ఫిబ్రవరిగా ఇది నమోదైందని ఆయన వెల్లడించారు.

### నేను రాజీనామా చేసి, నా స్థానంలో

## మరొకరిని గెలిపించేందుకు సిద్ధం

### - కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

- జిల్లాకు మంత్రి పదవి ఇవ్వడానికి సమీకరణాలు అడ్డొస్తే రాజీనామా చేస్తానన్న ఎమ్మెల్యే
- రంగారెడ్డి జిల్లా కార్యకర్తలకు అన్యాయం చేయవద్దని విజ్ఞప్తి
- ఇటీవల పార్టీలోకి వచ్చిన వారికి మంత్రి పదవులు ఇచ్చారని ఆవేదన



**హైదరాబాద్, మార్చి, 01, తెలంగాణ పత్రిక :** రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవి ఇవ్వడానికి సామాజిక సమీకరణాలు అడ్డొస్తే తాను రాజీ నామాచేసి, ఎవరినైనా గెలిపించేందుకు సిద్ధమ ని జిల్లాకు చెందిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, రంగారెడ్డి జిల్లా కార్యకర్తలకు అన్యాయం చేయవద్దని, జిల్లా అభివృద్ధి కోసం అవసరమైతే తాను రాజీనా మా చేయడానికి కూడా సిద్ధమేనని అన్నారు. జిల్లాలో మంత్రి ప్రాతినిధ్యం కోసం రాజీనా మా చేయమంటే చేస్తానని వ్యాఖ్యానించారు. ఇటీవల పార్టీలోకి వచ్చిన వారికి మంత్రి పదవులు ఇచ్చారని వాపోయారు.

## 5.8 మీటర్ల మట్టిదిబ్బ కింద నలుగురి ఆనవాళ్లు: మంత్రి జూపల్లి

**హైదరాబాద్, మార్చి, 01, తెలంగాణ పత్రిక :** ఎస్ఎల్‌బీసీ సొరంగంలో గల్లంతైన ఎనిమిది మంది ఆచూకీ మరికొన్ని గంటల్లో లభించే అవకాశముందని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. టన్నెల్ బోరింగ్ మిషన్‌ను కట్ చేస్తున్నామని తెలిపారు. మనుషుల ఆనవాళ్లు ఉన్నచోట తవ్వకాలు జరుగుతున్నట్లు చెప్పారు.








## మార్చి 9 న సిపిఎం రాష్ట్ర నేత
# కాసాని ఐలయ్య సంస్మరణ సభ

### సిపిఎం జిల్లా కార్యదర్శి
### మచ్చ వెంకటేశ్వర్లు




కొత్తగూడెం టౌన్ మార్చి 1 ( తెలంగాణ పత్రిక): మార్చి 9 వ తేదీన పీడిత ప్రజల ప్రియతమ నేత అమరజీవి కామ్రేడ్ కాసాని ఐలయ్య సంస్మరణ సభ ఏర్పాటు చేస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక మంచికంటి భవన్ లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు కనకయ్య అధ్యక్షతన జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం పరితపించిన వ్యక్తి కాసాని అని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జిల్లా నాయకుడిగా పార్టీ నిర్మాణానికి విశేషమైన కృషి చేశారని తెలిపారు.ప్రత్యేకించి ఇళ్ల స్థలాల పోరాటాలు నిర్వహించి వేల మందికి ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో కాసాని కృషి మరువలేనిది అని కొనియాడారు. కామ్రేడ్ కాసాని జీవితం ఆయన వ్యక్తిత్వం కమ్యూనిస్టు నాయకుడిగా ఆదర్శ వంతమైన జీవితాన్ని గడిపిన జీవిత విశేషాలను నేటి తరానికి వివరించడం భవిష్యత్ లో కాసాని స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించడానికి సన్నద్ధం చేయడానికి సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు అఖిలభారత మరియు రాష్ట్ర నాయకత్వం హాజరవుతారనీ అన్నారు.అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏజె రమేష్ లిక్కి బాలరాజు అన్నవరపు సత్యనారాయణ జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ కొండపల్లి శ్రీధర్ వీర్ల రమేష్ భూక్యా రమేష్ యాస నరేష్ తులసి రాం వెంకటరత్నం వేణు లక్ష్మి సత్య వినోద తదితరులు పాల్గొన్నారు

# శనగలను మద్దతు ధరకు కొనుగోలు చేయాలి

### - క్వింటాల్ శనగలకు 5650 రూపాయల మద్దతు ధర-శనగలు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పైఅధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



సిరిసిల్ల, మార్చి 01,(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లాలో రైతులు పండించిన శనగల పంటను పూర్తిస్థాయిలో మద్దతు జరుపు కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శనగలు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలో మొత్తం 175 ఎకరాలలో శనగల సాగు జరిగిందని, మొత్తం 1347 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అన్నారు.బోయినపల్లి ,చందుర్తి ,కొన రావు పేట్, రుద్రంగి మండలాల్లో ప్యాక్స్ , డిసిఎం కేంద్రాల ద్వారా శనగలు కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. శనగలు కొనుగోలు కేంద్రంలో అవసరమైన తేమ యంత్రాలు, టార్పాలిన్ కవర్లు, వెయింగ్ యంత్రాలు, గన్ని బ్యాగులు ఇతర సామాగ్రి అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి శనగల తరలింపు కోసం వాహనాలను సన్నద్ధం చేయాలని అన్నారు. శనగలు కొనుగోలు కేంద్రాల పై విస్తృత ప్రచారం కల్పించాలని, రైతులకు క్వింటాల్ ప్రభుత్వం 5650 చెల్లించి మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని అవగాహన కల్పించాలని, తక్కువ ధరకు అమ్ముకోకుండా చూసుకోవాలని అన్నారు.కొనుగోలు కేంద్రాల సమీపంలో శనగలు భద్రపరిచేందుకు అవసరమైన గో డౌన్లను గుర్తించాలని అన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డులు, ఎఫ్.సి.ఐ, ప్రైవేట్ గోదాముల పరిశీలించి భద్రపరిచేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. శనగల కొనుగోలుకు సంబంధించి కనీసం మద్దతు ధర, పంట నాణ్యత పరిశీలన , తేమ శాతం , ఇతర నాణ్యత ప్రమాణాలపై అధికారులకు అవసరమైన శిక్షణ కార్యక్రమం సిబ్బందికి అందించాలని, జిల్లాలో శనగల కొనుగోలు కేంద్రం త్వరితగతిన ఏర్పాటు చేసి రైతుల నుంచి కొనుగోలు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన హమాలీలు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెఫెడ్ అధికారి హబీబ్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జలిబేగం, డి సి ఓ రామకృష్ణ , డిఎం సివిల్ సప్లై రజిత డిసిఎస్ఓ వసంత లక్ష్మి సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# రోజురోజుకు ఎండుతున్న పంట పొలాల ఎకరాలు
# ఎమ్మెల్యే హామీ నెరవేర్చకపోవడంతోనే కష్టాలు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 01: రాజపేట మండలంలో భూగర్భ జలాలు అడుగంటి పోతుండడంతో కా ల్వల ద్వారా కాళేశ్వరం నీరు రాకపోవడంతో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హామీ నెరవేర్చకపోవడంతో ఎండిపోతున్న పంటల ఎకరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని రాజపేట మండలం జలసాధన సమితి జేఏసీ అధ్యక్షులు ఎర్ర గోకుల జస్వంత్, టిఆర్ఎస్ రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ లు అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాలలో ఆరుగాలం శ్రమించి పండిస్తున్న రైతుల పంటలు ఎండిపోతున్న విషయాన్ని మీడియాకు తెలియజేశారు.15వ, ప్యాకేజీ ద్వారా రాజపేట మండలంలోని గొలుసుకట్టు చెరువులన్నీ నీటితో నింపుతామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఇచ్చిన హామీ నెరవేర్చకపోవడం తో రైతుల తీవ్రంగా నష్టపోతున్నారని ఇప్పటికైనా స్పందించాలని డిమాండ్ చేశారు. దోమల సిద్ధులకు సంబంధించిన మూడు ఎకరాల పంట సేద్యంలో భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో రెండు ఎకరాలు ఎండిపోయాయని పశువుల మేతకు పంటను వదిలేసారని ఇలాంటి సంఘటనలు మండలంలో ఎన్నో ఉన్నాయని వారు అన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు ఫిజికల్ ఫిట్నెస్
# కలిగి ఉండాలి :కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామా రెడ్డి, మార్చ్ 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) చదువుతో పాటు విద్యార్థులకు ఫిజికల్ ఫిట్నెస్ నిర్వహించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం రాత్రి సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో బస చేసిన కలెక్టర్ శనివారం ఉదయం 6 గంటలకు యోగా చేస్తున్న విద్యార్థులతో పాటు కలెక్టర్ పాల్గొన్నారు. ప్రతీ రోజూ విద్యార్థులకు యోగా, వివిధ గేమ్స్ ఆడించాలని సూచించారు. అనంతరం ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పలువురు విద్యార్థులకు ఐఐటి ఆన్లైన్ తరగతుల్లో పాల్గొన్న విద్యార్థులతో మాట్లాడారు. ఆన్లైన్ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని, ఐఐటి లో సీటు సాధించాలని అన్నారు. కలెక్టర్ తో పాటు ప్రిన్సిపాల్ రఘు యున్నారు. బిక్కనూర్ లో పారిశు ధ్య కార్యక్రమాలను పరిశీలించి, ప్రతీ రోజూ గ్రామంలోని చెత్తను సేకరించాలని, అదేవిధంగా ఇంటింటి చెత్తను తడి పొడి విడివిడిగా సేకరించాలని, సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించాలని, ముఖ్యంగా జాతీయ రహదారి వెంబడి ఉన్న డాబా హొటల్ వద్ద చెత్తను తొలగించాలని తెలిపారు. పల్లె ప్రకృతి వనం ను పరిశీలించి వేసవి దృష్ట్యా చెట్లకు నీళ్ళు పొయాలని తెలిపారు. అనంతరం రోడ్డు ప్రకటన ఉన్న చెట్లకు కలెక్టర్ నీళ్ళు పోశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివ ప్రసాద్, ఎంపీడీఓ రాజ్ కిరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని శ్రద్ధతో చదువుకోవాలి

### కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి, మార్చ్1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) చదువుతో పాటు విద్యార్థులకు ఫిజికల్ ఫిట్నెస్ నిర్వహించాలని కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం రాత్రి సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో బస చేసిన కలెక్టర్ శనివారం ఉదయం 6 గంటలకు యోగా చేస్తున్న విద్యార్థులతో పాటు కలెక్టర్ పాల్గొన్నారు. ప్రతీ రోజూ విద్యార్థులకు యోగా, వివిధ గేమ్స్ ఆడించాలని సూచించారు. అనంతరం ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పలువురు విద్యార్థులకు ఐఐటి ఆన్లైన్ తరగతుల్లో పాల్గొన్న విద్యార్థులతో మాట్లాడారు. ఆన్లైన్ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని, ఐఐటి లో సీటు సాధించాలని అన్నారు. కలెక్టర్ తో పాటు ప్రిన్సిపాల్ రఘు యున్నారు. బిక్కనూర్ లో పారిశు ధ్య కార్యక్రమాలను పరిశీలించి, ప్రతీ రోజూ గ్రామంలోని చెత్తను సేకరించాలని, అదేవిధంగా ఇంటింటి చెత్తను తడి పొడి విడివిడిగా సేకరించాలని, సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించాలని, ముఖ్యంగా జాతీయ రహదారి వెంబడి ఉన్న డాబా హొటల్ వద్ద చెత్తను తొలగించాలని తెలిపారు. పల్లె ప్రకృతి వనం ను పరిశీలించి వేసవి దృష్ట్యా చెట్లకు నీళ్ళు పొయాలని తెలిపారు. అనంతరం రోడ్డు ప్రకటన ఉన్న చెట్లకు కలెక్టర్ నీళ్ళు పోశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివ ప్రసాద్, ఎంపీడీఓ రాజ్ కిరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాజపేట మండలాన్ని కరువు ప్రాంతంగా
# ప్రకటించాలని బిజెపి డిమాండ్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 01:రాజాపేట భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రైతు సమస్యల పై శనివారం తహసీల్దార్, ఎంపిడిఓ లకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మేకల రమేష్ మాట్లాడుతూ తక్షణమే రైతు భరోసా విడుదల చేయాలని,అదే విధంగా రేషన్ కార్డుతో సంబంధం లేకుండా అర్హులేన రైతులందరికీ వెంటనే పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని, పొట్టి మరి వాగు నుండి వృధాగా పోతున్న నీరును వెంటనే రాజాపేట మండలంలోని గొలుసు కట్టు చెరువులను నింపాలని,అదేవిధంగా బోరు బావులు ఎండిపోయినందున రైతు పొలాలు ఎండిపోతున్నందుకు వ్యవసాయశాఖ అధికారులు పర్యటించి రాజపేట మండలం ని కరువు మండలంగా ప్రకటించి తక్షణమే ఆదుకోవాలని ఎన్ఆర్ఈజీఎస్ నిధులు ద్వారా మండలంలోని అన్ని గ్రామాలలో నీటి తొట్లు ఏర్పాటుచేసి మూగజీవుల దాహం తీర్చి కాపాడాలని డిమాండ్ చేశారు రాజపేట మండలానికి కరువు ప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాజపేట మాజీ మండల అధ్యక్షులు కాయితీ బాలరెడ్డి,కిసాన్ మోర్చా అధ్యక్షులు మెందు భగవాన్ రెడ్డి,గాండ్ల నర్సింగ రావు,గోపగాని యాదగిరి,కుమ్మరి లక్ష్మణ్,భూరుగు శేఖర్ రెడ్డి,ఎర్రగోకుల వినోద్, బూక్య శ్రీను నాయక్,కాకల్ల నవీన్, మాయకోటి రాజు, జెన్న సిద్దులు, అంకతి భాస్కర్, బొంగోని నర్సింహా,జెట్ట సిద్దులు,ఐరేణి శ్రీధర్,కోయ ఉపేందర్,పెంట నాగరాజు,పుప్పాల నరేష్, దిడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తెల్ల రేషన్ కార్డు ఉందాలే బర్ ఇన్సూరెన్స్ పొందవచ్చు

### లక్ష్మీదేవి పల్లి బిజెపి మండల అధ్యక్షుడు,మాలోత్ గాంధీ నాయక్



కొత్తగూడెం ఆర్ సి మార్చి 1 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రికొత్తగూడెం జిల్లా. లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని. మీకు తెల్ల రేషన్ కార్డు ఉ ందా.అయితే మీరు లేబర్ ఇన్సూరెన్స్ కార్డు కూడా పొందవచ్చు. ఐదేళ్లకు కలిపి చెల్లించాల్సింది కేవలం రూ. 110 మాత్రమే. ఈ కార్డు ఉంటే అనేక ప్రయోజనాలు పొందవచ్చునని, కేంద్రం ఇచ్చే ఈ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, లక్ష్మీదేవి పల్లి మండల బిజెపి అధ్యక్షులు మాలోత్ గాంధీ నాయక్ తెలిపారు. శనివారం జరిగిన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ. కార్డు పొందటం ఎలా. దాని వలన ల భించే బెనిఫిట్స్ వివరాలను వివరించారు . లేబర్ ఇన్సూరెన్స్ కార్డు కావా లంటే... తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ లేబర్ ఇన్సూరెన్స్ కార్డును పొందవచ్చు. ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రం ఈ అవకాశం లేదన్నారు. ఏడాదికి రూ.22 మాత్రమే చెల్లిస్తే సరిపోతుందని, ఐదు సంవత్సరాలకు కలిపి ఒకేసారి ఈ డబ్బులను చెల్లించాలని, మొత్తం రూ. 110 అవుతుందని తెలిపారు. 18 నుంచి 55 ఏళ్ల వయసు ఉన్న స్త్రీ, పురుషులు అర్హులనో అన్నారు. రేషన్ కార్డు, ఆధార్ కార్డు, జిరాక్స్ జత చేయాలి. బ్యాంకు చలానా జత చేసి జిల్లా లేబర్ ఆఫీస్ లో ఇ వ్వాలి. దీని వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయి. పాలసీదారు సహజ మరణం పొందితే రూ. 1,30,000 అందుతాయి. అలాగే ప్రమాద వశాత్తూ మరణం జరిగే రూ. 6,00000 ఇన్సూరెన్స్ అందుతుందని వివరించారు. ఒక ఇంట్లో ఇద్దరు అడపిల్లలు వుంటే ఒకొక్కరికి వివాహ నజరానాగా రూ. 30,000లు అందుతాయి. ప్రసవ కానుకగా రెండు ప్రసవాలకు రూ. 30,000 చొప్పున వచ్చే అవకాశం ఉంది. ఈ లేబర్ ఇన్సూరెన్స్ కోసం మండలంలోని కార్మిక అధికారిని (లేబర్ ఆఫీసర్) మీ దగ్గరలో ఉన్న బిజెపి కార్యకర్తలను సంప్రదించాలని కోరారు. ఈ పథకం లో కార్మికులు మాత్రమే అనుకుంటారు. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి కుటుంబం ఈ పథకానికి అర్హులు అవుతారని తెలిపారు. వెంటనే మండలంలోని లేబర్ ఆఫీసర్ని సంప్ర దించాలని, లేని పక్షంలో మం డల బిజెపి కార్యాలయంలో సంప్రదించి వెంటనే లేబర్ ఇన్సూరెన్స్ కార్డు కోసం బిజెపి లక్ష్మీదేవి పల్లి మండల కార్యాలయానికి, . ఈ సెల్ 8074355572 సంప్రదించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్లారపు శ్రీనివాస్ రావు రావుల రాము. శివాజీ. కవిత రఘు. అరుణ. రాజేష్. పవన్ కళ్యాణ్. వినోద్ కుమార్,తదితరులు పాల్గొన్నారు,

## ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన
# మాదిగ అమరవీరులకు జోహార్లు

### ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు
### యాదగిరి మాదిగ




వెల్దుర్తి మండల ప్రతినిధి మార్చ్ 01 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు మాసాయిపేట మండల కేంద్రంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి ముక్క వినోద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మొగిలిగుండ్ల ప్రభాకర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు మాసాయిపేట యాదగిరి మాదిగ పాల్గొని ప్రసంగించారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో జాతి ఆత్మగౌరవాన్ని చాటిచెప్పి ఉమ్మడి రిజర్వేషన్ల వల్ల మాదిగ మాదిగ ఉపకులాలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ముప్పై ఏళ్లుగా కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ ఉ ద్యమకారులు ప్రభుత్వాల కుట్రలను ఎదురుకొంటూ అధికార ప్రభుత్వాలు అవలంభిస్తున్న మాదిగ వ్యతిరేక చర్యలను ఎండగడ్తూ జరిగిన పోరాటంలో ఎందరో మాదిగ ఉద్యమ కారులు అమరులయ్యిండ్రన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకోసం ముందుకు సాగుతామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మాదిగ, మాదిగ ఉపకులాల ఆకాం క్షను గౌరవించాలని ఎస్సీలను ఏబిసిడి వర్గీకరణచేసి మాదిగలకు, ఉ పకులాలకు న్యాయం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు దాతర్పల్లి బిక్షపతి మాదిగ, కార్యదర్శి భాస్కర్ మాదిగ, అక్కింపేట భాను మాదిగ, శేషన్ శరత్ మాదిగ, మాసాయిపేట గ్రామ అధ్యక్షులు బొడ్డు నరేష్ మాదిగ, శ్రావణ్ మాదిగ, చింటు మాదిగ, శ్రీకాంత్ మాదిగ, శ్రీరాములు మాదిగ, దేవిడ్ మాదిగ, సుదర్శన్ మాదిగ, కొత్తపేట నర్సింలు మాదిగ, లింగారెడ్డిపల్లి స్వామి మాదిగ, పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలు
# సజావుగా నిర్వహించాలి :కామారెడ్డి జిల్లా కలెక్టర్




కామారెడ్డి , మార్చి 1, తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి:ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సజావుగా, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు తావివ్వకుండా నిర్వహించాలని కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్టుమెంటల్ అధికారులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, ఈ నెల 5 నుండి 25 వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరుగుతున్న దృష్ట్యా పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. ఇప్పటికే జిల్లా సమన్వయ కమిటీ సమావేశం సంబంధిత అధికారులతో నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 38 కేంద్రాలలో 18,469 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, ఇందులో మొదటి సంవత్సరంలో 8743 మంది, ద్వితీయ సంవత్సరంలో 9726 మంది పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, విద్యుత్ సరఫరా, మెడికల్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, సూపరింటెండెంట్ రూంలో సీసీ టీవీ ఏర్పాటుచేయాలని తెలిపారు. ఏరోజు కారోజు ప్రశ్నపత్రాలు పోలీస్ స్టేషన్ నుండి బందోబస్తుతో తీసుకరావాలని తెలిపారు. ఇన్విజిలేషన్ డ్యూటీ లు ప్రక్క మండలం నుండి వేయాలని సూచించారు. పరీక్షలు ప్రశాంతంగా, ఎలాంటి సమస్య తలెత్తకుండా నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖాధికారి షేక్ సలాం, పరీక్షల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన అమరులకు నివాళులు



( తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట మార్చ్ 01)మండల కేంద్రమైన సదాశివపేటలో శనివారం నాడు ఎమ్ఆర్పిఎస్ మండల అధ్యక్షులు కోలకుంద మోహన్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన అమరులకు నివాళులర్పించడం జరిగింది. ఇందులో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పెద్ద గీత మాదిగ ఎంఎంఎస్ రాష్ట్ర నాయకురాలు, బుచ్చంద్ర మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఉపాధ్యక్షులు కాశీపురం ఆంజనేయులు ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాల్గొని వారు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ పోరులో భాగంగా అసువులు బాసిన అమరులకు నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎమ్ఐఎమ్ టౌన్ ప్రెసిడెంట్ గౌస్, జున్ను బాయ్, వసీం, జనార్ధన్ మాదిగ, రమేష్ మాదిగ, ప్రసాద్ మాదిగ, నరసింహులు మాదిగ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# సంపాదకీయం

## సమగ్ర అభివృద్ధికి ఆక్సిజన్ రిజర్వేషన్లు..!

భారత రాజ్యాంగం దేశంలో అత్యంత వెనుకబడిన, అణచివేయబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, మహిళలు, ఆర్థికంగా బలహీనుల అభివృద్ధికి రిజర్వేషన్ల విధానం ద్వారా ఎంతో దోహదం చేసింది. ఈ విధానం ద్వారా ప్రభుత్వ ఉద్యోగాల్లో, విద్యాలయాల అడ్మిషన్లు వంటి ప్రక్రియల్లో ఆయా వర్గాల ప్రవేశం సుగమమై వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతుల్లో విస్తృతమైన మార్పులు వచ్చినవి. ఇంతటి ప్రాధాన్యత కలిగిన రిజర్వేషన్ల వ్యవస్థను రద్దు చేయాలన్న ఉద్దేశంలో భాగంగా బీజేపీ తన పదేళ్ల పాలనలో వందకు పైగా ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడుల ఉపసంహరణ పేరుతో అమ్మివేసింది.దేశంలో ముస్లింల సామాజిక వెనుకబాటుతనం ముస్లిం రిజర్వేషన్ల అవసరాన్ని తప్పనిసరి చేస్తున్నది. మన దేశంలో ముస్లింలు భారతీయ మూల సూత్రాలైన ఏకేశ్వరోపాసన, గురు పరంపర, అగ్నిపూజ, నాట్యం, సంగీతం వంటి అంశాలను అనుసరించే సూఫీ మార్గాన్ని అనుసరించేవారు, అంతేకాక, అధికులు పాస్మాండ ముస్లింలు. ముస్లింల స్థితిగతులపై నియమించబడిన రాజేందర్ సచార్, సుధీర్ కమిటీలు ముస్లింలు ఎస్సీ, ఎస్టీల కంటే వెనుకబడి ఉన్నారని తెలిపినాయి. కాబట్టి ముస్లిం రిజర్వేషన్లు అనేవి మత కోణంలో కాకుండా సామాజిక, ఆర్థిక కోణంలో పరిగణిం చబడి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాల్లో అమలు అవుతున్నాయి. దాదాపు దేశవ్యాప్తంగా 15శాతం కన్నా ఎక్కువగా ఉన్న ప్రధాన మైనారిటీ వర్గం అయిన ముస్లింలను ప్రధాన జీవన స్రవంతిలోకి తీసుకురావటానికి ఈ రిజర్వేషన్లు దోహదం చేస్తాయి. ప్రభుత్వ సంస్థలు తగ్గితే ప్రభుత్వ ఉద్యోగాలు తగ్గుతాయి. క్రమంగా రిజర్వేషన్లు నామమాత్రంగా మారతాయి. దీనితో పైన పేర్కొన్న వర్గాలన్నిటికీ ప్రాతినిధ్యం తగ్గుతుంది. ఇది బీజేపీ ఉద్దేశం. కాని కాంగ్రెస్ పార్టీ అన్ని రంగాల్లో అణచివేయబడిన వర్గాల ప్రాధాన్యత పెంచటానికి 2024 ఎన్నికల మేనిఫెస్టోలో రిజర్వేషన్ల పరిమితి 50శాతం కంటే ఎక్కువగా పెంచుతామని ప్రకటించింది. బీజేపీ పదేళ్ల పాలనలో ప్రభుత్వ రంగ సంస్థల అమ్మటం, అనుయాయులకు ఓడ రేవులు విమానాశ్రయాలు ఇవ్వటం, మత విద్వేషాలు రెచ్చగొట్టడం మినహా చేసిన అభివృద్ధి ఏమీ లేదు. పైగా ప్రధానమంత్రి మోదీ ఎన్నికల ప్రచారంలో తన స్థాయిని దిగజార్చుకుని ముస్లిం రిజర్వేషన్లు వంటి అంశాలపై వ్యతిరేక వ్యాఖ్యలు చేయటం దురదృష్టకరం. అంతేగాక కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు తగ్గించి ముస్లింలకు 15శాతం రిజర్వేషన్లు ఇస్తుందని మరో అబద్ధపు ప్రచారం ప్రారంభించారు. వాస్తవానికి కాంగ్రెస్ ఎన్నికల పత్రంలో ఎక్కడా వీటి గురించి చర్చలేదు. అయితే భారత్‌లో తీవ్రంగా ఉన్న ఆదాయ అసమానతలను అంచనా వేసి ఆర్థిక విధానాల్లో మార్పులు తీసుకురావడం ద్వారా సంపద సమాన పంపిణీ చేస్తామని, ఆదాయ అసమానతల నిర్మూలన చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టో తెలిపింది. ఈ అంశాన్నే మోదీ వక్రీకరించారు. దేశంలో ముస్లింల సామాజిక వెనుకబాటుతనం ముస్లిం రిజర్వేషన్ల అవసరాన్ని తప్పనిసరి చేస్తున్నది. మన దేశంలో ముస్లింలు భారతీయ మూల సూత్రాలైన ఏకేశ్వరోపాసన, గురు పరంపర, అగ్నిపూజ, నాట్యం, సంగీతం వంటి అంశాలను అనుసరించే సూఫీ మార్గాన్ని అనుసరించేవారు, అంతేకాక, అధికులు పాస్మాండ ముస్లింలు. ముస్లింల స్థితిగతులపై నియమించబడిన రాజేందర్ సచార్, సుధీర్ కమిటీలు ముస్లింలు ఎస్సీ, ఎస్టీల కంటే వెనుకబడి ఉన్నారని తెలిపినాయి. కాబట్టి ముస్లిం రిజర్వేషన్లు అనేవి మత కోణంలో కాకుండా సామాజిక, ఆర్థిక కోణంలో పరిగణించబడి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాల్లో అమలు అవుతున్నాయి. దాదాపు దేశవ్యాప్తంగా 15శాతం కన్నా ఎక్కువగా ఉన్న ప్రధాన మైనారిటీ వర్గం అయిన ముస్లింలను ప్రధాన జీవన స్రవంతిలోకి తీసుకురావటానికి ఈ రిజర్వేషన్లు దోహదం చేస్తాయి. రిజర్వేషన్లను 50శాతానికి పెంచాలి అంటే కులగణన తప్పనిసరి. కులగణన ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల జనాభా వివరాలు తెలిసిన తర్వాత తదనుగుణంగా రిజర్వేషన్లు అమలైతే వారి ప్రాతినిధ్యం న్యాయంగా పెరిగి సామాజిక అభివృద్ధి సాధ్యపడుతుంది. కులగణన ద్వారా ఆయా వర్గాలకు ప్రత్యేకంగా ప్రణాళికలు, విధానాల రూపకల్పన చేయడానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది. దేశంలో 1931 నాటివి మినహా బీసీ గణాంకాలు అందుబాటులో లేవు. కాబట్టి దేశంలో కుల గణన ద్వారా బీసీ జనాభా లెక్కించడం ద్వారా వారి స్థితిగతులను అంచనా వేయవచ్చు. భారతీయ మూలవాసులు, భూమి పుత్రులు అయిన ఎస్సీ, ఎస్టీ, బీసీల అభివృద్ధికి కులగణన తప్పనిసరి అని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మూలాల ఆధారంగా శూద్రునిగా ప్రకటించుకుని, వారి అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, కులగణన ద్వారా వారికి ఖచ్చితంగా తగిన రాజకీయ, ఆర్థిక ప్రాతినిధ్యం కల్పిస్తామని చెప్పటం గమనార్హం. రిజర్వేషన్లు, రాజ్యాంగం, కులగణన వంటి అంశాల్లో బీజేపీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యల పట్ల దేశ వ్యాప్తంగా తీవ్ర విమర్శలు ఎదురు కావడంతో బీజేపీ యుటర్న్ తీసుకుని మాట మారుస్తున్నది. ఓబీసీ వ్యతిరేకత వల్ల తమ ఓట్లకు గండి పడుతుందని రిజర్వేషన్లు రద్దు చేసే ఆలోచన లేదని వివరణ ఇచ్చుకుంది. కులగణనకు బీహార్‌లో బీజేపీ అనుకూలంగాను, కేంద్రంలో బీజేపీ వ్యతిరేకంగానూ ఉంటూ రెండు నాలుకల ధోరణి అవలంభించటం సిగ్గుచేటు. దీనికి ప్రధాన కారణం దేశంలో కులగణన వల్ల రిజర్వేషన్ల పరిమితిని పెంచాల్సిన అవసరం బైటపడటం, ఇతర అనేక డిమాండ్లు నెరవేర్చాల్సి రావటం. స్వంత రాజకీయ ప్రయోజనాల కోసం కులగణనను బీజేపీ వ్యతిరేకించటం పూర్తిగా ఖండించాల్సిన అంశం. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ తరపున రాహుల్ గాంధీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తరపున రేవంత్ రెడ్డి కుల గణనకు సంపూర్ణంగా కట్టుబడి ఉన్నారు. గాంధీ అన్నటు సమగ్ర ఐక్యతే భారతీ యతకు మూలం'. కులగణన ద్వారా రిజర్వేషన్లు పెంచి భారతీయ మూలవాసుల సమగ్ర సమ్మిళిత అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోంది.

## 50 ఆకుల తునికాకు కట్టకు 6 రూపాయలు ధర ప్రకటించాలి

**- యుద్ధ ప్రాతిపదికన టెండర్లను పిలవాలి.- సకాలంలో ప్రూనింగ్ పనులు చేపట్టాలి. -సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడెం సబ్ డివిజన్ కమిటీ నాయకురాలు వీరమల్ల ఉమా**



కొత్తగూడెం ఆర్ సి మార్చి 01 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం పాల్వంచ మండలంలో ముఖ్య కార్యకర్తల సదస్సు రెడ్డిగూడెం గ్రామంలో కళ్లెం కళింగ రెడ్డి అధ్యక్షతన జరిగింది. తునికాకు కరపత్రాలను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడెం సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడెం సబ్ డివిజన్ కమిటీ నాయకురాలు వీరమల్ల ఉమ పాల్గొని మాట్లాడుతూ. ఏజెన్సీ ప్రాంతంలో రెండోవ పంటగా తునికాకు ఆదివాసీలకు జీవనాధారంగా ఉంటుంది. ప్రతి ఏటా ఫిబ్రవరి కంటే ముందే మొదెం కొట్టించే పనులు ప్రారంభించేవారు ఆకు నాణ్యత తదితర విషయాలలో ముందుచూపుతో జరిగే పనులు నేడు పాలక ప్రభుత్వాలు వాటిని విస్మరించి ఇంతవరకు టెండర్లనే పిలవకపోవడం శోచనీయమని అన్నారు. యుద్ధ ప్రాతిపదికన సకాలంలో టెండర్లను పిలిచి తునికాకు సేకరణ చేయాలని డిమాండ్ చేశారు. యాభై ఆకుల తునికాకు ఒక కట్టకు ఆరు రూపాయలు ధర నిర్ణయించాలని,అదేవిధంగా గతం కంటే ఉల్టా పల్టా కాలేదార్ కమిషన్ తదితర విషయాలలో 30% అదనంగా ఇవ్వాలని, ఆకు సేకరణ క్రమంలో వడదెబ్బ వన్యమృగాల వేటలో ప్రాణాలు కోల్పోయిన తునికాకు కూలీలకు 25 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. గత పెండింగ్ బోనసులను తునికాకు కూలీలకు సత్వరమే వారికి అందించాలని, తద్వారా ఏజెన్సీ ఆదివాసి తునికాకు కూలీలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కూలి నాలి చేసుకొని జీవనం గడుపుతున్న ఏజెన్సీ ఆదివాసీలకు నిత్యవసర సరుకులు కొనుగోలు చేయడానికి తమ జీవం గడుపుక్కోవటానికి ఆర్థిక స్తోమత లేక పెరిగిన ధరలు ఆకాశాన్ని అంటుతుంటే అర్ధాకలితో బ్రతుకులు ఈడుస్తున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. గత 56 సంవత్సరాల నుంచి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో 15 లక్షల ఎకరాల పోడు భూములను సాధించిపెట్టిందని, ఈ సందర్భంగా ఎందరో వీరులు దిరోదాతలు తమ అమూల్యమైన ప్రాణాలను ఈ పీడిత ఆదివాసీల కోసం రక్తతర్పణ చేశారని గుర్తు చేశారు. 1/70 యాక్ట్, పెసా,2006 అటవీ హక్కుల చట్టం లాంటి ఎన్నో హక్కులను సాధించుకున్న ఘనమైన చరిత్ర సిపిఎంఎల్ న్యూడెమోక్రసీకి ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పటేల్ పట్వారి ఖండమాన్ దోపిడీకి వ్యతిరేకంగా ఫారెస్టు దోపిడికి వ్యతిరేకంగా నాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం దొరల గడీలను బ్రద్దలు కొట్టిన చరిత్రకు వారసులుగా న్యూడెమోక్రసీ కి ఉందని,ఆదివాసుల హక్కుల కోసం కాశీబోసి కొట్లాడిందని అన్నారు. ఇదే సమయంలో తునికాకు దోపిడీ కి వ్యతిరేకంగా కాంట్రాక్టర్ల కుట్రలను తిప్పికొడుతూ,తునికాకు కూలీలకు శ్రమకు తగ్గ ఫలితం దక్కాలని పోరాడి వీరుల త్యాగ ఫలితంతో నాటి నుంచి నేటి వరకు తునికాకు కూలీ రేట్ల పెరుగుదల కై సాధించి పెట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడు గారంటీలను అమలు చేసే దానిలో నిమ్మకు నేరెత్తినట్టుగా వ్యవహరిస్తూ రాష్ట్రంలో గత కెసిఆర్ పాలనకు తీసుఫోని విధంగానే పాత సీసాలో కొత్త సారాయిలాగా పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఏజెన్సీ ప్రాంతంలో ఖనిజ సంపద దోచుకుపోవడానికి ఆదివాసి చట్టాలను చుట్టాలుగా ఉపయోగించుకుంటూ కార్పొరేట్ శక్తులు ఆదాని అంబానీలకు పాద సేవకు అంకితమై, ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నాయని తీవ్రంగా ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. లేనియెడల తునికాకు కూలీలు పోరాట రూపంలో నిద్రపోతున్న, ఈ ప్రభుత్వాన్ని కళ్ళు తెరిపించే పరిస్థితి ఉత్పన్నమవుతుందని ప్రభుత్వాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ కొత్తగూడెం సబ్ డివిజన్ కమిటీ నాయకులు కళ్లెం కళింగ రెడ్డి, ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు కొత్తగూడెం సబ్ డివిజన్ కమిటీ, గ్రామ నాయకురాళ్ళు బుర్ర జ్యోతి,మెట్టికంటి రజిత, అల్లిపురం అరుణ,జక్కుల గంగమ్మ,బొక్క సులోచన, సోమ వంశీ,సోమ సుజాత,గొబ్బ నాగమణి,సోమ మంజుల తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవి పల్లి మండలంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ

కొత్తగూడెం ఆర్ సి మార్చి 01 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. లక్ష్మీదేవిపల్లి మండలం లోని ఎదురుగడ్డ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త సురేష్. కుటుంబాన్ని మరియు హేమచంద్రపురం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త జక్కుల శ్రీను ను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ వనమా రాఘవేందర్ వనమా రాఘవ వెంట మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ మూర్తి, మాజీ డైరెక్టర్ వినోద్, మాజీ కోషన్స్ సభ్యులు అరిఫ్ ఖాన్, లాలయ్య, కనకరాజు, బొమ్మిడి రమాకాంత్, బొందుగుల శ్రీధర్, మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## తీన్మార్ మల్లన్న సస్పెండ్ ను ఖండిస్తున్నాం

**-రెడ్లకు ఒక న్యాయం...బీసీలకు ఇంకో న్యాయమా?-రెడ్డి నాయకుల కుట్రతో బహుజన నాయకులకు అన్యాయం!-మల్లన్న సస్పెన్ష్ తో రాష్ట్రంలో కాంగ్రెస్ ఖతం!-బీసీలంతా తీన్మార్ మల్లన్నకు అండగా నిలవాలి!-దళిత బహుజన ఉద్యమ నాయకుడు మాదాసి సురేష్!**



వరంగల్ జిల్లా మార్చి 01 (తెలంగాణ పత్రిక) ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడాన్ని దళిత బహుజన ఉద్యమ నాయకుడు మాదాసి సురేష్ ఖండించారు. శనివారం కమలాపూర్ మండలంలోని గూనిపర్తిలో ఏర్పాటుచేసిన దళిత,బహుజన,ప్రజా సంఘాల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో రెడ్డి నాయకులు దళిత,బీసీ నాయకులను చులకన భావంతో కుట్రలు చేస్తూ వారిని ఎదగనీయకుండా చేస్తున్నారని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసి,విమర్శించిన కోమటిరెడ్డి బ్రదర్స్ కు ఒక న్యాయం...బహుజన నాయకులైన తీన్మార్ మల్లన్న,మోత్కుపల్లి నరసింహులు,అద్దంకి దయాకర్‌లకు మరొక న్యాయమా? అని మండిపడ్డారు. మల్లన్నను సస్పెండ్ చేయడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఖతం అవుతుందని,ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఎస్సీ, ఎస్టీ,బీసీ నాయకులు కళ్ళు తెరిచి తీన్మార్ మల్లన్న మార్గంలో పయనించి ఆయనకు అండగా నిలవాలని,రాజ్యాధికారం సాధించడానికి కృషి చేయాలని మాదాసి సురేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత, బహుజన, ప్రజాసంఘాల నాయకులు సిలువేరు ఆనందం,మాదాసి కుమారస్వామి,కొలి పాక రాజేందర్,జూపాక నరేందర్, మిరుపటి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కనువిందు చేసిన నెలవంక రంజాన్ మాసం ప్రారంభం

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(మార్చ్ 1)ముస్లింలకు సంవత్సరంలో అత్యంత పవిత్రమైన నెలల్లో రంజాన్ ఒకటిగా పరిగణించబడుతుంది రంజాన్‌లో ముస్లింలు ఖురాన్ అవతరణను స్మరించుకుంటారు మరియు దేవునికి దగ్గరవ్వడానికి మరియు తక్కువ అదృష్టవంతుల పట్ల స్వీయ నియంత్రణ కృతజ్ఞత మరియు కరుణను పెంపొందించుకోవడానికి సూర్యరశ్మి సమయంలో ఆహారం మరియు పానీయాల నుండి ఉపవాసం ఉంటారు రంజాన్ అనేది భక్తిపై అధిక దృష్టితో కూడిన తీవ్రమైన ఆధ్యాత్మిక పునరుజ్జీవన నెల ఈ సమయంలో ముస్లింలు ఖురాన్ చదవడం మరియు ప్రత్యేక ప్రార్థనలు చేయడం కోసం అదనపు సమయాన్ని వెచ్చిస్తారు ముస్లింలు తెల్లవారుజాము నుండి సూర్యాస్తమయం వరకు ఉపవాసం ఉ



ంటారు సంవత్సరంలోని సమయాన్ని బట్టి 29–30 రోజుల పాటు 11–16 గంటల మధ్య ఉపవాసం ఉంటారు

## జర్నలిస్టులు విలువలతో కూడిన జర్నలిజంను అందించాలి

### జిల్లా ఉపాధ్యక్షులు దూలం శ్రీనివాస్

యాదాద్రి, తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి 01. జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే టి యూ డబ్ల్యూ జే (ఐజేయు) లక్ష్యమని ఆ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు దూలం శ్రీనివాస్ పేర్కొన్నారు శనివారం మండల కేంద్రంలోని స్థానిక యూనియన్ కార్యాలయంలో నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం టియూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్ట్ యూనియన్ మండల అధ్యక్షులు పడమటి దామోదర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండలస్థాయి సభ్యత్వ నమోదు కార్యక్రమం యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు హెల్త్ కార్డులు జర్నలిస్టు బీమా పథకం లాంటి సమస్యలపై ఐజేయు యూనియన్ నిరంతరం పోరాటం చేస్తుందని ప్రతి ఒక్క జర్నలిస్టుకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని అన్నారు హెల్త్ కార్డులు రాష్ట్రంలోని అన్ని ప్రయివేటు కార్పొరేట్ ఆస్పత్రుల్లో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు మండలంలోని జర్నలిస్టులకు స్థలం చూయించకుండానే పట్టాలు ఇచ్చారని పట్టాలు ఇచ్చిన జర్నలిస్టులకు స్థలం చూయించి ప్లాట్లు కేటాయించాలని సంబంధిత అధికారులను కోరారు అంతేకాకుండా అక్రిడేషన్ లేని జర్నలిస్టులకు కూడా వచ్చే విడతలో ప్లాట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు జర్నలిస్టులు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలువగా ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే జర్నలిస్టులకు ప్లాట్ల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో యూనియన్ కమిటీ సభ్యులు పలుసం మైసయ్య గౌడ్ బొడిగె మధు సత్యనారాయణ రెడ్డి పలుసం బాలరాజు పాలోజు రాజయ్య గోద అచ్చయ్య నాగెల్లి వలి గోలనుకొండ బాలరాజు రాగిరు మల్లేశం ఎం వెంకటేశం కె శ్రీశైలం బి సంతోష్ బి మధు డి గోపి పాల్గొన్నారు

## కష్టపడి కాదు ఇష్టపడి చదవాలి శాసనసభ్యులు కూనంనేని



కొత్తగూడెం టౌన్ మార్చి 1( తెలంగాణ పత్రిక) సిద్ధార్థ గ్రూప్ ఆఫ్ ఒకేషనల్, పారామెడికల్ & నర్సింగ్ కొత్తగూడెం కళాశాలలా కాలేజ్ డే వేడుకలో ముఖ్యఅతిథిగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వాలను చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా మీ కలలను సాకారం చేసుకునే ప్రయత్నం చేయాలని ఓ నిర్దిష్ట లక్ష్యాన్ని పెట్టుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ చదువు ఎప్పుడైనా కష్టపడి కాదు ఇష్టపడి చదవాలని వారన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శ్రీనివాసరావు, డైరెక్టర్ మూర్తి, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ పుల్లారావు ఒకేషనల్ కాలేజ్ ప్రిన్సిపల్ రవి, పారామెడికల్ ప్రిన్సిపల్ రవి మరియు వారి కళాశాలల ఫ్యాకల్టీ విద్యార్థులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ



కొత్తగూడెం టౌన్ మార్చి 1( తెలంగాణ పత్రిక )లక్ష్మీదేవిపల్లి మండలం లోని ఎదురుగడ్డ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త సురేష్ కుటుంబాన్ని మరియు హేమచంద్రపురం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త జక్కుల శ్రీను ను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ వనమా రాఘవేందర్.వనమా రాఘవ వెంట మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ మూర్తి, మాజీ డైరెక్టర్ వినోద్, మాజీ కోషన్స్ సభ్యులు అరిఫ్ ఖాన్, లాలయ్య, కనకరాజు, బొమ్మిడి రమాకాంత్, బొందుగుల శ్రీధర్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కీ.శే.ముప్పారపు దేవమ్మ గారికి ఘనమైన నివాళ్ళు అర్పించినబహుజన జే.ఏ.సి.



కొత్తగూడెం ఆర్ సి మార్చి 1 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని,కొత్తగూడెం పట్టణ 1వ పోలీస్ స్టేషన్ సి.ఐ.శ్రీ ముప్పారపు కరుణాకర్ వారి మాతృమూర్తి అయినా, కీ.శే.ముప్పారపు దేవమ్మ, ఇష్ట బంతి కార్యక్రమానికి హాజరు అయ్యి వారి మాతృమూర్తి అయినటువంటి దేవమ్మ చిత్రపటానికి పూలతో ఘనమైన నివాళ్లు అర్పించి,కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన బహుజన సంఘాల జే.ఏ.సి.రాష్ట్ర నాయకులు మోదుగు జోగారావు,చెదలవా రాజేష్,జున్ను రాకేష్ తదితరులు.

## మద్దెల శివకుమార్ ని ఓదార్చిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం



భద్రాద్రి కొత్తగూడెం 01మార్చి ( తెలంగాణ పత్రిక) ఈరోజు జాతీయ బీసీ సంక్షేమ సంఘం భద్రాద్రి కొత్తగూడెం కార్యనిర్వాహక అధ్యక్షులు కురిమెల్ల శంకర్ ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు మద్దెల శివకుమార్ సతీమణి ఎస్తేరు రాణి మరణం చాలా బాధాకరం ఆమె సేవా వృత్తి అయినా నర్సింగ్ వృత్తిని నిర్వహిస్తూ అనేక మందికి ఆరోగ్యాన్ని పంచిన మంచి మనసున్న వ్యక్తి తన నుండి దూరం కావడం శివ కుమార్ తన ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది మాది ప్రేమ వివాహం చేసుకొని అనేక ఆటుపోట్లను ఎదుర్కొన్నామని పంచుకోవడం జరిగింది అనంతరం బీసీ సంఘం నాయకులు మీరు సమాజానికి ఉపయోగపడే శక్తి అని మీరు ధైర్యంగా ఉండాలని వారిని కోరడం జరిగింది

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్సీ కోదండరాం

భద్రాద్రి కొత్తగూడెం 01 మార్చ్ ( తెలంగాణ పత్రిక) ఈ రోజు టీజెస్ రాష్ట్ర కార్యాలయంలో సింగరేణి కార్మిక సంఘాల ప్రతినిధులతో సమావేశమైన శాసనమండలి సభ్యులు, టీజెస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం గారు, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి సూచనలు ఇచ్చారు. అలాగే, ఆదివాసీ సంఘాల ప్రతినిధులతో సమావేశమై వారి అంశాలపై చర్చించి, మార్చి 8న ఆదిలాబాద్‌లో జరగనున్న అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వినతిపత్రాలను స్వీకరించి, సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి పరిష్కారానికి సిఫార్సులు చేశారు.



## మాజీ కౌన్సిలర్ బాణాల ఇందిర ను ఓదార్చిన కాంగ్రెస్ కౌన్సిలర్లు



నర్సంపేట మార్చి 01 (తెలంగాణ పత్రిక): నర్సంపేట పట్టణంలోని 23వ డివిజన్ కౌన్సిలర్ బాణాలు ఇందిర భర్త కీర్తిశేషులు బాణాల రాంబాబు గుండెపోటుతో మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ఓర్స్ తిరుపతి రాంబాబు భౌతికకాయానికి పూలమాలవేసి అనంతరం సహచర కౌన్సిలర్ బాణాల ఇందిర వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాజకీయాలు ఎలా ఉన్నా రాంబాబు అందరికీ తలలో నాలుకల మెదిలేవాడని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నా మన్నారు... ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ములకల వినోద సాంబయ్య, ఎలకంటి విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండెం రతన్ కుమార్, ఎన్ ఎస్ బి ఐ అధ్యక్షులు కటారి ఉత్తమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్ళ నరసింహారావు పార్థివదేహానికి నివాళులు అర్పించినసీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం ఆర్ సి మార్చి 1 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.పాల్వంచ: గ్రంథాలయం రిటైర్డ్ ఉద్యోగి, సీపీఐ సానుభూతిపరులు ఆళ్ళ నరసింహారావు(60) అనారోగ్యంతో మృతి చెందారు. మృతి వార్త తెలుసుకున్న సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శనివారం పట్టణ పరిధిలోని జ్యోతి నగర్ లోని నరసింహారావు నివాసానికి చేరుకుని పార్థివదేహానికి ఎర్రజెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కూనంనేనితో పాటు సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, శనగారపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు, నివాళుర్పించారు.

## పేద కుటుంబానికి అండగా కాంగ్రెస్ నేత



మందమర్రి టౌన్ మార్చి01 (తెలంగాణ పత్రిక) మందమర్రి మార్చి 1: "నాయకత్వం అంటే కేవలం పదవులు, ప్రసంగాలు కాదు%ౌ% నిజమైన నాయకుడు ప్రజల కష్టాలను తనవిగా భావించి సహాయం చేయగలగాలి." ఈ మాటలను అక్షరాలా నిజం చేస్తూ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, అఖిల భారత యాదవ మహాసభ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్ మరోసారి మానవత్వానికి ప్రతీకగా నిలిచారు.కోటపల్లి మండలం జనగామ గ్రామానికి చెందిన కుకట్ల పోశం మల్లీశ్వరి, కుటుంబాన్ని పోషించేందుకు మందమర్రిలోని ఇందు గార్డెన్ ఫంక్షన్ హాల్ లో కష్టపడి పనిచేస్తున్నారు. ఆమె కుమార్తె అంజలి వివాహం ఈ నెల 9న జరగనుండగా, పెళ్లి ఖర్చులను ఎలా సమకూర్చుకోవాలనే ఆందోళనతో బాధపడుతున్నారనే విషయం తెలుసుకున్న బండి సదానందం యాదవ్, సహాయ హస్తం అందించేందుకు ముందుకొచ్చారు. తన స్వగృహంలో మల్లీశ్వరి దంపతులకు రూ. 50,000 నగదు మరియు పెళ్లి బట్టలు అందజేశారు. కాబోయే వధువు అంజలిని తన కుటుంబ సభ్యులా భావించి, ప్రేమతో ఆశీర్వదించారు.

## అమరులకు నివాళులు అర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

నిజామాబాద్ జిల్లా: కోటగిరి తెలంగాణ పత్రిక మార్చ్ 1:కోటగిరి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద శనివారం 2009లో ఉద్యమంలో గాంధీభవన్ ముట్టడించినప్పుడు అమరులైన 11 మంది చిత్రపటాలకు ఎమ్మార్పీఎస్ నాయకులు నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా జిల్లా ఎమ్మార్పీఎస్ సహాయ కార్యదర్శి పోచిరాం మాట్లాడుతూ.. అమరులను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వారి కుటుంబాలకు 25 లక్షల ఎక్స్ గ్రేసియా అందజేయాలన్నారు. ఒక్కొక్కరికి కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ దినేష్ నక్కేవార్ సాయిలు యాదవ్ సంజీవ్ మస్నాజీ యాదవరావు సాయిలు కృష్ణ రాములు సంగయ్య అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు...



## బిజెపి జిల్లా నూతన అధ్యక్షులు

# రెడ్డబోయిన గోపికి ఘన సన్మానం

### గంభీరావుపేట

### ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 1:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్ల నర్సయ్య ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపిని ముదిరాజ్ సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ ముదిరాజులకు మూడు జిల్లాల అధ్యక్ష పదవులు ఇచ్చిందని, ముదిరాజుల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ముదిరాజులకు ఎల్లవేళలా బిజెపి పార్టీ అండగా ఉంటుందని పేర్కొంటూ సంఘాలు మరింత బలోపేతంగా ఉండాలని స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి ఒక్కరూ రాజకీయంగా ఎదగడానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని సంఘాల అభివృద్ధి కొరకు కేంద్రమంత్రి బండి సంజయ్ ద్వారా నిధులు తీసుకురావడానికి కృషి చేస్తానని ఇంత పెద్ద కార్యక్రమం చేసినందుకు ఈ సంఘ సభ్యులందరికీ ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు అనంతరం సంఘ సభ్యులు మాట్లాడుతూ ఒక జాతీయ పార్టీలో



ముదిరాజ్ సంఘాన్ని గుర్తించి జిల్లా అధ్యక్షులుగా రెడ్డబోయిన గోపిని నియమించి నందుకు గాను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ లకు ముదిరాజ్ సంఘం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గంట అశోక్ ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు ఈరవేణి బాలయ్య రొడ్డపోచయ్య దండవేణి ప్రవీణ్ నాగారపు దేవేందర్ పిట్ల బాబు దండ వేణి లక్ష్మణ్ కర్నాల శ్రీనివాస్ ఇరవేణి లక్ష్మీనర్సయ్య పిట్ల బాలరాజు ఇరవేణి లక్ష్మయ్య మీనయ్య సంజీవ్ శ్రీశైలం దేవయ్య మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు

## 25 వ సారి రక్తదానం చేయడం అభినందనీయం

# అనీమియాగ్రస్తునికి ఓ నెగిటివ్ రక్తం అందజేత

కామారెడ్డి, మార్చి 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో అనీమియా వ్యాధితో బాధపడుతున్న నర్సింగరావు (78) ఓ నెగిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో భిక్కనూర్ మండలం లక్ష్మీ దేవునిపల్లి గ్రామానికి చెందిన బద్దం నిశాంత్ రెడ్డి మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి 25 వ సారి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచాడు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్ లు మాట్లాడుతూ ప్రపంచంలో డబ్బుతో కొనలేనిది,డబ్బుతో పొందలేనిది కేవలం రక్తం మాత్రమేనని,ఎంత డబ్బు ఉన్నా సకాలంలో రక్తం దొరకకపోతే ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి రక్తదానానికి ముందుకు వస్తూ,ప్రతి సంవత్సరం నాలుగు సార్లు రక్తదానం చేస్తున్న బద్దం నిశాంత్ రెడ్డికి ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేశారు.



## వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు

# 450 కోట్ల రూపాయలు మంజూరు

### - నరేంద్ర మోడీకి పాలభిషేకం- ఓరుగల్లు ప్రజలకు మోడీ గిఫ్ట్ మామునూరు ఎయిర్ పోర్ట్- వరంగల్ ప్రజల చిరకాల కోరికను నెరవేర్చిన ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపిన -బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్

నర్సంపేట మార్చి 01 (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రాచీన నగరం, రెండోవ రాజధానిగా పిలవబడుతున్న వరంగల్ కు రైల్వే పరిశ్రమలతో పాటు ఎయిర్పోర్ట్ ఇవ్వడంతో ఉన్నతశ్రేణి నగరంగా వరంగల్ మారనుంది. కేంద్ర ప్రభుత్వం వరంగల్ ప్రజల కోసం చిత్తశుద్ధితో పనిచేస్తుంది. ఇప్పటికే స్మార్ట్ సిటీ, హృదయ్ పథకం, అమృత్ స్కింతో నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన ఘనత దేశ ప్రధాని నరేంద్ర మోడీదే...మామునూరు ఎయిర్పోర్ట్ రాకతో జిల్లా ప్రజలకు మరింత అభివృద్ధి, ఉపాధి లభించనుంది. మామునూర్ ఎయిర్ పోర్టు రాకకు కృషి చేసిన ప్రధాని నరేంద్ర మోడీ కి, కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో... రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, నర్సంపేట రూరల్ అధ్యక్షులు తనుగులు అంబేద్కర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడి మహేందర్ రెడ్డి, దుంక దువ్వ రంజిత్ యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, కార్యదర్శి



శ్రీనివాస్, ఎర్ర రాజు,నర్సంపేట పట్టణ బిజెపి ఉపాధ్యక్షులు మల్యాల సాంబమూర్తి కందికొండ శ్రీనివాస్ ఠాకూర్ విజయ్ సింగ్,సోషల్ మీడియా ఇంచార్జి సామల ప్రవీణ్ కుమార్,బూత్ అధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు తప్పెట్ల సతీష్,తౌటమ్ నిశాంత్,బూరుగు సాయిరాజ్, బిజెపి నాయకులు ముత్యం శ్రీనివాస్, శివ, కందికొండ ప్రభాకర్, ఠాకూర్ ప్రతిక్ష సింగ్, రూరల్ మండల నాయకులు గంధం రాజు,దేవేందర్ పాల్గొన్నారు

# జర్నలిస్టులకు మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేస్తా

### రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 1( తెలంగాణ పత్రిక ) :మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా జర్నలిస్టుల కోసం త్వరలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తానని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. శనివారం నేరేడ్మెట్ లోని రాచకొండ సీపీ కార్యాలయంలో ఆయనను తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే- ఐజేయు) కార్యదర్శి దొంతుల వెంకట్ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో జర్నలిస్టుల బృందం పోలీస్ కమిషనర్ సుధీర్ బాబును కలిసి రాష్ట్ర, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా టి యు డబ్ల్యూ జే డైరీ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా జిల్లాలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిపికి జిల్లా యూనియన్ కార్యదర్శి వెంకట్రాంరెడ్డి జర్నలిస్టుల సమస్యలను ఆయనకు వివరించారు. జర్నలిస్టులు వృత్తిపరంగా ఒత్తిడిని ఎదుర్కొంటూ అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు. జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం హెల్త్ క్యాంపు ఏర్పాటుకు సహకరించాలని కోరారు. దీనికి స్పందించిన పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు త్వరలోనే జిల్లాలోని జర్నలిస్టులందరికీ మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే స్టేట్ కౌన్సిల్ మాజీ సభ్యుడు భాస్కర్ రెడ్డి, కాప్రా ప్రెస్ క్లబ్ కార్యదర్శి శంకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, సీనియర్ జర్నలిస్టులు చంద్రమౌళి, టి మాధవరాయుడు, రుద్రగోని నర్సింగ్ గౌడ్ పాల్గొన్నారు.

# సోమ నంద రావు సేవలు మరవలేనివి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 1( తెలంగాణ పత్రిక )అడబాల సోమ నంద రావు సేవలు మరవలేనివి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని కమల నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో లో అడబాల సోమ నంద రావు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఫర్ ఉమెన్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమనంద రావు కమల నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కి చేసిన సేవలు మరువలేనవి అని ఆయన అన్నారు. ఆయన బాటలో వారి కుటుంబ సభ్యులు ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు. వారి కుమారులును అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, పావని మహిపాల్ రెడ్డి కమల నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాఘవ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు రత్న కుమారీ ప్రతినిధులు దత్తు, కృష్ణ రెడ్డి సుకెందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్సీ కోదండరాం




భద్రాద్రి కొత్తగూడెం 01 మార్చ్ ( తెలంగాణ పత్రిక) ఈ రోజు టీజెస్ రాష్ట్ర కార్యాలయంలో సింగరేణి కార్మిక సంఘాల ప్రతినిధులతో సమావేశమైన శాసనమండలి సభ్యులు, టీజెస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం గారు, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి సూచనలు ఇచ్చారు. అలాగే, ఆదివాసీ సంఘాల ప్రతినిధులతో సమావేశమై వారి అంశాలపై చర్చించి, మార్చి 8న ఆదిలాబాద్‌లో జరగనున్న అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వినతిపత్రాలను స్వీకరించి, సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి పరిష్కారానికి సిఫార్సులు చేశారు.

## ఉర్దూమీడియం ఉపాధ్యాయునికి అధికారుల ప్రశంసలు అభినందనలు



గొల్లపల్లి మార్చ్ 01(తెలంగాణా పత్రిక):గొల్లపల్లి ?మండలంలో ?ని తిరుమలపురం (పి.డి) గ్రామ ?ఉర్దూ మీడియం ప్రైమరీ స్కూల్ టీచర్ మొహమ్మద్ ముఖీమ్ ఉద్దీన్ రాష్ట్ర సైన్స్ ఫెయిర్ ?కు తమ పాఠశాల తరుపున పరిశోధన పత్రం సమర్పించగా రాష్ట్ర స్థాయిలో ఎంపికైంది. శుక్రవారం రోజు హైదరాబాద్ లో ఏర్పాటుచేసిన సమావేశం లో? ఎస్ ఈ ఆర్టీ డైరెక్టర్ వరంగల్ ప్రొఫెసర్ ఆనంద్ కిశోర్ రాష్ట్ర పాఠశాలవిద్య అధికారి? ఈ. వి. నర్సింహా రెడ్డిలు ?ప్రశంస పత్రం అందజేశారు.??ఉపాధ్యాయున్ని డి ఈ ఓ రాములు ఎం ఈ ఓ జమున దేవి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ ఎం రాజేంద్ర కుమార్ పేరెంట్స్ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు అభినందనలు తెలిపారు.

## నియోజకవర్గ ముస్లిం సోదరులకు రంజాన్ మాస ఆరంభ శుభాకాంక్షలు: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 1( తెలంగాణ పత్రిక) పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ ముస్లిం సోదరసోదరీమణులకు శుభాకాంక్షలు,రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షిస్తున్నాను. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత. సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం సంతోషకరం.

## యు జె సి సభ్యు డి ని సన్మానించిన కళాశాల లెక్చరర్స్



కామారెడ్డి, మార్చి 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన ఒక ప్రైవేట్ కార్యక్రమంలో యుజిసి సభ్యుడు ప్రొఫెసర్ శివరాజ్ కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించారు త్. ఈ సందర్భంగా కామారెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ మాట్లాడుతూ కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ పీజీ కళాశాలలకు న్యాయ గుర్తింపు అటానమస్ రావడానికి అప్పట్లో ఎంతో కృషి చేశారని ఆయన సేవలను గుర్తు చేశారు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులతో సమన్వయం చేసుకుంటూ విద్యాభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందించారని కొనియాడారు అనంతరం అధ్యాపకులు ఆయనను శాలువులతో సన్మానించారు.

## కొలువుల గ్రంథాలయం

సూర్యాపేట: సూర్యాపేట జిల్లాకేంద్ర గ్రంథాలయం కొలువులకు నిలయంగా మారింది. వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉండటంతో అభ్యర్థుల సన్నద్ధతకు ఉపయోగపడుతోంది. పట్టణ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి అభ్యర్థులు వచ్చి చదువుకొని ఉద్యోగాలు సాధిస్తున్నారు. 400 మందికిపై సభ్యత్వాలు పొందగా.. రోజూ 300 పైగా యువకులు, విద్యార్థులు వస్తుంటారు. విశాలమైన గదు లతోపాటు, అన్ని రకాల వసతులు, వివిధ దినపత్రికలను అధికారులు సమ కూర్చుతున్నారు. ఈ గ్రంథాలయంలో 28 వేలకుపైగా పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. ఇక్కడ చదువుకున్న వారిలో చాలామంది పోలీసు, ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపికవడం విశేషం. సూర్యాపేట గ్రంథాలయానికి వచ్చి చదువుకున్న వారిలో ఇటీవల వెల్లడైన డీఎస్సీ ఫలితాల్లో 25 మంది ఉద్యోగాలు సాధించారు. కొంతమంది మహి ళలకు వివాహాలు జరిగినా భర్తల ప్రోత్సాహంతో రోజూ వచ్చి చదు వుకొని తమ కొలువు కలను నెరవేర్చుకున్నారు. మాది నిరుపేద కుటుంబం. పెయింటింగ్ పని చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాను. మా నాన్న మరణంతో మా కుటుంబం దిక్కుతోచని స్థితిలోకి చేరుకుంది.

# ప్రత్యేక వైకల్య గుర్తింపు (సదరం)కార్డు కొరకు యుడిఐడి పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

## ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డు కొరకు రిజిస్ట్రేషన్ చేసుకునే ప్రక్రియపై మీసేవ నిర్వాహకులకు శిక్షణను ఇవ్వాలి:సేర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–మార్చి 1:– శనివారం సదరం క్యాంపులు, ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డులు, సోలార్ ప్లాంట్ల ఏర్పాటుపై కలెక్టర్లు, ఇతర అధికారులతో సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సెర్ప్ సీఈఓ మాట్లాడుతూ, సదరం ధ్రువీకరణ పత్రాల కోసం యుడిఐడి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా దివ్యాంగులకు అవగాహన కల్పించాలన్నారు. గతంలో సదరం ధ్రువీకరణ పత్రం కోసం మీసేవ, విఎల్ఇ కేంద్రాలను ఆశ్రయించేవారని, ఇప్పుడు వీటితోపాటు యుడిఐడి పోర్టల్ , స్వంత మొబైల్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్, స్లాట్లు చేసుకోవచ్చని తెలిపారు. క్యాంపుల వివరాలు కూడా మెసేజ్ ల ద్వారా తెలియజేయడం జరుగుతుందని, ఈ ప్రక్రియను ఈ నెల నుంచే అమల్లోకి తీసుకురావడం జరిగిందని, 21 రకాల వైకల్యం కలిగిన వారు యుడిఐడి (యూనిక్ డిజేబిలిటీ ఐడి) కార్డును పొందవచ్చని తెలిపారు. గతంలో సదరం ధ్రువీకరణ పత్రం కలిగి ఉన్నవారు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, ప్రస్తుతం ప్రభుత్వపరంగా అందుతున్న పథకాలు వర్తిస్తాయని పేర్కొన్నారు. దివ్యాంగులు ఎలాంటి అపోహలకు గురికాకుండా వారికి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో సదరం క్యాంపులను నిర్వహించేందుకు 38 మెడికల్ బోర్డులను గుర్తించడం జరిగిందని, సదరం. ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డు కొరకు రిజిస్ట్రేషన్ చేసుకునే ప్రక్రియపై మీసేవ నిర్వాహకులకు శిక్షణను ఇవ్వాలని సూచించారు. అలాగే పీఎం కుసుం ప్రాజెక్ట్ కింద గ్రామీణ ప్రాంతాల్లో సోలార్ ప్లాంట్ లను ఏర్పాటు చేసుకునేందుకు గ్రామీణ మహిళా సంఘాలను ప్రోత్సహించాలని తెలిపారు. దరఖాస్తు స్వీకరించి స్థలాలను గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ వీడియో కన్ఫరెన్స్ లో కలెక్టర్ కార్యాలయం నుంచి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# "అంగరంగ వైభవంగా చాణక్య హై స్కూల్ తరంగ్ 2025 వార్షికోత్సవం"

## ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు




నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–మార్చి 1:– నిర్మల్ జిల్లా కొండాపూర్ లో గల చంద్రశేఖర్ కన్వెన్షన్ హాల్ లో చాణక్య హై స్కూల్ తరంగ్ 2025, వార్షికోత్సవం శనివారం మధ్యాహ్నం అంగరంగ వైభవంగా జరిగింది. జిల్లా విద్యాధికారి ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆయన మాట్లాడుతూ సరస్వతీ తల్లి కొలువుదిరిన జిల్లా నిర్మల్ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ.. విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు.ప్రతి విద్యార్థి చిన్ననాటి నుంచి క్రమశిక్షణతో శ్రమిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చాణక్య హై స్కూల్ డైరెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి టి. రామారావు, మండల విద్యాధికారి జి.నాగేశ్వరరావు, జిల్లా సైన్స్ అధికారి వి. వినోద్ కుమార్, జిల్లా పరీక్షల విభాగం ఇంచార్జ్ వి. భానుమూర్తి,పాఠశాల డైరెక్టర్లు సి. హెచ్ వెంకట్ రెడ్డి, టి. ప్రమోద్ రావు, ఏ. ప్రభాకర్, కే. శంకర్, పాఠశాల ప్రిన్సిపాల్ ఏ. హరీష్ కుమార్, జిల్లా ట్రాస్మా అధ్యక్షుడు పి. చంద్రాగౌడ్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ పారేపల్లి మోహన్ రావు కి ఘనంగా విప్లవ జోహార్లు



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మార్చి 1:సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ పారేపల్లి మోహన్ రావు ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి కార్యకర్త పనిచేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు అన్నారు ఈరోజు నేరేడుచర్ల సిపిఎం టౌన్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన 5 వవర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు ఈ సందర్భంగా శేఖర్ రావు మాట్లాడుతూ మోహన్ రావు చదువుకునే రోజుల నుండి ఎస్ఎఫ్ఐ ఉద్యమా లోపాల్గొన్నార నీ ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శిగా హుజూర్నగర్ ప్రాంతంలో విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించడంలో కీలకపాత్ర పోషించాడని అన్నారు సిపిఎం పార్టీ సభ్యుడుగా టౌన్ కమిటీ సభ్యుడుగా 30 సంవత్సరాలు నీతిగా నిజాయితీగా నేరడిచర్ల గ్రామంలో పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశాడని ప్రజాశక్తి నవతెలంగాణ పత్రిక విలేకరిగా సుదీర్ఘకాలం పని చేసిసమాజంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలు వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలబడి పత్రిక ద్వారా సమాజానికి అధికారుల దృష్టికి తీసుకువచ్చి ప్రజా సమస్యలను పరిష్కారంలో కృషి చేశాడని అన్నారు నేరేడుచర్ల గ్రామపంచాయతీలో 3 పర్యాయవాలు వార్డు నెంబర్ గా సిపిఎం పార్టీ నుండి గెలిచి గ్రామపంచాయతీలో పేదల పక్షాన వారి సమస్యల పరిష్కారం కొరకు శక్తి వంచన లేకుండా కృషి చేశాడని అన్నారు ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో పనిచేసిన తన తోటి సహచరులను ప్రోత్సహించి సిపిఎం పార్టీ సభ్యులుగా కార్యకర్తలుగా నాయకులుగా ఎదుగుటకు వెన్నుతట్టి ప్రోత్సహించాడు అని అన్నారు ఆయన తను జీవించి ఉన్నంతవరకు కమ్యూనిస్టు ఉద్యమంలో ఉంటూ నమ్మిన సిద్ధాంతం కొరకు పని చేశాడని ఎన్ని కష్టాలు వచ్చినా సిపిఎం పార్టీ జెండాను వీడకుండా నిలిచిన కార్యకర్త అన్నారు ఆయన ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త పనిచేసిన నాడే ఆయనకు నిజమైన విప్లవ జోహార్లు అర్పించిన వారము అవుతామని అన్నారు ఈ కార్యక్రమానికి సిపిఎం టౌన్ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ అధ్యక్షత వహించగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కందగట్ల అనంత ప్రకాష్ టిఆర్ఎస్ మండల కార్యదర్శి చిత్తలూరు సైదులు సిపిఎం టౌన్ కమిటీ సభ్యులు ఎస్ కే ఆఫీస్ మొగిలిచర్ల రుద్రమ్మ స టు శ్రీను గుర్రం ఏసు కొండ వెంకటయ్య తాడోజు శ్రీను గుడు గుంట్ల సాలయ్య కొండ చిన వెంకులు , బుర్రి గోర్ల వెంకటయ్య కొమర రాజు గణేష్ వెంకటయ్యతదితరులు పాల్గొన్నారు.

# పురాతన వడ్లు ఆరోగ్యానికి ఉపయోకరం

## కె.వి.కె కోఆర్డినేటర్ శాస్త్రవేత్త మాలతి



పటేల్ ఆర్గానిక్ క్షేత్రం సైంటిస్టుల సందర్శన.. ( తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి మార్చి 1 : మానుకోట జిల్లా ఇనుగుర్తి మండలం అయ్యగారి పల్లి గ్రామానికి కి చెందిన జిల్లా ఆదర్శ రైతు పెండెం వెంకన్న పటేల్ ఆర్గానిక్ వ్యవసాయ క్షేత్రాన్నికె.వి.కె కోఆర్డినేటర్ మాలతి,శాస్త్రవేత్తలు, వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు,రావెప్ విద్యార్థి ని ల తో కలిసి శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా వెంకన్న పటేల్ సాగుచేసిన ప్రసిద్ధ పురాతన వరి రకం సాగు చూసి అభినందించారు.సంబంధిత వడ్లకు చెందిన బియ్యం మధుమేహం,మోకాళ్లు నడుము నొప్పుల కు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ కళాశాల వరంగల్ రావెప్ విద్యార్థినిలు గ్రామంలో పర్యటించారు.రైతులతో సంభాషించి వారి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారాలను కు గాను నమోదు చేసుకున్నారు.చిత్రపటాల ద్వారా గ్రామస్థితిగతులను రైతులకు వివరించారు. కార్యక్రమంలో కె వి కె మల్యాల శాస్త్రవేత్తలు మాలతి,కిషోర్, ప్రొఫెసర్లు హేమ శరత్చంద్ర, యశస్విని, విద్యార్థినిలు శైలజ ఉషా రెడ్డి, వాగ్దేవి, శ్రేయశ్రీ సహజ రైతు పెండెం వెంకన్న,నరేష్,వీరన్న పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరులకు ఘన నివాళులు అర్పించిన.తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్ మాదిగ. పృథ్వి రాజు మాదిగ



కొత్తగూడెం ఆర్ సి మార్చి 1 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా..01/03/25.న కొత్తగూడెం పట్టణంలో ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అమరులైన మాదిగ ఉద్యమ నాయకులను స్మరించుకుంటు పూలతో ఘన నివాళులు అర్పించారు. అమరులైన వారి ప్రాణ త్యాగాల ఫలితంగా ఈరోజు ఎస్సీ వర్గీకరణ సాధించుకున్నము. ఈ తెలంగాణ ఎమ్మార్పీఎస్ మండల జిల్లా నాయకులు. సలిగంటి శ్రీనివాస్, సుమంత్, పవన్, శ్రీనివాస్, అజయ్, చరణ్, చందు, సాయికుమార్, కిషోర్, అనిల్, భరత్, రాకేష్, తదితర నాయకులు పాల్గొని అమరవీరులకు ఘన నివాళులర్పించారు. జోహార్ మాదిగ అమరవీరులు..

# అభిసాయి దత్త ట్రస్టులో కూలర్లను డొనేట్ చేసిన జాతీయ బీమా ఉద్యోగుల చారిటీ




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 1 ( తెలంగాణ పత్రిక)భారతదేశంలోని ప్రముఖ ప్రభుత్వ రంగ బీమా కంపెనీలలో ఒకటైన నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ తన వ్యవస్థాపక దినోత్సవాన్ని మార్చి 1, 2025న జరుపుకుంటోంది. ఈ వేడుకల్లో భాగంగా, వృద్ధ తల్లిదండ్రులు అనాథ పిల్లలకు మద్దతు ఇవ్వడానికి కంపెనీ అనేక ఛారిటీ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. హైదరాబాద్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని ఉప్పల్లో అభిశాయి దత్త అనాధ పిల్లల ట్రస్టులో మధ్యాహ్నం 1:00 గంటలకు ఏర్పాటు చేశారు ఈ ఛారిటీ కార్యక్రమాలు జాతీయ బీమా కంపెనీ సమాజానికి తిరిగి ఇవ్వడం అవసరమైన చోట వ్యాప్తి చేయడం పట్ల నిబద్ధతను ప్రతిబింబిస్తాయి. కంపెనీ ఉద్యోగులు ట్రస్ట్ నిర్వాహకులు పాల్గొన్నారు . ఈ గొప్ప లక్ష్యానికి వారి సమిష్టి అంకితభావాన్ని సాయి దత్త ట్రష్టి సుధాకర్ ధన్యవాదాలు తెలియజేశారు , ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మా విజయం మా వ్యాపార పనితీరు ద్వారా మాత్రమే కాకుండా, సమాజంపై మాకు ఉన్న సానుకూల ప్రభావం ద్వారా మా సంస్థపై ఉంటుందని మేము విశ్వసిస్తున్నాము. అభిసాయి దత్త ట్రస్టులో జాతీయ బీమా కంపెనీ "ఈ ఛారిటీ కార్యక్రమాలతో మా ఫౌండేషన్ దేను జరుపుకోవడం మాకు గర్వకారణం అవసరంలో ఉన్నవారి జీవితాల్లో అర్థవంతమైన మార్పు తీసుకురావాలని ఎదురుచూస్తున్నాము. ఈ కార్యక్రమంలో గీతాంజలి కన్నా రీజినల్ మేనేజర్, బి కృష్ణ ప్రసాద్ కె సుజాత మేనేజర్ పరుశురాం ఏ యం సంఘమిత్ర ఏఎం జాతీయ బీమా కంపెనీ ట్రస్ట్ సభ్యులు హాజరయ్యారు.

# జాతీయ మానవ హక్కుల కమిటీ ప్రధాన కార్యదర్శిగా మర్రి మహిపాల్ నియామకం



కామారెడ్డి ,మర్చి 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) జాతీయ మానవ హక్కుల కమిటీ ప్రధాన కార్యదర్శిగా మర్రి నియామకమయ్యారు.వరంగల్, హనుమకొండ జిల్లాలో హరిత కాకతీయ హొటల్లో జాతీయ మానవ హక్కుల కమిటీ జాతీయ చైర్మన్ డా: మహమ్మద్ యాసిన్ నీ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర చైర్మన్ బద్దిపడగా శ్రీనివాసరెడ్డి కామారెడ్డి జిల్లా చైర్మన్ మర్రి మహిపాల్ జాతీయ మానవ హక్కుల కమిటీనీ మరింత ముందుకు తీసుకు పోవడంలో కీలకపాత్ర పోషిస్తున్నందుకు గాను తెలంగాణ రాష్ట్ర చైర్మన్ బద్దిపడగ శ్రీనివాస్ రెడ్డి మన జాతీయ చైర్మన్ డాక్టర్: మహమ్మద్ యాసిన్ కి చెప్పడంతో.. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మర్రి మహిపాల్ నీ నియమించడం జరిగింది. తదనంతరం మర్రి మహిపాల్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం తో ఇట్టి బాధ్యతను ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామచంద్ర రావు %జుజ% మెంబర్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా చైర్మన్ కే శివ రామకృష్ణ, తెలంగాణ రాష్ట్ర కో–కన్వీనర్ ప్రవీణ్ రెడ్డి , కామారెడ్డి జిల్లా వైస్ చైర్మన్ సందీప్ రెడ్డి , అనిల్, మోహన్, నవీన్ , బిబిపేట మండల అధ్యక్షుడు బోదాస్ సాయికుమార్ పాల్గొన్నారు.

# డోంట్ వర్రీ...వార్ వన్ సైడ్ - గెలుపు మనదే

## - సంబరాలకు సిద్ధం కండి... కాంగ్రెస్ శ్రేణులకు వీఎన్ఆర్ పిలుపు

### - గెలుపుపై నరేందర్ రెడ్డి భరోసా



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 1: ఈనెల 27 న జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వార్ వన్ సైడ్ జరిగిందని.. గెలుపు కాంగ్రెస్ పార్టీ దేనని ,కార్యకర్తలంతా సంబరాలకు సిద్ధంకావాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.. శనివారం కలెక్టరేట్ వద్ద గల ఓ హొటల్ వద్ద కార్యకర్తలతో సరదాగా చాయ్ తాగుతూ చిట్ చాట్ చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ రాకముందు నుండే తన ప్రచారం ఉమ్మడి నాలుగు జిల్లా పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లోని ఉద్యోగ, నిరుద్యోగ పట్టబద్రులను ప్రత్యక్షంగా కలిసి తాను ఎమ్మెల్సీగా గెలిస్తే ఎలాంటి ప్రణాళికతో ముందుకెళ్తానో చెప్పడం జరిగిందని.. వారంతా తన అభ్యర్థనను నిన్న జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత వేశారని రేపటి కౌంటింగ్ లో తాను మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు..గతంలో ఎన్నడూ లేనంతగా శాతం పెరిగిందని.. బిజెపి బీఎస్పీ పార్టీల అభ్యర్థులు సోషల్ మీడియా వేదికగా తన పై చేసిన ఆరోపణలను,విష ప్రచారాన్ని పట్టభద్రులు నమ్మలేదని ఓటరు సైలెంట్ గాఓటు వేసి తన పని తాను చేసుకొని వెళ్లాడని తన గెలుపును జీర్ణించుకోలేని వారే ఓడిపోతున్నాడని, మూడో స్థానానికి వెళుతున్నాడని గ్లోబల్ ప్రచారానికి తెర లేపారని మండిపడ్డారు. కోట్ల రూపాయలతో పట్టుపడ్డ.ప్రతిపక్షాలకంటే చేసింది నేరం కాదని.. తాను ఫోన్ లిఫ్ట్ చేయడని... తన కళాశాలలో ఫీజులు తక్కువ చేయడని విష ప్రచారం చేస్తున్నారని. అవన్నీ పట్టబద్రులు పట్టించుకోలేదని..తన ప్రచారంలో అల్ఫోర్స్ కుటుంబ సభ్యులతో పాటు,కాంగ్రెస్ శ్రేణులు అంతా కష్టపడి తనకు మద్దతుగా నిలిచారని... వారందరికీ తాను రుణపడి ఉంటానని పేర్కొన్నారు.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియాగాంధీకి విజయాన్ని బహుమతి ఇస్తానని నడిపించారు..

# రాఘవపేట సెక్షన్ పరిధిలో నాణ్యమైన విద్యుతు



మాల్లాపూర్ మార్చ్ 01 2025 (తెలంగాణ పత్రిక):ప్రస్తుతం మండలంలో చాలా సబ్ స్టేషన్లలో ఒకే 11కెవి ఫీడర్ బ్రేకర్ పై రెండు లేదా అంతకంటే ఎక్కువ ఫీడర్లు ఉండి, ఒక ఫీడర్ లో ఏదైనా అవాంతరం ఏర్పడితే బ్రేకర్ ట్రిప్ కావడం వలన రెండు ఫీడర్లు విద్యుత్ సరఫరా లో అంతరాయానికి గురికావాల్సి వస్తున్నది. దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఫీడర్ కు ఒక అంకితమైన విసిబి నిర్మాణానికి ఎన్పీడీసీఎల్ నడుం బిగించింది. అందులో భాగంగా మల్లాపూర్ మండలం రాఘవపేట సెక్షన్ పరిధిలోని చిట్టాపూర్ గ్రామం 33/11కెవి సబ్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన నూతన బ్రేకర్ ప్రారంభించిన సందర్భంగా ఎన్పీడీసీఎల్ ఎస్ఈ శాలియా నాయక్ మాట్లాడుతూ, జిల్లాలో వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 65 కొత్త విసిబిలు, 29 బే–విస్తరణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టామని అందులో సుమారు 15 పూర్తయ్యే దశలో ఉన్నాయని మిగతా బ్రేకర్లు ఏప్రిల్ 15 వరకు పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. చిట్టాపూర్ లో నేటి నుండి వినియోగదారులు మరింత నాణ్యమైన విద్యుత్ సరఫరా పొందుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈలు గంగారాం, రవీందర్, ఏడిఈ మనోహర్, ఏఈలు సంతోష్, అజయ్, సిబ్బంది సురేష్, శంకర్, లక్ష్మణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల వేగానికి నియంత్రణ ఎక్కడ ?



మునగాల – ప్రతినిధి, మార్చి 1, (తెలంగాణ పత్రిక): మునగాల మండలం మొద్దుల చెరువు నుంచి మోతే వరకు నిర్మిస్తున్న అరెండ్బి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా వెళ్ళే భారీ వాహనాలు లారీలు, టిప్పర్లు అతివేగంగా వెళ్తున్నాయని ఆయా గ్రామ ప్రజలు వాపోతున్నారు. విజయరామపురం, రేపాల, నరసింహోలగూడెం గ్రామాలగుండా అతి భారీ వాహనాలు వేగంతో నడుస్తున్నాయని సూర్యాపేట జిల్లా డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు తుమ్మ సతీష్ విలేకరుల సమావేశంలో తెలిపార్లు, భాగంగా అతి భారీ వాహనాలు గ్రామాల్లో వేగంగా నడుపుతున్నారని దీని మూలంగా ప్రమాదాలుఅవకాశం ఉందని సంబంధిత శాఖ అధికారులు స్పందించి వాహనాల వేగాన్ని తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని అలాగే రోడ్డు నిర్మాణ పనులు భాగంగా ఆయా గ్రామాల్లో రోడ్డుపై దుమ్ము లేవకుండా నీళ్లు కొట్టించాలని సంబంధిత శాఖ అధికారులను చొరవ తీసుకోవాలన్నారు.

## కోటగిరిలో ఎంపీపీఎస్ పాఠశాల తనిఖీ చేసిన ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి



నిజామాబాద్ జిల్లా కోటగిరి తెలంగాణ పత్రిక మార్చ్ 1.కోటగిరి మండల కేంద్రంలోని పోచారం కాలనీలో మాలివాడ ఎంపీపీఎస్ పాఠశాలను అకస్మాత్తుగా ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి తనిఖీ చేశారు. పాఠశాల చుట్టుపక్కల పరిసరాలను పరిశీలిస్తూ పాఠశాల పరిశుభ్రతను పాటించాలని ఉపాధ్యాయునికి సూచించారు. మధ్యాహ్న భోజనం పథకాన్ని మెనూ ప్రకారం వడ్డన చేస్తూ రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థుల రిజిస్టర్ అధ్యాపకుని రిజిస్టర్ పరిశీలించారు.ఆయన వెంట పాఠశాల ఉపాధ్యాయుడు శానం సాయిలు ఉన్నారు

## దామల్ల శేషమ్మ గారికి నివాళు లర్పించిన లింగాల రవికుమార్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి01) మాల మహానాడు ఉద్యోగ సంఘాల నేత దామల్ల జానకి రాములు తల్లి గారైన దామల్ల శేషమ్మ అకాల మరణానికి చింతిస్తూ ఖమ్మం జిల్లా కూసుమంచి మండల కేంద్రంలో జరిగిన దశదినకర్మకు బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ మరియు మాల మహానాడు అంబేద్కర్ సంఘం నేతలు హాజరై వారి చిత్రపటమునకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలు అంబేద్కర్ సంఘం మాల మహానాడు నేతలు దామల్ల సత్యం గుమ్మడి కనకరాజు తెలగమల్ల కాశయ్య కందుల రాంబాబు పట్టేటి ఉదయ్ దామల పాపారావు గాదరి బాబు కామా ప్రభాకర్ కరాటే వేణు చింతమల్ల గురుమూర్తి గొట్టముక్కల శ్రీనివాస్ దారా సంజీవ్ గోలి గోపి తదితరులు పాల్గొని శేషమ్మగారికి నివాళులర్పించారు

## అత్తవారింటి వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్న యువతి



వేములవాడ టౌన్, తెలంగాణ పత్రిక, మార్చ్, 1 వేములవాడ రూరల్ మండలం అచ్చనపల్లి గ్రామానికి చెందినటువంటి కొక్కుల దేవరాజ%శీ% అనునతడు తన కూతురిని 2021లో వేములవాడ టౌనుకు చెందిన మ్యాన శివుడు అను అతనికి ఇచ్చి పెళ్లి చేశాడు. పెళ్లి అయిన తర్వాత ఆమె భర్త, అత్త విజయ, ఆడబిడ్డ లావణ్య, ఆడబిడ్డ భర్త రఘు అనువారు పల్లవిని అదనపు కట్నం తీసుకురమ్మని వేధించసాగారు. వారి వేధింపులు భరించలేక పల్లవి వేములవాడ శివారులో గల ఒక వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. పల్లవి తండ్రి అయినటువంటి కొక్కుల దేవరాజ%శీ% ద్వారా ఫిర్యాదు తీసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ బి వీరప్రసాద్ గారు తెలిపారు.

## నీట మునిగి ఇద్దరు యువకులు మృతి,మరో ఇద్దరు సేఫ్

కొల్చారం: తెలంగాణ పత్రిక:పోతంశెట్ పల్లి శివారులో మంజీరా నదిలో మునిగి ఇద్దరు యువకులు మృతి చెందారు. ఏడు పాయల జాతర కు వచ్చిన హైదరాబాద్ ఇందిరా నగర్ కు చెందిన కృష్ణా (20), షామా (21)స్నానం కోసం నదిలో దిగి, ప్రమాదవశాత్తూ నీట మునిగి ప్రాణాలు కోల్పోయారు. వీరితో పాటు ఉన్నమరో ఇద్దరు యువకులు ప్రాణాలతో బయట పడ్డారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు గజ ఈతగాళ్ల సహాయంతో డెడ్బాడీలను బయటకు తీశారు. పోస్టుమార్టం కోసం డెడ్బాడీలను మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కరాటే క్రీడాకారులకు బెల్ట్ ల పంపిణీ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 1 ( తెలంగాణ పత్రిక )మీర్ పేటహెచ్ బి కాలనీ డివిజన్ వార్డ్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కరాటే గ్రేడింగ్ టెస్ట్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై బెల్ట్ లు అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .భవాని షాటకన్ కరాటే అసోసియేషన్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ అండ్ గ్రాండ్ మాస్టర్ పురస్కార్ బ్లాక్ బెల్ట్ నీ ప్రదానం చేయడం జరిగిందిఆయన మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం అందరికీ అవసరం అని చిన్నతనంలోనే కరాటే మీద దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. హర్ష వర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని అభినందించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, కొత్త రామారావు టిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి ,కత్తుల రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# లాల్ సింగ్ నాయక్ కి గ్రంథాలయ చైర్మన్ పదవి ఇవ్వాలి

### గోవు బంజారా పోరాడ సమితి జిల్లా అధ్యక్షులు బానోత్. దుర్గాప్రసాద్ డిమాండ్

కొత్తగూడెం ఆర్ సి మార్చి 1 (తెలంగాణ పత్రిక): భద్రాద్రికొత్తగూడెం జిల్లా. జూలూరుపాడు: మండల కేంద్రంలోని.లంబాడీలకు నామినేటెడ్ పదవుల్లో ప్రధాననేత కల్పించాలని భారతీయ గోర్ బంజారా పోరాట సమితి.జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్ నాయక్ మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఐదు ఎస్టి నియోజకవర్గాలు ఉన్నప్పటికీ కేవలం ఒక సీటు ఇచ్చి లంబాడీలకు ప్రాధాన్యత తగ్గిందనీ ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ మీద అభిమానంతో జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులతో పాటు కొత్తగూడెంలో సిపిఐ అభ్యర్థి విజయానికి కృషి శేషామన్నారు. రాష్ట్ర నామినేట్ పదవులలో కూడా లంబాడీలకు అన్యాయం జరిగిందని, ఉమ్మడి జిల్లా నుండి ఒక పదవి కూడా లంబాడాలకు ఇవ్వలేదని త్వరలోనే ప్రకటించే జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎదిరించి అనేక ఉద్యమాలు కార్యక్రమాలు చేసి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కోసం రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు ఉన్నారని జిల్లాలో కీలకమైన గ్రంథాలయ చైర్మన్ పోస్టును కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉద్యమకారుడు లాల్ సింగ్ నాయక్ కి ఇవ్వడం ద్వారా లంబాడా లకు కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత గౌరవం ఇచ్చినట్టు ఉంటుందని వారు అన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలలో లంబాడి సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని, రాష్ట్ర నామిటేటెడ్ కమిటీ పదవుల భర్తీలోనూ ఇదే తీరు



కనిపించిందని వారు ఆరోపించారు.దీంతో చాలామంది లంబాడా సామాజిక వర్గ నాయకులు కార్యకర్తలు ఆవేదనకు లోనయ్యారని రాబోయే రోజుల్లో భర్తీ చేయనున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవులతో పాటు డైరెక్టర్ పదవుల్లోలో లంబాడా గిరిజన వర్గానికి ప్రధాన త ఇవ్వాలని, కోరినారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజ్ చౌహాన్, జూలూరుపాడు మండల అధ్యక్షులు చరణ్ నాయక్, రమేష్ నాయక్, హతిరాం నాయక్, మీరాబాయి తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్లో ప్రవేశపెట్టిన ఎనిమిదవ బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడే విధంగా ఉంది

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు

కొత్తగూడెం ఆర్ సి మార్చి 01 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలోని, సారపాక సిఐటియు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది, యొక్క సమావేశంలో మాట్లాడుతు.కష్టజీవులకు ఏమాత్రం ఉపయోగపడటం లేదని ఈ బడ్జెట్ వల్ల కార్పొరేట్ శక్తులు లాభం చేకూర్చే విధంగా ఉంది. నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెట్టడం వల్ల దేశ ప్రజలకి సామాన్య ప్రజలకి ఒరిగింది ఏమీ లేదు అని ఇది కేవలం అదానీకి అంబానీకి కార్పొరేటర్ శక్తులకి ఉపయోగపడే బడ్జెట్ వాస్తవానికి బడ్జెట్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనికి రెండు లక్షల 50 కోట్లు ఈ బడ్జెట్లో పెట్టాలి కానీ ఎంత పెట్టారో చూడండి 86 వేల కోట్లు బడ్జెట్లో పెట్టారు గత పోయిన సంవత్సరం 25 వేల కోట్లు ఉపాధి కార్మికులకి ప్రభుత్వం అప్పు ఉన్నదని 86 వేల కోట్లల్లో 25 వేల కోట్లు తీసేస్తే 61 కోట్లు మాత్రమే 2025, 26 లో పనిచేసే కార్మికులకి కేటాయించిన బడ్జెట్లోని ఎంత దారుణం చూడండి ప్రజల పైన జివిస్టి పేరు తోటి టాక్స్ పేరు తోటి ఉప్పు దగ్గర నుండి ప్రతి వస్తువు పైన జివిస్టి వేస్తున్నారని పది రూపాయలు ప్యాకెట్ దగ్గర నుండి జీవిస్టీ ప్రజల పైన పడుతుందని ప్రజల సొమ్ముని ప్రభుత్వం లాక్కొని ఆ సొమ్ము మొత్తాన్ని కార్పొరేట్లుకు ఇస్తుందని సామాన్య ప్రజలు కొనుక్కునే శక్తి లేకుండా చేస్తుంది ఈప్రభుత్వం ఫ్యాక్టరీలలో పెరుగుతున్న ఉత్పత్తి గ్రామాలలో సామాన్య ప్రజల దగ్గర డబ్బులు లేక కొనలేని పరిస్థితి ఫ్యాక్టరీలు ఉత్పత్తి నిలువ ఉండిపోతుందని సామాన్యుడు కొనుక్కునే శక్తి లేదని పారిశ్రామిక ఫ్యాక్టరీలు చిన్నాచితకా మూత పెట్టడం వల్ల ఉత్పత్తి ఎక్కువ పెరగటం వల్ల ప్రజలు కొనే పరిస్థితి లేక ఫ్యాక్టరీలు



మూతపడుతున్నాయి కార్మికులంతా వీధిన పడుతున్నారు బజారున పడుతున్నారు ఉత్పత్తి కార్పొరేట్ చేతుల్లో కంప్యూటర్ల ద్వారా యంత్రాలు ద్వారా పనులు చేపిస్తూ ప్రజలని బయటికి వెళ్లగొడుతున్నారు బతికే పరిస్థితి లేకపోతే కేంద్ర ఎన్డీఏ సర్కార్ మోడీ ప్రభుత్వం ప్రజల పైన భారాలు మోపుతున్నారుఆ భారాలకు వ్యతిరేకంగా ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున ప్రజలలోకి తీసుకెళ్లి ఆ దుర్మార్గమైన ప్రభుత్వంపై దండయాత్ర చేయాల్సిన అవసరం ఉందని వ్యవసాయ కార్మికులు పనిచేస్తున్న కార్మికులు శ్రామికులు రైతులు మొత్తం కదిలి ఇలాంటి ప్రభుత్వాలకి గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందని ప్రజా సంఘాలు నాయకులు సదస్సులో మాట్లాడుతూ చెప్పారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కందుకూరి నాగేశ్వరావు సిఐటియు నాయకులు బోళ్ళ ధర్మ , ఇలాసాగరుపు నాగేందర్, కన్నయ్య, సత్యం, ఎస్కే మేరా, సీతమ్మ, ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మద్దెల శివకుమార్ భార్య మృతికి సంతాపం తెలియజేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని, విద్యానగర్ గ్రామపంచాయతీలోని, సారయ్య కాలనీ నందు, దళిత నాయకుడు మద్దెల శివకుమార్ గారి భార్య కొద్ది రోజుల క్రితం అనారోగ్య తో మృతి చెందినారు ఆ విషయం తెలిసి వారి స్వగృహానికి వెళ్లి శ్రీమతి ఏస్తర్ రాణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, మద్దెల శివకుమార్ కుటుంబాన్ని పరామర్శించి, గుండె ధైర్యాన్నిచ్చి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ వనమా రాఘవేందర్. వనమా రాఘవ వెంట మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, టీబీజీకేస్ నాయకులు, ఎక్స్ ఎంపిటీసీ కూసాని వీరభద్రం, ఎక్స్ కోఆప్షన్ సభ్యులు ఆరిఫ్ ఖాన్, మాజీ ఉపసర్పంచ్ దుర్గేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నవతన్, పెయింటర్ రాజేష్, దుంపల ఓం ప్రకాష్, బొమ్మిడి రమాకాంత్, బంధుగుల శ్రీధర్, పోకల నాగేష్,సత్యనారాయణ (సంపు), మద్దెల సుధీర్, తమ్మిశెట్టి అశోక్, సురేందర్, ఆవునూరు చంద్రయ్య, హమీద్, మనోహర్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ కార్యక్రమం సంబంధించిన కరపత్రం ఆవిష్కరించి న. టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం.

కొత్తగూడెం ఆర్ సి మార్చి 1 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏజెన్సీ ప్రాంతమైన వివిధ సమస్యల పైన, టీజేఎస్ రాష్ట్ర నాయకులు మల్లెల రామనాథం ఆధ్వర్యంలో, టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదాడ రామన్న కలిసి వినాయక పత్రం అందజేసిన, భద్రాద్రి జిల్లా, నాయకుల మిత్రబృందం.టీజెస్ రాష్ట్ర కార్యాలయంలో సింగరేణి కార్మిక సంఘాల ప్రతినిధులతో సమావేశమైన శాసనమండలి సభ్యులు, టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి సూచనలు ఇచ్చారు. అలాగే, ఆదివాసీ సంఘాల ప్రతినిధులతో సమావేశమై వారి అంశాలపై చర్చించి, మార్చి 8న ఆదిలాబాద్‌లో జరగనున్న అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం



వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వినతిపత్రాలను స్వీకరించి, సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి పరిష్కారానికి సిఫార్సులు చేశారు.

# వరి పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



చెన్నూర్ /మార్చి1 (తెలంగాణ పత్రిక): మందమర్రి మండలంలోని వ్యవసాయ పొలాలను మండల వ్యవసాయ విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి, సయిండ్ల కనకరాజులు పరిశీలించారు. శనివారం మండలంలోని అందుగులపేట గ్రామం లోని వరి పొలాలను పరిశీలంచారు. వరిలో ముఖ్యంగా జింకు లోపంతో పాటు మొగి పురుగు,సల్ఫర్ హాని ఉన్నట్లు గుర్తించారు. జింక్ లోప నివారణకు జింక్ సల్ఫేట్ రెండు గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీచేసుకోవాలన్నారు. అలాగే మొగి పురుగు నివారణకు క్లోరాంతనిలిప్రోల్ 60 మీ.లీ ఒక ఎకరానికి పై పాటుగా పిచికారీ చేసుకోవాలని,అదే విదంగా సల్ఫర్ ఇంజురీ నుంచి కాపాడుకోవడానికి పొలాన్ని చీమ నెర్రె వచ్చేలా ఆరబెట్టి నీళ్లు పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు హనుమంత రెడ్డి, దుర్గం శ్రీను, మల్లేష్ లు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ



పినపాక,, మార్చి 1(తెలంగాణ పత్రిక):ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జానంపేట జిల్లా పరిషత్ హెడ్మాస్టర్ విజయలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని జాణంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులు 10వ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామానికి చెందిన పెద్దలు ముళ్లపూడి ప్రకాశం పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పరీక్ష సామాగ్రిని అందజేశారు. విద్యార్థులకు 2500 విలువచేసే పరీక్ష సామాన్లు కలిగిన కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సీఆర్పీలు ముఖేష్, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## బహుమతి గెలుచుకున్న గజ్జల స్నేహకు అభినందనలు తెలియజేసిన కాలేజీ సిబ్బంది



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 1( తెలంగాణ పత్రిక )జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో జరిగిన పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలో బహుమతి గెలుచుకున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్ గజ్జెల స్నేహకు ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, సైన్స్ దినోత్సవ వేడుకల సమన్వయకర్త డా.వి.శ్రీనివాసరావు, సాహిత్య సాంస్కృతిక విభాగం సమన్వయకర్త జె.విశ్వనాథ్ కుమార్, డా.ఆర్ చంద్రసాగర్ మరియు ఇతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన- సీతంపేట నారాయణపురం యూత్



పినపాక మార్చి 1 (తెలంగాణ పత్రిక)పినపాక మండలంలోని సీతంపేట గ్రామంలో మహా శివరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని శనివారం సీతంపేట,నారాయణపురం యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికులు, పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారని యుత్ వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీతంపేట, నారాయణపురం యూత్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు కొనసాగిస్తే కేసులు తప్పవు



యాదాద్రి, :పాముకుంట గ్రామంలో ఎవరైనా బెల్ట్ షాపులు కొనసాగిస్తే, అక్రమంగా మద్యం విక్రయిస్తే కేసులు తప్పవని ఆలేరు ఎక్సైజ్ సీఐ దీపిక హెచ్చరించారు.శనివారం పాముకుంట గ్రామంలో పలు ఇండ్లలో బెల్ట్ షాపులు కొనసాగిస్తున్నారనే అనుమానంతో సోదాలు చేశారు. వేలంపాట పాడినట్లు తెలియడంతో ఆమె మాట్లాడుతూ పాముకుంట గ్రామంలో అక్రమ మద్యం విక్రయించిన వారిపై వెంటనే కేసులు నమోదు చేస్తామని, వేలంపాట మరో తప్పిదమని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. రాజపేట మండలంలోని నాలుగు వైన్స్ దుకాణాల యజమానులకు ఇట్టి విషయాన్ని కూడా సిఐ తెలియజేశారు.

## పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట మార్చి 01 (తెలంగాణ పత్రిక) బిఆర్ఎస్ పార్టీ నర్సంపేట మున్సిపల్ 23 వ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీమతి బాణాల ఇందిరా భర్త బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాణాల రాంబాబు గుండెపోటుతో మరణించగా వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబాన్ని ఓదార్చి రాంబాబు అంతిమ యాత్రలో పాల్గొన్న నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి దంపతుల. పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ, ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ బాధ్యులు, మాజీ కౌన్సిలర్స్, పట్టణ ఉపాధ్యక్షులు, పట్టణ పార్టీ ప్రచార కార్యదర్శి, వార్డు అధ్యక్షులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు వివిధ అనుబంధ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలు హృదాకాలేదు



ఊరుకొండ మార్చి 01 (తెలంగాణ పత్రిక):శనివారం రోజు నాగర్ కర్నూలు జిల్లా ఊర్కొండ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం కూడలిలో మాదిగ అమరవీరులకు నివాళ్లు హార్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుడిగానిపల్లి రాజు మాదిగ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఉద్యమం 30 సంవత్సరాలు అలుపెరుగని పోరాటం చేసి ఎస్సీ వర్గీకరణ సాధించే అంతిమ పోరాటం అమరులైన మాదిగ మృతవీరుల ఆకాంక్ష నెరవేరబోతుంది అందుకు యావత్తు జాతి గుర్తుపెట్టుకుందని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రస్తుత ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కోసం అధ్యయనం చేయుటకు షేమీమ్ అక్తర్ తో ఏక సభ్య కమిషన్ నివేదికలో లోపాలు సరి చేసి ఈ నెల ఇచ్చిన గడువు లోపే 59 కులాలకు జనాభా ధమాషా ప్రకారం న్యాయం చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాం అని ఈ కార్యక్రమం లో ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షులు బిరిగెలా రాము మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇప్పపహాడ్ మైసయ్య మాదిగ, బచ్చలకూర రమేష్ మాదిగ, మాదిగ కళాకారుల మండల అధ్యక్షులు ఎర్రవరం పరమేష్ మాదిగ, ప్రజానాట్య కలుమండలి జిల్లా నాయకులు బొల్లె జగన్ మాదిగ, ఇప్పహాడ్ రవి మాదిగ, బహుజన నాయకులు అంకారి పరుశురాం మాదిగ, పోలె భాస్కర్ మాదిగ, చందు మాదిగ, రాచురు విజయ్ మాదిగ, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువత చేతిలోనే విజ్ఞాన శాస్త్రం అభివృద్ధి చెందుతుంది

## ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ శివరాజ్



కామారెడ్డి, మార్చి 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :నేటి యువత చేతిలోనే విజ్ఞాన శాస్త్రం అభివృద్ధి చెందుతుందని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ శివరాజ్ అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా బేసిక్ వద్ద గల తెలంగాణ విశ్వవిద్యాలయం సబ్ క్యాంపస్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకోవాలని ఆశా కార్యక్రమంలో శివరాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివి రామన్ ఎఫెక్ట్ అనే అంశంపై చేసిన పరిశోధన వలన విజ్ఞాన శాస్త్రంలో చాలా మార్పులు జరిగాయి అన్నారు అంతే కాకుండా కొత్త ఆవిష్కరణలకు భూతం లభించినట్లు అయిందని తద్వారా రామన్ కు దేశంలోనే తొలి నోబెల్ బహుమతి అందుకొని రికార్డు సృష్టించారని ఆయన వివరించారు. అందువల్లే ఇవాల్టి రోజున జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు విద్యార్థుల లక్ష్యం ప్రకారం ముందుకెళ్లినట్లైతే విజ్ఞానాలను పెంచుకొని విజయిద్యార్థి కోసం శాస్త్ర విజ్ఞాన రంగంలో ముందుకెళ్లాలన్నారు శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకొని పరిశోధనల వైపు మొగ్గు చూపాలని ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ మధుకర్ సౌత్ క్యాంపస్ ప్రిన్సిపాల్ సుధాకర్ గౌడ్, ఫిజిక్స్ విభాగం అధ్యక్షులు మోహన్ బాబు అదిత పక్క రాజు వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి అధ్యాపకులు లలిత వైశాలి సరిత దిలీప్ శ్రీ మాత నాగరాజ్ సునీత గర్ల్స్ హాస్టల్ వార్డెన్ సునీత బాయ్స్ హాస్టల్ వార్డెన్ యాలాద్రి నారాయణ రమాదేవి నిరంజన్ శర్మ ఇంద్ర కిరణ్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లై డీఎంకు సన్మానం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక )మార్చి:-01పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డిని డీలర్ల సంఘం నాయకులు శనివారం కలిశారు. ఈ మేరకు ఆయన్ను కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేష్, గౌరవాధ్యక్షుడు గంగాకిషన్, ప్రధాన కార్యదర్శి పార్థసారథి, నగర కార్యదర్శి ప్రవీణ్ యాదవ్, సంయుక్త కార్యదర్శి కిరణ్ కుమార్, డిచ్పల్లి, మాక్లూర్, మోపాల్, నవీపేట్ మండల నాయకులు రాజారాం, రవి, రమేష్, రవీంద్ర, రూరల్ ప్రధాన కార్యదర్శి రఘు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు వేసే కార్యక్రమం

ఊరుకొండ మార్చి 01 (తెలంగాణ పత్రిక)నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలంలో శనివారం రోజు నర్సంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు ఎంపిక కాబడిన వారి నుండి నలుగురు లబ్ధిదారుల స్థలంలో ముగ్గు పోయడం జరిగింది. మిగతా వారు కూడా ముందుకు వచ్చి స్థలాలను శుభ్రం చేసుకొని మార్కౌట్ వేయించుకుని ముగ్గు పోసుకొనుటకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపల్లి ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కృష్ణయ్య ఎంపీడీఓ లక్ష్మణ్ ఎంపీఓ, నర్సింహ ఏపిఓ, హరినాయక్ డిప్యూటీ ఈ హౌసింగ్ మంజుల పంచాయతీ కార్యదర్శి లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 20% నిధులు కేటాయించాలి

## పి.డి.ఎస్.యునిర్మల్ జిల్లా కమిటీ




నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 1:- రాష్ట్రంలో వెంటిలేషన్ పై ఉన్న ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలంటే ప్రస్తుత బడ్జెట్లో ప్రవేశపెట్టే విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించి ఖర్చు చేయాలని అని ఎన్ని మేనేజ్ మెంట్ హాస్టల్ లో నిర్వహించిన పత్రిక సమావేశంలో పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు సింగారి వెంకటేష్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యా రంగం సంస్థలలో నిధుల కొరత లేమిలో మౌలిక వసతులు లేక విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్న పరిస్థితి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ విద్యారంగాన్ని బాగు చేయాలంటే 15% నిధులు కేటాయిస్తామని అలాగే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజ్ రియంబర్స్మెంట్ ఇస్తామని రాష్ట్రంలోని చదువుకునే ప్రతి విద్యార్థికి 5 లక్షల విద్యా భరోసా కార్డులు ఇస్తామని మరియు మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ ని ఏర్పాటు చేస్తామని చెప్పి అధికారులకు వచ్చిన తర్వాత ఇవేమి నెరవేర్చలేదు. గత సంవత్సరం 7.3 శాతం నిధులు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నారని తద్వారా గత కేసీఆర్ ప్రభుత్వానికి నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మధ్య ఎలాంటి భేదం లేదని ఎద్దేవాచేశారు . ప్రభుత్వ విద్యా రంగంలో ఎక్కువ శాతం చదివేది బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన పేద విద్యార్థులే. స్కాలర్షిప్స్, ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం అంటే ఈ పేద విద్యార్థులను విద్యకు దూరం చేసినట్లేనని దుయ్యబట్టారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 8వేల కోట్ల పైచిలుకు ఫీజు బకాయిలను విడుదల చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా భారీ స్థాయిలో ఆందోళన చేస్తామని అదేవిధంగా అసెంబ్లీని కూడా ముట్టడి చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజ్, నరేష్, నవీన్ లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నిరుద్యోగులకు ఒక వరం

## -ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



రంగారెడ్డి జిల్లా మార్చి 01 (తెలంగాణ పత్రిక):-జాబ్ మేళా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నిరుద్యోగులకు ఒక వరం అని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బొంగ్లూర్ సమీపంలోని ప్రమీద గార్డెన్ లో మేఘా జాబ్ మేళాను భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తో కలిసి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శనివారం ప్రారంభించారు.టాస్క్ ద్వారా 30 కంపెనీలలో 4 వేల పై చీలుకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం అభినందనీయమని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు మేఘా జాబ్ మేళాను ఉపయోగించు కోవాలని తెలిపారు.తెలంగాణ తెచ్చుకున్నదే నీళ్లు,నిధులు,నియామకాల కోసమన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫార్మసిటీ ప్రాంతంలో ఫోర్త్ సిటీ ఏర్పాటు కోసం కంకణ బద్దులై పనిచేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు.స్కిల్ యూనివర్సిటీతో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.స్థానిక యువతకు ప్రాధాన్యత కల్పించాలని ప్రైవేట్ యాజమాన్యాలకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చెప్పారు.అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను ఎంపీ చామల వెంకట్ రెడ్డి తో కలిసి అందించారు.అనంతరం ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యువత మేఘా జాబ్ మేళాను సద్వినియోగ పరచుకోవాలి అన్నారు.నియోజకవర్గ యువత కోసం 30 కంపెనీల ద్వారా ఉద్యోగావకాశాలు కల్పించడం కోసం కృషి చేసిన మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి ని అభినందించారు.కుటుంబంలో ఒక ఉద్యోగం వస్తే ఆ కుటుంబం మొత్తం ఆనందంగా ఉంటుంది అని,ఆ ఉద్యోగం వారిని మరొకరిపై ఆధారపడకుండ చేస్తుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగుల కోసం స్కిల్ యూనివర్సిటీ ద్వారా యువతీ యువకులకు వృత్తి నైపుణ్య విద్యను అందించి ఉద్యోగ అవకాశాలు అందిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో ఎంఆర్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు,యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి,వైస్ చైర్మన్ కరుణాకర్,పీఏసీఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి,మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాశం లక్ష్మీపతి గౌడ్,కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్,ఓబీసీ చైర్మన్ సబ్బూరు పాండు,కొంగర విష్ణువర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ సేవా దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంఖాల దాసు,వరికుప్పల సుధాకర్,కోడూరి రమేష్,మహ్మద్ గౌస్,రాఘవేందర్,యూత్ బి గ్రేడ్ జిల్లా అధ్యక్షులు సాయి తేజ,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు సికిందర్ రెడ్డి,భరత్ రెడ్డి,పోలమోని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# యు డి ఐడి కార్డు కొరకు పోర్టల్ లో ఆన్లైన్ మీ సేవ ద్వారా దరఖాస్తు:కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్ జిల్లా మార్చి 01 (తెలంగాణ పత్రిక) దివ్యాంగులకు యుడిఐడి కార్డులు జారీకిహో ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవడంపై అవగాహన కల్పించాలని సెర్ప్ సీఈఓ దివ్య తెలిపారు.శనివారం వీడియో కన్ఫరెన్స్ ద్వారా యుడిఐడి, సోలార్ విద్యుత్తు ఏర్పాటుకు మహిళాహో సంఘాలు డిఆర్డిహో అందచేయు అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, డిఆర్డీఓ, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు, సంక్షేమ శాఖల అధికారులతో సెర్ప్ సిఈఓ దివ్య దేవరాజన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఐఏఎస్ పాల్గొనడమైనది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగ లబ్ధిదారులకే యూనిక్ డిజబిలిటీ ఐడి (యూడిఐడి ) కార్డు కొరకు యూడిఐడి పోర్టల్ లో ఆన్ లైన్ లో గాని, మీ సేవ ద్వారా కానీ దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.హో గతంలో జారీ చేసిన సదరం సర్టిఫికెట్లకు యూడిఐడి కార్డులు మంజూరు చేయటం జరిగిందని మార్చి 2025 నుండి సదరం సర్టిఫికెట్లు జారీ కొరకు యూడిఐడి పోర్టల్ లో లబ్ధిదారులుహో దరఖాస్తు చేయుటకు అవగాహన కల్పించాలని సూచించారు.హో మీ సేవా కేంద్రాల ఆపరేటర్లకి,హో అధికారులకి శిక్షణ ఇప్పించాలని సూచించారు. దివ్యాంగులు మార్చి మాసం నుండిహో యూడిఐడి పోర్టల్ ద్వారా %.....ఎయ్జలిఉతఁషక్శిజవఎయఉకషఇదీఎ.ఏశిజ.ఆఅ% ద్వారా ఖచ్చితమైన చిరునామాతో సదరం సర్టిఫికెట్ కొరకు ధరఖాస్తు చేసుకుంటే చీఫ్ మెడికల్ అధికారి లాగిన్ లోకి వెళ్తుందని తెలిపారు. నిర్దేశించినహో షెడ్యూల్ ప్రకారంహో లబ్ధిదారులు ఇచ్చిన సెల్ ఫోన్ కు మెసేజ్ వస్తుందని తెలిపారు. షెడ్యూల్ ఇచ్చిన ప్రకారం లబ్ధిదారులు మెడికల్ క్యాంప్ కు హాజరైతే వైకల్యం శాతాన్ని ప్రత్యేక వైద్యులుహోహో పరిశీలించి వికలాంగ శాతాన్ని నిర్ధయిస్తారని తెలిపారు. తదుపరి సర్టిఫికేట్ మంజూరు చేస్తారని, సర్టిఫికెట్ ఎలాంటి ట్యాంపరింగ్ జరగకుండా వెబ్ సైట్ లో అప్ లోడ్ చేసి సంతకం చేసిన ధృవీకరణ ప్రతులను హాస్పిటల్, డిఆర్డీఓ కార్యాలయాల్లో భద్రపరచాలనిహో తెలిపారు.హో దరఖాస్తు లో నింపిన చిరునామాకి యూడిఐడి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా పంపటం జరుగుతుందని అన్నారు. సర్టిఫికెట్ ను యూడి ఐడి పోర్టల్ నందు డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.ప్రభుత్వ హాస్పిటల్ లో సర్టిఫికెట్స్హో జారీ చేయుటకు అవసరమైన సామగ్రి, టెక్నీషియన్స్, వైద్యులు లబ్ధిదారులకుహో వసతులు ప్రత్యేక గది, యూడిఐడి సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డి ఆర్ డి ఓ కౌసల్య దేవి జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, ప్రధాన ఆసుపత్రిహో సూపరింటెండెంట్ సంబంధిత అధికారులుహో పాల్గొన్నారు.

# రాపర్తి వెంకటమ్మ దశదినకర్మలో పాల్గొన్న ముదిగొండ రాంబాబు

కొత్తగూడెం టౌన్ మార్చి 1 ( తెలంగాణ పత్రిక) తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం. జిల్లా కమిటీ సభ్యులు రాపర్తి శ్రీహరి గారి తల్లిగారు అయిన రాపర్తి వెంకటమ్మ గారిదశదినకర్మలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంఘం జిల్లా అధ్యక్షులు ముదిగొండ రాంబాబు పాల్గొని వెంకటమ్మ గారి ఆత్మ శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ సంఘంగా నివాళులర్పించడం జరిగింది. మరియుఎల్లవేళల వారి కుటుంబానికి అండగా ఉంటామని చెప్పి హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఈ ప్రాంతంలో ఉన్న రజకులందరినీ ఐక్య పరచాలని రజకులపై దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలు జరిగిన వెంటనే సంగం దృష్టికి తీసుకురావాలని కోరారు. రజకులకు రావలసిన 6 గ్యారెంటీ పథకాలు ప్రభుత్వం ప్రజలకు ముందు భాగంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. రజకులకు రావలసిన పథకాల కోసం కష్టపడి సంఘం పని చేయాలని ఇప్పిచ్చేదాంట్లో భాగస్వామి కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి,నరహరి మరియుసత్యనారాయణ నరసింహులు ,తదితరులు పాల్గొన్నారు.



# లారీ బోల్తా ఇద్దరికి గాయాలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-01నిజామాబాద్ నగర శివారు లోని సారంగాపూర్ వద్ద గ్యాస్ సిలెండర్ ల తో వెళ్తున్న లారీ బోల్తా పడింది ఈ ఘటన లో డ్రైవర్ క్లీనర్ లకు గాయాలు అయ్యాయి.

# ఎనిమిది కేజీల గంజాయి పట్టివేత!






భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మార్చి 1(తెలంగాణ పత్రిక) రాష్ట్రంలోని ప్రభుత్వ నిషేధించబడిన గంజాయిని కొందరు వ్యక్తులు రవాణాలో పలు జాగ్రత్తలు తీసుకుని ఏదో ఒక కోణంలో సరఫరాను కొనసాగిస్తూ ప్రజలకు మత్తు మందులు అందిస్తున్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లోని చత్తీస్గఢ్ రాష్ట్రం నుండి భద్రాచలం మీదగా హైదరాబాద్కు అక్రమంగా కొందరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై సుమారు 8 కేజీల గంజాయిని తరలిస్తుండగా పాల్వంచ సంజయ్ నగర్ వద్ద పోలీసుల వాహనాల తనిఖీల్లోని పట్టుబట్టడం జరిగింది. హైదరాబాద్కు చెందిన అభిషేక్ చంద్రశేఖర్లు పాల్వంచ పట్టణం పోలీసులు అదుపులోని తీసుకొని వారి వద్ద నుండి సుమారు 80 వేల రూపాయల గల 8 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేయటం జరిగింది. ఆపై ఇరువురుపై కేసు నమోదు చేసి దర్యాప్తును కొనసాగిస్తున్నారు

# గొంతు కోసి భార్యను చంపిన భర్త

కామారెడ్డి, మార్చి 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఒక భర్త తన భార్యను కత్తితో గొంతు కోసి హత్య చేసి అనంతరం తాను అదే కత్తితో పొడుచుకుని ఆత్మహత్యయత్నం చేశాడు. సంఘటన కామారెడ్డి జిల్లా కేంద్రంలో శనివారం మధ్యాహ్నం జరిగింది ఆర్.బి నగర్కు చెందిన నర్సింహులు మహేశ్వరి దంపతులకు విషయంలో గొడవ జరిగేది ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం సైతం డబ్బుల విషయంలో గొడవ జరగా నర్సింలు కత్తితో భార్య గొంతు కోశాడు అనంతరం తాను పరుచుకున్నాడు బాగా మహేశ్వరి ప్రాణాలు కోల్పోగా నర్సింలు ప్రభుత్వాసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా సదాశివపేటలోని జానకి రఘునాథ స్వామి గుండంబావియందు గల శివలింగానికి లింగోద్భవ కాలంలో లఘున్యాస పూర్వక రుద్రాభిషేకం భజన కార్యక్రమం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట మార్చి 01) శ్రీ నరసింహారావు కులకర్ణి వారి ఆధ్వర్యంలో జరిగినది ఇందులో భాగంగా భక్తులు ఈ మనోహర్ రామ్ రెడ్డి రాజశేఖర్ శశి రాజు రామశర్మ శివకుమార్ భక్తులు అధిక సంఖ్యలో వచ్చి కార్యక్రమాన్ని బ్రహ్మాండంగా విజయపరిచినారు

# ఎంపియుపిఎస్ పాఠశాలలో వార్షికోత్సవం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 1. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల బొల్లెపల్లి పాఠశాలలో వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వాసి బుర్ర వేణు తండ్రి, బుర్ర రామచంద్రయ్య మాజీ పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ గా వ్యవహరించినందున వారి జ్ఞాపకార్థం, పాఠశాలకు 10,000/-విలువ గల డ్రమ్స్, అన్ని రకాల ఆటలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆనంద్, ఏ ఏ పీ ఎస్. చైర్ పర్సన్ రేణుక, సెక్రటరీ, గ్రామ పెద్దలు చిట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ అర్రేమ్ వీరస్వామి, బట్టు సారయ్య, టి.ఆర్.టి.యు. మండల అధ్యక్షుడు రవిచంద్ర, సి ఆర్ పి. నరేష్, చింత బాలయ్య, యాకాంతం, ఉపాధ్యాయులు కుమారస్వామి, మధుకర్ రెడ్డి, రాంచంద్రయ్య, నెహ్రూ, విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## సీఎం ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



గంగాధర మార్చి 1 (తెలంగాణ పత్రిక) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చొప్పదండిలో నియోజకవర్గంలోని పెండింగ్ ప్రాజెక్టును పూర్తి చేయడానికి నిధుల కేటాయించాలని ఎమ్మెల్యే ముఖ్యమంత్రిని కోరగా పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయిస్తామని, చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్టు ఎమ్మెల్యే తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి సహకారం అందజేస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే సత్యం కృతజ్ఞతలు తెలిపారు.

## బీసీ సాధికారత సంఘం సమన్వయ కమిటీ సమావేశం విజయవంతం చేయండి పొలాస నరేందర్



వేములవాడ టౌన్. తెలంగాణ పత్రిక. మార్చ్ 1.వేములవాడ మున్నూరు కాపు సత్రంలో బీసీ సంఘం అధ్యక్షుడు సమావేశమై మార్చి 2 ఆదివారం జరిగే బిసి సాధికారత సంఘం సమన్వయ కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికార సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ కోరారు. ఈ సందర్భంగా వారు శనివారం డిజిటల్ ప్రకటనను విడుదల చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బిసి సాధికారత సంఘం సమన్వయ కమిటీ సమావేశం వేములవాడ పట్టణంలోని ఉత్తర తెలంగాణ జిల్లాల కు చెందిన కార్యాలయంలో ఆదివారం ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహించబడనని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కొండా దేవయ్య హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో పలు ఎజెండా అంశాలపై చర్చలు జరుగుతాయని రాజన్న సిరిసిల్ల జిల్లా లోని జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## పి ఈ టి ఆంజనేయులు అరెస్టు చేసి రిమాండ్ పంపించిన ఉప్పల్ పోలీసులు,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 1( తెలంగాణ పత్రిక) శనివారం ఉప్పల్ పోలీస్ లు 22 ఫిబ్రవరి 2025 నాడు సాగర్ గ్రామర్ హై స్కూల్ బిల్డింగ్ పై నుండి దూకి మరణించిన స్కూలు విద్యార్థి ముంగా సంగారెడ్డి ఎనిమిదో తరగతి (విద్యార్థి) కేసులో ప్రధాన నిందితుడైన స్కూలు పి ఈ టి ఎడమ అంజయ్య అలియాస్ ఆంజనేయులు ను ఉప్పల్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగినది

## స్కంద టీ కేఫ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 1, ( తెలంగాణ పత్రిక )ఉప్పల్ ఆసియన్ థియేటర్ దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన స్కంద టీ కేఫ్ ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా రథోత్సవం

రాయికల్ మార్చి 1 (తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి): రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం లో గత మూడు రోజులు మహాశివరాత్రి వేడుకలు ముగిసాయి రథం ముందు ఉత్సవ విగ్రహాల నుంచి పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు పురోహితులు అంగడి భువనేశ్వర్, అంగడి పరమేశ్వర్, గురులింగ మఠం వినయ్ కుమార్, గురు లింగమఠం విక్రమ్, లు వేదమంత్రాలు చదువగా మంగళ వాయిద్యాలు, డప్పు చప్పులతో చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన భక్తులు ఓం నమశ్శివాయ అని స్మరిస్తూ రథాన్ని లాగుతూ రథోత్సవం గ్రామంలోని పురవీధుల గుండా గ్రామస్తులకు దర్శనమిచ్చి శ్రీ రాజరాజేశ్వర ఆలయానికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ లైశెట్టి శేఖర్,తాజా మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ మోర విజయలక్ష్మి వెంకటేష్, మాజీ ఎంపీటీసీ బాలే చంద్రశేఖర్, ఫాక్స్ చైర్మన్ రాజలింగం, జగిత్యాల రూరల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ చిట్యాల భూమయ్య, హనుమాన్ భజన మండలి భక్తులు, అన్నదాన కమిటీ సభ్యులు గ్రామస్తులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# విద్యార్థులలో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు 'స్ఫూర్తి' కార్యక్రమం.

### జిల్లాలోని 9 మండలాల్లోని 106 ప్రభుత్వ పాఠశాలల్లో నేడు స్ఫూర్తి కార్యక్రమం నిర్వహణ-4 విడతల్లో మొత్తం 180 ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ సంక్షేమ శాఖల వసతి గృహాలలో స్ఫూర్తి కార్యక్రమం పూర్తి.





వరంగల్, జిల్లా మార్చి, 01 (తెలంగాణ పత్రిక) జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆలోచన మేరకు విద్యార్థులలో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు వినూత్నంగా 'స్ఫూర్తి" కార్యక్రమాన్ని జిల్లాలో చేపట్టడం జరిగింది.అందులో భాగంగా ప్రభుత్వ ఆదేశాలు, కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచనల మేరకు 4వ విడత స్ఫూర్తి కార్యక్రమాలను శనివారం సాయంత్రం జిల్లాలోని 9 మండలాలైన చెన్నరావుపేట, దుగ్గొండి, గీసుకొండ, నల్లబెల్లి, నర్సంపేట, నెక్కొండ, పర్వతగిరి, సంగె%శీ%, వర్ధన్నపేట మండలాలలోని 106 ప్రభుత్వ పాఠశాలలు, వివిధ ప్రభుత్వ సంక్షేమ శాఖల వసతి గృహాల్లో 6 నుండి 12 తరగతుల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఆయా పాఠశాలల్లో జిల్లా స్థాయి అధికారి పర్యవేక్షణలో, అపార అనుభవం కలిగిన విశ్రాంత ఉపాధ్యాయులు, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు నిష్ణాంతులు, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలిసి నిర్వహించడం జరిగింది.జిల్లాలోని ఉపాధ్యాయులు, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు నిష్ణాంతులు, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలిసి స్ఫూర్తి కార్యక్రమాలు నిర్వహించారు. దీనితో 4 విడతల్లో జిల్లాలో గల మొత్తం (180) ప్రభుత్వ పాఠశాలలు, వివిధ ప్రభుత్వ సంక్షేమ శాఖల వసతి గృహాల విద్యార్థులకు జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించడం జరిగింది.యూనిసెఫ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ విద్యార్థుల అభివృద్ధికి జారీచేసిన అంశాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు జిల్లా కలెక్టర్ సత్య శారద ప్రత్యేక శ్రద్ధ వహించి రూపొందించిన స్ఫూర్తి కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో స్వీయ అవగాహన సానుభూతి నైపుణ్యాలు, సమస్య పరిష్కార నైపుణ్యాలు నిర్ణయం తీసుకునే నైపుణ్యాలు, ప్రభావంతమైన కమ్యూనికేషన్, భావోద్వేగ సమతుల్యత నైపుణ్యాలు, ఒత్తిడిని జయించే నైపుణ్యం విద్యార్థులలో కల్పిస్తూ జీవన నైపుణ్యాలపై. 106 పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహించడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రత్యేక శ్రద్ధ చొరవ వహించి స్ఫూర్తి కార్యక్రమాన్ని వరంగల్ జిల్లాలో ఫిబ్రవరి 8వ తేదీన జిల్లాలో శ్రీకారం చుట్టి, మొదటి విడతలో వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని 14 ప్రభుత్వ ఫిబ్రవరి 15వ తేదీన రాయపర్తి మండలంలోని 15 ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల బాల బాలికలకు, మూడవ విడతలో ఫిబ్రవరి 23వ తేదీన వరంగల్, ఖిలా వరంగల్ మండలాల్లోని 45 ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల బాల బాలికలకు స్ఫూర్తి కార్యక్రమం ద్వారా జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థులకు అనుభవం కలిగిన రిటైర్డ్ ఉపాధ్యాయులు జిల్లా అధికారుల సమన్వయంతో విద్యార్థులకు ఉద్వేగాలను ఎదుర్కొనే నైపుణ్యాలపై వివరించి వారిలో ఆత్మస్థైర్యం కల్పించారు. ఈ కార్యక్రమాలలో డిఆర్డీఓ కౌసల్యాదేవి, జిల్లా, మండల స్థాయి అధికారులు మండల ప్రత్యేక అధికారులు, 106 ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల ప్రిన్సిపాల్లు, రిటైర్డ్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### అలరించిన ఎస్ ఆర్ డీజీ

## స్కూల్ విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన



పినపాక,,మార్చ్ 1(తెలంగాణ పత్రిక)బీస్థానిక రామ్ నగర్ లోని ఎస్ ఆర్ డీజీ పాఠశాలలో శనివారం వైజ్ఞానిక ప్రదర్శన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులచే తయారు చేయబడిన వివిధ రకాల ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. జాతీయ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులచే తయారు చేయబడిన ప్రదర్శనలో భూకంపాలను కొలిచే రిక్టర్ స్కేల్, చంద్రయాన్, వివిధ రకాలైన వైజ్ఞానిక ప్రదర్శన చూడముచ్చటగా ఉన్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్ ఆర్ కొత్తగూడెం జోనల్ ఇంచార్జ్ వై.సతీష్ మాట్లాడుతూ కొత్త కొత్త ఆలోచనలకు కొత్త కొత్త ఆవిష్కరణలకు మన ఎస్ ఆర్ నాంది భూతం కావాలని, విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న సృజనాత్మకత శక్తిని అభివృద్ధి పరచడంలో ఎస్ ఆర్ ఎప్పుడూ ముందుంటుందని కొనియాడారు. చిన్నారులచే పూలు,పండ్లు జంతువులు, కూరగాయలుగా వివిధ వేషధారణలతో అందరిని అబ్బురపరిచారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులచే సమకూర్చబడిన పండ్లు కూరగాయలను సత్యసాయి సంఘ సేవ ట్రస్ట్ లో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ తిరుమల్ రెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ అధ్యక్షులుగా "డాక్టర్.కే అశోక్ కుమార్"

### ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,/ ఉప్పల్ మార్చి 1( తెలంగాణ పత్రిక )"వైద్యో నారాయణ హరి" అని పెద్దలు చెప్పినట్లు ఎంతోమంది పేద,మధ్య తరగతి ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తూ.. ప్రజల అశేష ప్రేమాభిమానాలు పొందుతున్న ప్రముఖ జనరల్ కేర్,క్రిటికల్ కేర్ వైద్యులు,అపెక్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె అశోక్ కుమార్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ శాఖ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎస్వీఎం హొటల్లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ బ్రాంచ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకరణ కార్యక్రమం కిమ్స్,సన్ షైన్ హాస్పిటల్ సహకారంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా డాక్టర్ శ్రీధర్ కస్తూరి, డాక్టర్ విజయ్ కుమార్ రెడ్డి,ముఖ్య అతిథులుగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ద్వారకానాథ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వి అశోక్,రాష్ట్ర కోశాధికారి డాక్టర్ టి దయాల్ సింగ్, ఐఎంఏ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ డి శ్రీనివాస్ పాల్గొని ఉప్పల్ బ్రాంచ్ నూతన కార్యవర్గ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ అధ్యక్షుడిగా డాక్టర్ కే అశోక్ కుమార్,సెక్రటరీగా డాక్టర్ వి శ్రీనివాస్,ట్రెజరర్ డాక్టర్ బి సౌజన్య రెడ్డి,ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఆర్ సి రెడ్డి,డాక్టర్ ఎం వి ప్రసాద్,జాయింట్ సెక్రెటరీగా డాక్టర్ రమేష్,డాక్టర్ వి కార్తీక్ రావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా డాక్టర్ బి వెంకట్రావు,డాక్టర్ కే వెంకట్ నాగేందర్ రెడ్డి, డాక్టర్ ఆర్ శ్రీనివాస్, డాక్టర్ పి అశోక్ కుమార్,డాక్టర్ జె మణి రెడ్డి, డాక్టర్ బి వెంకటేశ్వర్లు, మహిళా రిప్రెసెంటివ్స్ గా డాక్టర్ మాధవి,డాక్టర్ డి ఆశాకుమారి, డాక్టర్ వైశాలి,డాక్టర్ నస్రీన్ ఫాతిమా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ అధ్యక్షుడు డాక్టర్ కే అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజల చేత దేవతలుగా పోల్చబడుతూ అపార గౌరవాన్ని అందుకుంటున్న డాక్టర్లు నేడు తమ వృత్తిలో అనేక సమస్యలను, సవాళ్లను ఎదుర్కొంటున్నారని, ఒకవైపు ప్రజల ప్రాణాలను రక్షిస్తూ.. మరోవైపు అనేక సమస్యలతో వైద్యులు చితికి పోతున్నారని,అలాంటి వారికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అండగా ఉంటుందని,వైద్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరిస్తూ, మరోవైపు యువ వైద్యులకు ఉత్తమమైన నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ,చిన్న,పెద్ద తేడా లేకుండా వైద్యులందరి సమస్యలను సమిష్టిగా పరిష్కరించుకుంటూ అభివృద్ధి పథంలో నడిపించేందుకు,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ శాఖ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తానని,"మానవసేవే మాధవ సేవ"గా ప్రతి ఒక్కరూ సేవా భావంతో పనిచేయాలని డాక్టర్ కే అశోక్ కుమార్ అన్నారు.




## పొదెం వీరయ్యకు ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రివర్గంలోకి తీసుకోవాలి గద్దల రమేష్ పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు

కొత్తగూడెం ఆర్ సి మార్చి 1 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతమైన, భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య కు ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి వర్గంలోకి తీసుకోవాలని పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్ ప్రభుత్వాన్ని కోరినారు ఈమేరకు శనివారం గద్దల రమేష్ మాట్లాడుతూ ఎన్నో అవమానాలకు అవహేళనలకు ఎన్నో కష్టాలకు అధికార బీఆర్ఎస్ పార్టీ గురిచేసిన అన్నిటిని భరిస్తూ ఎన్నో ఆశలు చూపిన 50 కోట్లు ఇచ్చి మంత్రిగా చేస్తామని అని చెప్పిన పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా నిలిచిన నాయకుడు వీరయ్య అని అన్నారు అటువంటి నాయకుడిని ప్రభుత్వం గుర్తించి పార్టీలో సముచిత స్థానాన్ని కల్పించాలని అన్నారు , కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన ఆదివాసి ముద్దుబిడ్డ పొదెం వీరయ్యఅని, భద్రాద్రి జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాలోని కాంగ్రెస్ నాయకులకు అండగా నిలిచిన ఘనత వీరయ్య ది మాత్రమే అన్నారు ఎన్నో ఇబ్బందులు పడిన నిజాయితీ విడవని నిక్కర్సైన కాంగ్రెస్ నాయకుడు అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి పొదెం వీరయ్యకు ఎమ్మెల్సీ మంత్రివర్గంలో చోటు కల్పించాలని గద్దల రమేష్ కోరినారు



## విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి మంచి పేరు తీసుకురావాలి: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 1 ( తెలంగాణ పత్రిక ) విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి తల్లిదండ్రుల కు మంచి పేరు తీసుకురావాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం డాక్టర్ ఏ.ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని అనుపురం వద్ద గౌతమ్ మోడల్ స్కూల్ లో జరిగిన సైన్స్ ఫేర్ లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను ఆయన సందర్శించారు. ఇలాంటి సైన్స్ ఫేర్ ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థుల ప్రతిభ కనబరిచిన వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, మాజీ టిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి మాజీ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి గౌతమ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శేషు కుమారి,స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప గడ్డ బొమ్మల బస్తిలో విస్తృతంగా పర్యటించిన బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 1 ( తెలంగాణ పత్రిక )చిల్కానగర్ డివిజన్లోని బీరప్ప గడ్డ బొమ్మల బస్తీలో విస్తృతంగా పర్యటించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పర్యటనలో భాగంగా బస్తివాసులు బస్తీలోనీ శివరాజ్ లైన్ సిసి రోడ్డు వేయాల్సిందిగా కోరడం జరిగింది, బస్తీలోనీ అమ్మవారి ఆలయాన్ని కూడా పునర్నిర్మానం చేయాల్సిందిగా కోరిన వెంటనే ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ వెంటనే నూతన సీసీ రోడ్డుకు సీవరేజ్ పైప్ లైన్ కొరకు నూతన ప్రతిపాదనలు పంపించి కార్పొరేటర్ ఎమ్మెల్యే ద్వారా సాంక్షన్ చేపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది అనంతరం ఎలక్షన్ లలో ఇచ్చిన మాట ప్రకారంగా కొత్త నల్ల పోచమ్మ గుడికి కావలసిన మెటీరియల్ అంతా పంపుతానని వీలైనంత తొందరలో కొత్త ఆలయాన్ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ సహకారంతో నిర్మించుకుందామని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో జగన్ సురేష్,జంగయ్య,కృష్ణరవి,సత్యమ్మ ,నరసమ్మ,కలమ్మ,ఎల్లమ్మ, ఇజ్జమ్మ, చంద్రకళ, పల్లవి, బస్తివాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమ్మెకు సిద్ధం అవుతున్న హమాలి కార్మికులు



హుజూర్ నగర్ నియోజక వర్గ ఇన్చార్జి, మార్చి 01(తెలంగాణ పత్రిక)హమాలి కార్మికులు గతంలో ఉన్న వేతనం పై నెలకి 2550-00 కంటే ఎక్కువ పెంచాలని అంతకు తగ్గితే సమ్మె చేయాలని రైస్ మిల్లు కార్మికులు ఐక్య కార్యాచరణ నిర్ణయం తీసుకుంటానికి సమాయత్తం అవుతున్నారనీ టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి విలేఖరులకు తెలిపినారు. హుజూర్ నగర్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనలో జరిగిన చర్చల్లో ఉన్న వేతనంపై నెలకి 2000/బిరూ,లు మిల్లర్లు పెంచుతామని అనడంతో కార్మికులు 3500/-రూ,లకు మరియు అల్వెన్స్ పెంచాలని కోరగా చర్చలు మరోసారి వాయిదా పడినట్లు రోషపతి తెలిపినారు. జరిగిన చర్చల్లో మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు పోలిశెట్టి లక్ష్మీ నరసింహారావు కుక్కడపు రాంమోహన్ రావు, గెల్లి అప్పారావు, వెంకటనారాయణ, డి వెంకటేశ్వర్లు, కోటెశరావు, నాలుగు కార్మిక సంఘాలు నాయకులు టి ఎన్ టి యు సి యూనియన్ అధ్యక్షులు గుండెబోయిన వెంకన్న యాదవ్, ప్రధాన కార్యదర్శి కంకణాల రామయ్య ,శ్రీను, కోటయ్య తదితరులుపాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలను మరువలేనివి

హుజూర్నగర్ రూరల్, మార్చి 01(తెలంగాణ పత్రిక ):గ్రామ శాఖ అధ్యక్షులు పేరుపంగు అశోక్ కుమార్ ఆధ్వర్యం లో సూర్యాపేట జిల్లా హుజుర్నగర్ మండలం వేపలసింగారం గ్రామం లో (మాదిగ పోరాట సమితి) అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకొని వారి అత్మలకు శాంతి కలగాలని కోరుకుంటూ భారీ ర్యాలీ నిర్వహించి.. మాదిగ అమరవీరులకు నివాళి అర్పించారుమండల కమిటీ సభ్యులు మరియు గ్రామ శాఖ కార్యవర్గ సభ్యులు మరియు మాజీ ఎమ్మార్పీఎస్ పెద్దలు పాల్గొనడం జరిగింది



## జై రత్న రెస్టారెంట్ ను ప్రారంభోత్సవం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 1( తెలంగాణ పత్రిక ) మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ కృష్ణనగర్ మెయిన్ రోడ్డులో ముఖ్య అతిథిలుగా హాజరై జై రత్న రెస్టారెంట్ ను ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డి. రెస్టారెంట్ యజమానులు వారికి శాలువాతో సత్కరించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే యజమాని ఎండీ ఖాదర్, పి.శ్రీనివాస రావు కు మంచి లాభాలతో వ్యాపారం సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాదం చారి, మల్లేష్ గౌడ్, కృష్ణ, కోటి రెడ్డి, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ కు చేరిన ఇంటర్ ప్రశ్నాపత్రాలు

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మార్చి:-1ఈనెల ఐదు నుండి జరుగునున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు శనివారం నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ కు చేరాయి.కట్టుదిట్టమైన భద్రతతో ప్రశ్న పత్రాలు చేరాయని,వాటిని స్వాధీనం చేసుకొని స్ట్రాంగ్ రూములలో భద్రపరుస్తామని సిఐస్ వెంకటరమణ తెలిపారు.ఈ కార్యక్రమంలో రూట్ ఆఫీసర్ డి వో శ్రీనివాస్ రెడ్డి, ల్యాబ్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య, కానిస్టేబుల్ గుంజ వెంటేశ్వర్లు పాల్గొన్నారు.

# మార్చి 1న మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

### - వర్గీకరణ ఉద్యమం లో అసువులు బాసిన అమరులరా.. అందుకోండి మా ఉద్యమజోహార్లు...

కొల్చారం/తెలంగాణ పత్రిక/ఎస్సీ రిజర్వేషన్ల సాధనకై 30 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమ పోరాటంలో అనేకమంది అమరులు పరోక్షంగా ప్రత్యక్షంగా నేలకొరికారు వారిని స్మరించుకోవడానికి మార్చి 1వ,తేదీన మాదిగ అమరవీరుల దినోత్సవం గా వాళ్ల రక్తపు అక్షరాలతో క్కించబడినది అని, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ అన్నారు, శనివారం రోజు కొల్చారం మండలం సంగాయిపేట లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో, మాదిగ అమరవీరుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ దండోరా ఉద్యమ సీనియర్ నాయకులు పుర్ర ప్రభాకర్ మాదిగ గారు మాట్లాడుతూ, 1994 సంవత్సరంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం ప్రారంభమై రెండు నెలలకి అంటే 1996 లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఉన్న సమయంలో ఎస్సీ ఏ బి సి డి ఫలాలు పొందినప్పటికీ దురదృష్టవంతు 1997 లోని వర్గీకరణ చట్టబద్ధత చెల్లదని హై కోర్ట్ కొట్టేసింది, 1998వ, సంవత్సరంలో కృష్ణ మాదిగ గారు ఆమరణ దీక్షకు కోరుకున్నారు, 12వ రోజు చేరువులలో ఉండగా, మందకృష్ణ అన్న, ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తుంది అని డాక్టర్లు చెప్పడంతో, కలెక్టరేట్ ముట్టడిలో భాగంగా కొంతమంది కిరోసిన్ పోసుకొని అమరులు అయ్యారు మందకృష్ణ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షను ప్రభుత్వం పోలీసులు, భగ్నం చేసి హాస్పటల్ కు తరలించడం జరిగింది. 1999వ సంవత్సరంలో వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తూ చేసిన సంఘటనలో మన వాళ్లకు అవకాశాలు వెతుక్కుంటూ వచ్చాయి, కానీ సంతోషం మున్నాళ్లు ముచ్చటగానే మిగిలిపోయింది.2000 సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఎస్సీ వర్గీకరణ వల్ల 22 వేల ఉద్యోగాలు మాదిలకు, ఎస్సీ ఉప కులాలకు దక్కాయి. మాదిగల ఎదుగుదలను ఓర్వలేని కొద్ది మంది స్వార్థపరులు సాంకేతిక కారణాల సాకు చూపి, సుప్రీంకోర్టును ఆశ్రయించారు. "ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకే లేదు, పార్లమెంటు ద్వారా వర్గీకరణ చేసుకోండి"అని సూచన ఇస్తూ 2004 నవంబర్ లో సుప్రీంకోర్టు వర్గీకరణ ఆర్డినెట్స్ ను రద్దు చేసింది. వర్గీకరణ రద్దయిన తర్వాత దండోరా ఉద్యమం ఒత్తిడి వల్ల రాష్ట్ర ప్రభుత్వం "వర్గీకరణ చేస్తామని"మాట ఇచ్చి 2004 డిసెంబర్ లో అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. 2004 నుండి 2009 వరకు ఎస్సీ వర్గీకరణ చేస్తామని ఆమె ఇచ్చి, చివరి పార్లమెంటు సమావేశాల వరకు కూడా వర్గీకరణ చేయలేదు కాంగ్రెస్ పార్టీ. తరువాత ఫిబ్రవరి 28న హైదరాబాదులో శ్రీమతి సోనియాగాంధీ ఎన్నికల సభకు పాల్గొనడానికి వస్తుందని ముందస్తు సమాచారం తెలియడంతో మందకృష్ణ అన్న, సోనియా గాంధీ గారిని అడ్డుకోవాలని పిలుపు ఇనివ్వడం జరిగింది, సోనియా బేగంపేట ఎయిర్పోర్ట్ మొదలుకొని పెరేడు గ్రౌండ్ సభకు వచ్చారు. సభను తద్వారా తమ నిరసన తెలపడానికి వెళ్లిన మాదిగ ఉద్యమకారులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేశారు. అయినా మాదిగ మహిళలు లోపలికి వెళ్లి దండోరా జెండాలు ఎత్తి సోనియాగాంధీ సభలో నిరసన తెలిపారు. అప్పటికే సురేంద్ర మాదిగ పోలీస్ నిఘలో ఉన్నాడు. ప్రపంచానికి ఈ నిరసన సరిపోదు. మరింత శక్తివంతమైన నిరసన జరపాలి అనుకున్నాడు. పోలీస్ నిరసనను చేదించి బయటకు వచ్చాడు.అడుగడుగున ఉద్యమ నాయకత్వాన్ని పోలీసులు అరెస్టు చేస్తుంటే ఆవేదనకు లోనయిన హైదరాబాద్ జిల్లా యువసేన అధ్యక్షుడు పొన్నాల సురేందర్ మాదిగ తన బృందంతో గాంధీభవన్ పై దాడిచేసి పెట్రోల్ పోసి నిప్పు అంటించారు. ఆ క్రమంలో సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకోవడం వల్ల సురేందర్ మాదిగ దామోదర్ మాదిగ మహేష్ మాదిగ గార్లతో పాటు సెక్యూరిటీ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం కు కూడా మంటలు అంటుకున్నాయి. 90% కాలిన గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ.. మార్చి 1న. పొన్నాల సురేందర్ మాదిగ కన్ను మూసారు. తర్వాత కొద్ది రోజులకు దామోదర్ మహేష్ అన్నలు కూడా చనిపోయారు. సురేందర్ మాదిగ చనిపోయినమార్చి 1వ తేదీనే మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవం గా ఆరోజు నుండి మన జాతి నిర్వహిస్తుంది కాలిన గాయాలతో బెడ్ పై ఉండి ఒళ్లంతా మండుతున్నప్పుడు కూడా సురేంద్ర మాదిగ మంద కృష్ణ మాదిగ గారికి చెప్పిన మాటలు "అన్నా.. నేను 90% కాలిపోయాను ఇక నేను బతకనని నాకు తెలుస్తుంది. మీరు నేను చనిపోతున్నందుకు బాధపడకండి వర్గీకరణ సాధించండి"అని చెప్పారు.2024 ఆగస్టు 1వ, తేదీన సుప్రీంకోర్టు దుర్మాసనం ఎస్సీ వర్గీకరణ న్యాయమైందని తీర్పు ఇవ్వడం జరిగింది అందుకు మరొకసారి సుప్రీంకోర్టు ధర్మాసనానికి జాతి పక్షాన అభినందనలు తెలుపుతున్నాం, సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన, అతి తొందరలోనే నిండు అసెంబ్లీలో గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, వర్గీకరణ దేశంలో ఏ రాష్ట్రం చేయకముందే చేస్తా అని నిండు అసెంబ్లీలో ప్రకటించి, వర్గీకరణను ఏ బి సి లుగా చేశారు, అందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నాం, కానీ అందులో, లోపాలు ఉన్నాయి కాబట్టి, మరోసారి అధ్యయనం చేయడానికి, ముందుకు



పొడిగించింది ప్రభుత్వం, ఈసారి వచ్చే నివేదికలో తప్పులు లేకుండా అందరికీ న్యాయం జరిగే విధంగా, చూసి వర్గీకరణకు చట్టం తీసుకురావాలని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు ప్రస్తుత ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు గడుస్తున్న మంత్రివర్గంలో మాదిగలకు స్థానం లేకపోవడం బాధాకరమైన విషయం. ఏ పార్టీ అధికారంలో ఉన్నా కూడా మాదిగలకు పూర్తిస్థాయిలో దక్కాల్సిన రాజకీయ స్థానం, మరియు రిజర్వేషన్ శాతాలు దక్కలేదు. జనాభా దామాషా ప్రకారం కానీ ఎస్సీ రిజర్వుడు పార్లమెంట్ టికెట్ల లో కానీ కాంగ్రెస్ పార్టీ మాదిగలకు అన్యాయం చేసిందని స్పష్టంగా కనిపిస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగల అభివృద్ధిపై చిత్తశుద్ధి చాటుకోవాలనుకుంటే మాదిగలకు మంత్రివర్గ విస్తరణలో రెండు స్థానాలు కేటాయించాలి అవసరమైతే విద్యాశాఖ మంత్రి పదవిని, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి పదవిని మాదిగలకు కేటాయించాలని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం .మాదిగలకు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా అత్యధిక నిధులు కేటాయించాలి . అదేవిధంగా మాదిగ విద్యార్థుల కోసం విదేశీ విద్య ద్వారా అధిక నిధులు ఇవ్వాలి. అని తెలిపారు మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతున్నామన్నారు ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్రోళ్ల సంజీవయ్య మాదిగ, ఎంఎస్ఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు పుర్ర మహేష్ మాదిగ, యువ నాయకులు,పుర్ర అనోక్ మాదిగ, చిన్నిగారి శ్రీనివాస్ మాదిగ, ప్రతాప్ మాదిగ, జాను మాదిగ, గిరి, నందు, టింకుల్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు,

## సదరం కార్డు కోసం యుడిఐడి పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

### - వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ వెల్లడి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 01 (తెలంగాణ పత్రిక): ప్రత్యేక అంగ వైకల్య గుర్తింపు (సదరం) కార్డు కొరకు యుడిఐడి పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ తెలిపారు. శనివారం సదరం క్యాంపులు, ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డులు, సోలార్ ప్లాంట్ల ఏర్పాటుపై జిల్లాలోని అధికారులతో సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సెర్ప్ సీఈఓ మాట్లాడుతూ... సదరం ధ్రువీకరణ పత్రాల కోసం యుడిఐడి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా దివ్యాంగులకు అవగాహన కల్పించాలన్నారు. గతంలో సదరం ధ్రువీకరణ పత్రం కోసం మీసేవ, విఎల్ఇ కేంద్రాలను ఆశ్రయించేవారని ఇప్పుడు వీటితోపాటు యుడిఐడి పోర్టల్ , స్వంత మొబైల్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్ మరియు స్లాట్లు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. క్యాంపుల వివరాలు కూడా సందేశం (మెసేజ్) ద్వారా తెలియజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ ప్రక్రియను మార్చి, 2025 మాసం నుండి అమల్లోకి తీసుకురావడం జరిగిందని, 21 రకాల వైకల్యం కలిగిన వారు యుడిఐడి ( యూనిక్ డిజాబ్లిటీ ఐడి ) కార్డును పొందవచ్చని ఆమె తెలిపారు. సదరం కార్డును కూడా పోస్టల్ ద్వారా అభ్యర్థులకు చేరవేయడం జరుగుతుందని ఆమె అన్నారు. గతంలో సదరం ధ్రువీకరణ పత్రం కలిగి ఉన్నవారు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, వారికి ప్రస్తుతం ప్రభుత్వపరంగా అందుతున్న పథకాలు వర్తిస్తాయని ఆమె పేర్కొన్నారు. దివ్యాంగులు ఎలాంటి అపోహలకు గురికాకుండా వారికి అవగాహన



కల్పించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో సదరం క్యాంపులను నిర్వహించేందుకు 38 మెడికల్ బోర్డులను గుర్తించడం జరిగిందని ఆమె తెలిపారు. సదరం క్యాంప్ నిర్వహించే సందర్భాల్లో దివ్యాంగులకు అసౌకర్యం కలుగకుండా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డు నిమిత్తం రిజిస్ట్రేషన్ చేసుకునే విధానంపై మీసేవ నిర్వాహకులకు శిక్షణను ఇవ్వాలని సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో సోలార్ ప్లాంట్ లను ఏర్పాటు చేసుకునేందుకు గ్రామీణ మహిళా సంఘాలను ప్రోత్సహించాలని సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ తెలిపారు. ఆసక్తి ఉన్న వారి నుండి దరఖాస్తు స్వీకరించి స్థలాలను గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమ అగ్రవాల్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య , జిల్లా సంక్షేమ అధికారి శారద, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్, విద్యుత్ శాఖ ఎస్ఇ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

కొత్తగూడెం టౌన్ మార్చి 1 ( తెలంగాణ పత్రిక)పదవ తరగతి పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులకు ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం లో పదవ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..మార్చి 21నుండి ఏప్రిల్ 4వరకు ఉదయం 9గంటల 30నిమిషాల నుండి మధ్యాహ్నం 12గంటల 30నిమిషాల వరకు జరిగే పదవ తరగతి పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పరీక్ష కేంద్రాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 73 పరీక్షా కేంద్రాల్లో 12,282 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్షలను నిశపక్షపాతంగా నిర్వహించేందుకు 73 చీఫ్ సూపరిడెంట్స్, 5 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 7 రూట్ ఆఫీసర్స్, 73 డిపార్టుమెంటల్ ఆఫీసర్స్,26 సెంటర్ కస్టోడియన్స్, 73 సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ నుండి పరీక్ష కేంద్రాలకు ప్రశ్నాపత్రాల రవాణా,పరీక్ష అనంతరం సమాధానపత్రాల బండిల్స్‌ను పోస్టాఫీసులకు తరలింపు భద్రంగా జరిగేలా బందోబస్తు ఏర్పాటు చేయాలాని పోలీస్ అధికారులకు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు మరియు మరుగుదొడ్ల సమస్యలను రెండు రోజుల్లో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.పరీక్ష కేంద్రాల్లో పారిశుధ్య పనులను చేపట్టాలని,ఇందుకు మునిసిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారులు చర్యలు



తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేసి, మాల్ ప్రాక్టీసులను నిరోధించేందుకు సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్సు సర్వీసులు నడిపేలా ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు,తగిన మందులతో ఆశాలను, ఎ ఎన్ లను అందుబాటులో ఉంచాలని డిఎంహెచ్ఓ కు సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశం లో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, విద్యుత్ శాఖ అధికారి మహేందర్, పోలీస్ శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

కొత్తగూడెం టౌన్ మార్చి 1 ( తెలంగాణ పత్రిక) జిల్లా వ్యాప్తంగా భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి దాఖలు అయినా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పంచాయతీ, నీటిపారుదల మరియు రెవెన్యూ శాఖ ల అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం కొరకు సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొబైల్ యాప్ ద్వారా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్షేత్ర స్థాయి పరిశీలన ప్రక్రియ నిర్వహించాలని, నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. నీటిపారుదల శాఖ అధికారులు ఆయా శాఖల సిబ్బంది కి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూట్ నీకోసం ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించాలన్నారు. నీటిపారుదల శాఖ పరిధిలో తనిఖీ ల సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నీటి వనరులు బఫర్ జోన్ , ఎఫ్ టి ఏ లలో ఉండవద్దన్నారు. లేఅవుట్ క్రమబద్ధీకరణ సమయంలో నిబంధనలు తప్పనిసరి పాటించాలని, అప్రోచ్




రోడ్, ప్లాట్ల మధ్య రోడ్లు సరిగా ఉండేలా పరిశీలన చేయాలన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు ముందుగా పెండింగ్ దరఖాస్తుల లొకేషన్ ను గుర్తించాలన్నారు. అధికారులు అందరూ సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యటించి రెండు వారాల్లో పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేసేలా పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ను ఆదేశించారు. జిల్లాలోని వివిధ గ్రామాల్లో తక్కువ సంఖ్యలో ఉన్న దరఖాస్తులను రెండు రోజుల్లో పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆర్డీవోలు మధు, దామోదర్ రావు ను ఆదేశించారు.

## అనారోగ్యంతో మలిగిరెడ్డి పద్మమ్మ అకాల మరణం

### ఆమె భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మార్చి :-1నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధి రామాపురం లో మలిగిరెడ్డి పద్మమ్మ 75 సంవత్సరాలు వారు ఈ రోజు అనారోగ్యంతో అకాల మరణం చెందటంతో వారి నివాసంలో మల్గిరెడ్డి పద్మమ్మ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులు కుమారుడు మలిగిరెడ్డి సైదిరెడ్డి ని పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి. ఈ కార్యక్రమంలో రామాపురం మాజీ సర్పంచ్ చింతమల్ల సైదులు , మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, సహకార సంఘం డైరెక్టర్ దేవలపల్లి శంకరాచారి, కాంగ్రెస్ పార్టీఎస్టి సెల్ అధ్యక్షులు రామావత్ పాండు నాయక్, రామాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు పిల్లల మర్రి హరిబాబు మెండే జాను, మలిగిరెడ్డి రామచంద్రారెడ్డి,



మామిడి జానకి రాములు, మండల ఎస్సీ సెల్ నాయకులు సిద్ధపంగు రామకృష్ణ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో ఉరివేసుకొని రైతు మృతి




బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి 01)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన పబ్బల్ల కొమురయ్య తండ్రి పేరు భూమయ్య వయసు 55 సంవత్సరాలు కులం కురుమ అను అతడు మూడు నెలల క్రితం తన కులం సంఘంలో 30 వేల రూపాయలు తీసుకొని రెండు నెలలుగా అట్టి డబ్బులు కట్టడం లేదు. ఈరోజు కులం చిట్టి ఉన్నందున అట్టి డబ్బులు కట్టడానికి తన దగ్గర డబ్బులు లేనందున అవి ఎలా కట్టాలో అని బాధపడుతూ ఈరోజు తేదీ 01/03/ 2025 రోజున తన పొలం వద్ద ఉదయం ఆరు గంటలకు నైలాన్ తాడుతో కరెంటు పోల్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని కొడుకు పబ్బల శ్రీనివాస్,ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించామని బోయినిపల్లి ఎస్ ఐ పృథ్వీధర్ గౌడ్ తెలిపారు.

## మాదిగ అమరులకు ఘననివాళులు

హుజూర్ నగర్ నియోజక వర్గ ఇన్చార్జి,మార్చి 01(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు హుజూర్ నగర్ మండల అధ్యక్షుడు మెరీగ మట్టపల్లి మాదిగ అధ్యక్షతన మాదిగ అమరవీరులకు నివాళులు అర్పించినారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు గోపి మాదిగ హాజరై అమరుల వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఐదు నిమిషాలు మౌనం పాటించి అనంతరం మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమ పోరులో అసువులు బాసిన అమరవీరులు వారు ఉద్యమానికి అందించినటువంటి సేవను గుర్తు చేసుకున్నారు,వారి ప్రాణ త్యాగాల వల్ల ఆగస్టు ఒకటవ తారీఖున సుప్రీంకోర్టు తీర్పురావటం షమీ అత్తర్ ఏకసభ్య కమిషన్ రిపోర్ట్ ఇవ్వడం ఇచ్చిన రిపోర్టులో లోపాలు ఉండటం వలన ఫిబ్రవరి 10వ తారీఖున జరగవలసిన వర్గీకరణ వాయిదా వేసి మార్చి 10 తారీకు లోపాలు లేనటువంటి వర్గీకరణను ప్రవేశపెట్టాలని అప్పుడే ఎస్సీల్లో ఉండబడే అందరికీ సమన్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ బాలాజీ పవర్,ఎం జె ఎఫ్ హుజూర్ నగర్



నియోజకవర్గ అధ్యక్షుడు బయ్యారపు రవీంద్ర, సూర్యాపేట జిల్లా ఎంజెఎఫ్ సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్, హుజూర్ నగర్ మండలం ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి చడపంగు విజయ్ మాదిగ, గ్రామ శాఖ అధ్యక్షులు పేరుపంగు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తివేత

## - తాగునీటి అవసరాల కోసం 0.6 టీఎంసీల నీరు విడుదల - పాల్గొన్న సిడబ్ల్యుసి రెండు రాష్ట్రాల అధికారులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–(బాసర)–మార్చి 1:– నాందేడ్ మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాలో గోదావరి నదిపై నిర్మించిన బాబ్లీ ప్రాజెక్టు 14 గేట్లను అధికారులు శుక్రవారం ఎత్తేశారు. కేంద్రజలవనరుల సంఘం ఒప్పందం మేరకు జూలై 1వ తేదీన ఏటా తెరుస్తారు. 120 రోజుల పాటు ఈ గేట్లు తెరిచి ఉంటాయి. తిరిగి అక్టోబరు 29న మూసివేస్తారు. గేట్ల మహారాష్ట్ర బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తివేయడంతో తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్, నిర్మల్ జిల్లా బాసర మీదుగా నీరు రాష్ట్రంలోకి ప్రవేశించి దిగువన ఉన్న శ్రీరామ్?సాగర్ ప్రాజెక్టు వైపు ప్రవహిస్తుంది. గేట్లు ఎత్తడంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని బాసర తాసిల్దార్ పవన్ చంద్ర, ఎస్సై గణేష్, గోదావరి నది పరివాహక ప్రజలను అప్రమత్తంగా ఉండాలని, గోదావరి నదిలో చేపలు పట్టే జాలర్లకు నది పరివాహక ప్రాంతాల వారికి హెచ్చరికలు జారి చేశారు. కాగా 2013లో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ప్రతి ఏడాది జులై 1 నుంచి అక్టోబర్? 28 వరకు బాబ్లీ గేట్లు ఎత్తుతారు. అక్టోబర్?29 నుంచి జూన్?30 వరకు మూసి ఉంచుతారు. మధ్యలో మార్చి 1న మాత్రం తాగునీటి అవసరాల కోసం 0.6 టీఎంసీలను కిందకు వదిలారు. ఇప్పటికే గోదావరి నదిలో భారీ సంఖ్యలో వరద నీరు ఉండడంతో దిగువన పోచంపాడ్ ప్రాజెక్టులు అనుకున్న స్థాయిలో మీరు ఉన్నదని అధికారులు తెలిపారు. శుక్రవారం కేంద్ర జలవనరుల శాఖ అధికారులతో పాటు కే. వెంకటేశ్వర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ యూజీడి హైదరాబాద్





ఎం. చక్రపాణి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ ప్రశాంత్ కడెం డిప్యూటీ ఇంజనీర్ నాందేడ్ మహారాష్ట్ర రవి కొత్త, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు సచిన్, దేవ్ కాంబ్లె, జూనియర్ ఇంజనీర్ బాబ్లి ప్రాజెక్ట్ వినయ, సుశాంత్ రెడ్డి, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహిళా హత్య కేసులో నిందితుడు అరెస్ట్

**సీఐ మహేష్ గౌడ్ సదాశివపేట రూరల్:**





(తెలంగాణ పత్రికా ప్రతినిధి సదాశివపేట మార్చ్ 01)వివాహేతర సంబంధం ఓ మహిళను కిరాతకంగా హత్య చేసిన కేసులో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు సదాశివపేట సిఐ మహేష్ గౌడ్ తెలిపారు. సదాశివపేట పోలీస్ స్టేషన్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని నంది కంది గ్రామానికి చెందిన సారా చిన్న లక్ష్మి (40) అదే గ్రామానికి చెందిన చెలిమెడ భాస్కర్ ( 45)నేరస్తుడు మొదటి నుండి మద్యం తాగుతూ జలసాల కలవాటు పడి, సుమారు రెండు సంవత్సరాల క్రితం మృతురాలు చిన్న లక్ష్మీ తను మేకలు మేపుతూ నిరస్తుడు ఉండే ఇంటి వైపు వెళ్ళినప్పుడు మాట మాట కలిపి పరిచయం ఏర్పడి అప్పటి నుండి వారిద్దరూ కలిసి తాగుతూ, శారీరకంగా సంబంధం ఉన్నందున, ఇటీవల గత మూడు రోజుల క్రితం ఎంపీడీవో ఆఫీస్ పక్కన అర్ధరాత్రి కలుసుకొని శారీరకంగా కలవగారీరకంగా కలవగా, వారిద్దరి మధ్య మాట పెరిగి గొడవ రాగా నేరస్తుడు కోపంలో బండరాయితో తలపై బోధి,విచక్షణ రహితంగా కొట్టి, వివస్త్రను చేసి మెడకుతాడు లాంటి వస్తువు వేసి చంపి ఉంటాడని పోలీసుల తెలిపారు. సదాశివపేట సీఐ మహేష్ గౌడ్కే కెసు నమోదు చేసి నిందితుడి కోసం గాలించారు. నిందితుడు సంగారెడ్డి చౌరస్తా వద్ద పోలీసులను చూసి పారిపోతుండగా అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలిస్తున్నట్లు సిఐ మహేష్ గౌడ్ తెలిపారు. ఎస్సై పులి కృష్ణ గౌడ్, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# టేకులపల్లి మండలంలో మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన.

### ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్, నల్లగట్ల వెంకన్న మాదిగ,



కొత్తగూడెం ఆర్ సి మార్చి 1 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలోని. మాదిగల అమరవీరుల దినోత్సవని ఘనంగా నిర్వహించిన, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి, నాయకులు టేకులపల్లి మండల హెడ్ క్వార్టర్ నందు పోలే పొంగు లక్ష్మణ్ మాదిగ అధ్యక్షతన,అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగినది,ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ వెంకన్న మాదిగ,మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జనక ఇస్తారి మాదిగలు మాట్లాడుతూ, 19 94 నుండి 2025 వరకు మాదిగ ఉద్యమంలో ఎస్సీ వర్గీకరణ కోసం తమ అమూల్యమైన ప్రాణాలను ఇచ్చి న వారి త్యాగాలను,జాతి ఎప్పుడు మర్చిపోదని,వారి త్యాగాలు స్మరిస్తూ మాదిగ జాతి బిడ్డల భవిష్యత్తు కోసం వారిచ్చిన త్యాగాలు అమృత్వాన్ని జాతి ఎల్లప్పుడూ వారి స్మరిస్తూ వారి ఆశయ సాధనలో జాతి ముందుకు పోతుందని,మృతవీరులు ఎల్లప్పుడూ జాతి మదిలో చిరస్థాయిగా నిలిచిపోతారని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీల ఏ బి సి కాకుండా ఎస్సీల ఏ బి సి డి లుగా ఎస్సీ వర్గీకరణ ఎస్సీ 59 కులాలకు న్యాయం జరిగే విధంగా, కాంగ్రెస్ గవర్నమెంట్ నిర్ణయం తీసుకోవాలని దేశంలో తొలి దళిత ముఖ్యమంత్రి నాటి దామోదర సంజీవయ్య మాల నుండి నేటి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేమాల వరకు మాల సామాజిక వర్గానికి జాతీయ కాంగ్రెస్ పార్టీ ఉన్నత స్థాయిలో ఉంచి మాదిగలను చిన్నచూపు చూసిన కాంగ్రెస్ గవర్నమెంట్ మాదిగల కూడా కాంగ్రెస్లో ఉన్నత స్థానం కల్పించాలని,త్వరగా వర్గీకరణ తెలంగాణలో అమలు చేసి మాదిగ మాదిగ ఉప కులాలకు న్యాయం చేయాలని,వారు ఒక ప్రకటనలో తెలియజేసినారు,ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ళ వెంకన్న మాదిగ,కుక్కమూడి శంకర్ మాదిగ, పాటిబండ్ల ప్రసాద్ మాదిగ,బండారి శీను మాదిగ,చినుక శ్రీకాంత్ మాదిగ,గుగ్గిళ్ళ సావిత్రి మాదిగ, బోడ మంచ,ఇస్లావత్ చందా, ఇస్లావత్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు ఉద్యమ నమస్కారాలతో నల్లగట్ల వెంకన్న మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్.

# కుల గణన సర్వేపై కుతంత్రం బీసీ లను మోసం చేస్తున్న కాంగ్రెస్

## ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో కంచర్ల రవి గౌడ్ ద్వజం

సిరిసిల్ల, మార్చి 01,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని తెలంగాణ భవన్లో విలేకరుల సమావేశంలో కంచల రవి గౌడ్ మాట్లాడుతూ బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ బీసీలను ఎలక్షన్ల అప్పుడే గుర్తుకొస్తుందని అన్నారు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ కు కట్టుబడి ఉండాలని రవి గౌడ్ అన్నారు 2014లో కెసిఆర్ ప్రభుత్వం చేసిన సర్వేలో బీసీలు 52 శాతం ఉంటే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సర్వేలో 45 శాతం ఎలా చేస్తారని ఈ సందర్భంగా అన్నారు. బిసి కుల గణనపై బీసీ మూడు బిల్లులను తెలంగాణలో ప్రవేశపెట్టే వరకు తగ్గేదే లేదని స్పష్టం చేశారు స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచిన బీసీ హక్కులకు రాజ్యాంగ రక్షణ రాకపోవడం బాధాకరమని పేర్కొన్నారు బీసీలకు రాజ్యాంగ రక్షణ కల్పించి ఉంటే అభివృద్ధిలో ఇండియా అమెరికాను దాటిపోయేదని చెప్పారు దేశవ్యాప్తంగా జరిగే జనగణలు బీసీ కులగలను చేపట్టాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు బీసీలకు జరుగుతున్న అన్యాయాలు అక్రమాలకు గురించి వివరించారు ఇంతకాలం బిజీగా రిజర్వేషన్ లేక ఎంతోమంది విద్యార్థులు ప్రజలు నష్టపోయారని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని చెప్పారు బీసీ కులాలను ఐక్యంగా చేయడానికి ఎమ్మెల్సీ



కవిత ప్రయత్నం చేస్తున్న వివిధ సంఘాల నాయకులతో కలిసి ధన్యవాదాలు తెలియజేశారు..ఆనాటి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీలకు న్యాయం జరిగిందంటే కేసీఆర్ ప్రభుత్వంలో గుర్తు చేశారు బీసీలకు విద్య ఉపాధి రాజకీయం రంగంలో 46% రిజర్వేషన్లు వేరువేరుగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బీసీ మేధావులు విద్యార్థులు బీసీ సంఘాలన్నీ మీరు చేసన సర్వే ముక్తకంఠంతో వాదిస్తే మళ్లీ రీసర్వే అని బీసీలను మోసం చేసాడని కంచర్ల రవి గౌడ్ అన్నాడు బీసీలను మోసం చేస్తే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ కేటీఆర్ నాయకత్వంలో ఉద్యమాలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు బీసీల జనాభాను తగ్గించి చూపేందుకు ఈ రేవంత్ రెడ్డి సర్కార్ బీసీ కుల గణన చేపడుతుందని తువి పట్టారు బీసీలను మోసం చేస్తే సహించే ప్రసక్తి లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో అనిల్ ,తిరుపతి, సంప త్, నిఖిల్ లక్ష్మణ్ ,సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.


# మా అమ్మ నాన్న ఫౌండేషన్" సేవలు అమోఘం లోకేశ్వరం ఎమ్మార్వో మోతిరాం. 50 మంది నిరుపేదలకు నూతన బట్టల పంపిణీ

"నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–మార్చి 1:– శనివారం మా అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్ యం.ఆంజనేయులు కూతురు, అల్లుడు శ్రీమతి–శ్రీ బి.క్షేమ సుమిధ్ కుమార్ 2 వ పెళ్లిరోజును పురస్కరించుకొని లోకేశ్వరమ్ మండలం మోహలా గ్రామ సరిహద్దులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి లోకేశ్వరం తహశీల్దార్ మోతిరాం హాజరై మహారాష్ట్ర వలస కూలీలకు దాదాపు 50 మందికి నూతన బట్టల పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో 14 సంవత్సరాలుగా ఆంజనేయులు చేస్తున్న సేవలను అమోఘం అని దాంతోపాటు "ఫుడ్ బ్యాంక్" ఆధ్వర్యంలో నిరంతరం చేస్తున్న అన్నదానాన్ని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఈ విధంగా ఆలోచించి వృధా ఖర్చు చేయకుండా వారి వారి పుట్టినరోజు పెళ్లి రోజులను పేదవారికి సహాయం చేయడం వల్ల తప్పకుండా ఆ భగవంతుని కృపా కటాక్షం లభిస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ యం.ఆంజనేయులు లోకేశ్వరం సర్వేయర్, సునీత్, రమేష్, సుధాకర్, భోజన్న, తదితరులు పాల్గొన్నారు.





# పిల్లలను ఇబ్బంది పెడుతున్న అంగన్వాడీ టీచర్ అంగన్వాడీ టీచర్ పై పిల్లల తల్లిదండ్రులు అగ్రహం



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక,మార్చి 01)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలోని అంగన్వాడి 3 సెంటర్ గల టీచర్ రాజ్యలక్ష్మి, ఆయమ్మ శాలమ్మ ఇద్దరు గొడవ పెట్టుకొని టీచర్, ఆయమ్మను దుర్భాషలాడుతూ నెట్టేయడం వల్ల చిన్నచిన్నగా గాయాలు కావడం జరిగింది. అనంతరం అంగన్వాడీ టీచర్ పిల్లల్ని కొడుతూ ఇష్టం వచ్చినట్టు దుర్భాషలాడుతూ చిన్నపిల్లలు అని చూడకుండా ఇష్టానుసారంగా అనరాని బూతులతో పిల్లల్ని హింసించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న పిల్లల తల్లిదండ్రులు ఎంతో మన వేదనకు గురై అంగన్వాడికి వచ్చి టీచర్ ను నిలదీయగా మీకు ఏమి అవసరమని వచ్చారు అని తల్లిదండ్రులను అవమాన పరచడం తో ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడం తో సూపర్వైజర్ నిర్మల అంగన్వాడికి రావడం జరిగింది. సూపర్వైజర్ మాట్లాడుతూ అంగన్వాడి టీచర్ ను మరియు ఆయమ్మ ను కొద్ది రోజులు విధుల నుండి తొలగించి అదే గ్రామంలోని అంగన్వాడి 2 సెంటర్ కు పిల్లలను పంపించాలని పిల్లల తల్లిదండ్రులకు సూపర్వైజర్ తెలిపారు. టీచర్ ఆయమ్మ లపై ఉన్నతాధికారులకు తెలియజేసి వారు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు దానిని అనుసరిస్తామని సూపర్వైజర్ తెలిపారు. కానీ పిల్లల తల్లిదండ్రులు మాత్రం ఈ టీచర్ వల్ల చాలా రోజుల నుండి ఇబ్బంది పడుతున్నాము అని నెలవారీగా వచ్చే కోడిగుడ్లు కూడా చెడిపోయినవి ఇస్తున్నారని చాలా సార్లు ఫిర్యాదు ఇచ్చిన పోనీ అని వదిలేసామని చెప్పారు చాలాసార్లు జరగడంతో పిల్లల తల్లిదండ్రులు మనోవేదనకు గురై టీచర్ ను తక్షణమే సస్పెండ్ చేసి వేరే టీచర్ ను ఈ అంగన్వాడికి ఇవ్వాలని పిల్లల తల్లిదండ్రులు పై అధికారులకు మొరపెట్టుకుంటున్నారు.

## పదవి విరమణ అంటే మనిషికి మాత్రమే సేవలకు కాదు-ఎస్పీ జానకీ షర్మిల

నిర్మల్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక మార్చి 1 :– శనివారం ఉదయం నిర్మల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పదవీ విరమణ పొందిన ఎల్. దేవ్ రావ్ ఏఎస్ఐ మరియు ఎ.లక్ష్మా రెడ్డి ఏఎస్ఐ ని నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి.జానకి షర్మిల ఐపీఎస్ పూలమాల, శాలువ, ప్రశంసా పత్రం, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు, పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎస్పి డాక్టర్ జి.జానకి షర్మిల ఐపీఎస్ మాట్లాడుతూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు, కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. సుమారు 36సంవత్సరాల పాటు సర్వీస్ పూర్తి చేసిన ఏఎస్ఐగా సేవలను అందించిన వారి సర్వీస్ గురించి ఈ సందర్భంగా గుర్తు చేస్తూ, వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. ఈ



కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ డి.ఉపేందర్ రెడ్డి, ఏఓ యం.డి.యునుస్ అలి, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు మరియు కంబాక్స్ ల పంపిణీ



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మార్చి:– 1లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో జెడ్ పి హెచ్ ఎస్ దిర్సి%శీ%చర్ల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన పదవ తరగతి విద్యార్థులకు పాస్ట్ పి డి జి కీర్తిశేషులు ముడుంబై రామానుజాచార్యులు సతీమణి మంగతాయారు సహకారంతో పదవ తరగతి చదువుతున్న 16 మంది విద్యార్థులకు సుమారు మూడువేల రూపాయలతో పరీక్షలకు సంబంధించిన సామాగ్రిని క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి ప్రధానోపాధ్యాయులు పి సత్యనారాయణ రెడ్డి నేరేడుచర్ల జిహెచ్ఎం బట్టు మధు క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి పంపిణీ చేశారు ప్రధానోపాధ్యాయులు అయినా పి సత్యనారాయణ రెడ్డి బి మధు జిలకర రామస్వామి మాట్లాడుతూ కీర్తిశేషులు ముడుంబై రామానుజాచార్యులు ప్రభుత్వ పాఠశాలల్లో కళాశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు సహాయం చేసి పేద పిల్లల ఉన్నత స్థితికి రావాలని ఆకాంక్షించిన మంచి హృదయం గల అధ్యాపకుడు రామానుజాచార్యులు వీరి స్మారకర్థం వారి సతీమణి మంగతాయారు గారు మిర్యాలగూడ డివిజన్ స్థాయిలో మరియు మన మండలానికి సంబంధించి దిర్సించర్ల పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందించినందుకు వారికి క్లబ్ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో క్లబ్ సీనియర్ సభ్యులు మరియు ప్రాథమిక పాఠశాలఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ రెడ్డిక్లబ్ సభ్యులు రిటైర్డ్ జిహెచ్ఎం చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి చిత్రం విశ్వనాథ్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కర్రీ సూర్యనారాయణ రెడ్డి సరికొప్పుల నాగేశ్వరరావు వి శ్రీనివాసరావు పాఠశాల ఉపాధ్యాయ బృందం జే శ్రీనివాస్ ఏ అశోక్, విజయకుమార్ సైదా బి నూర్జహాన్ రాములు నెల్సన్ ఇందిరా సబియ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఊరుకొండలో ఘనంగా వారాంతపు కూరగాయల సంత ప్రారంభం



ఊరుకొండ మార్చి 01 (తెలంగాణ పత్రిక)నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలంలో వారాంతపు కూరగాయల సంత(అంగడి) ప్రారంభించడం జరిగింది. దీనికిగాను అధికారులు నాయకులు గ్రామస్తుల సహకారంతో ఘనంగా కూరగాయల సంత సాగడం జరిగింది. ఈ విషయంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది మొదటి రోజే ఇంత పెద్ద ఎత్తున సంత జరగడాన్ని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఊరుకొండ మండల అభివృద్ధి కమిటీ వారు మాట్లాడుతూ ఈ యొక్క సంతను మరింత ముందుకు తీసుకెళ్తూ కావలసిన సదుపాయాలు కల్పిస్తామని ఇటు రైతులకు కానీ ఇటు ప్రజలకు గాని ఎలాంటి సమస్యలు ఎదురవకుండా ఈ యొక్క సంత పెద్ద ఎత్తున ముందుకు తీసుకెళ్తామని అన్నారు దీనికి ఊరుకొండ మండల అధికారులు నాయకులు ప్రజలు యువకుల సహకారం ఉండాలని కోరారు. ఊరుకొండ మండలంలో సంత నిర్వహించడం వలన ఇటు రైతులకు మరియు కొనుగోలుదారులకు మంచి ధర అందుతుందని అన్నారు. ఊరుకొండ మండల కేంద్రం అనేది ఇటు కూరగాయలు అమ్మే వారికి మరియు కొనేవారికి ఇరువురికి బాగుందని ఈ యొక్క కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకుపోతామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులకు నాయకులకు ముఖ్య అతిథులకు గ్రామపంచాయతీ సిబ్బందికి శాలువాతో సన్మానించడం జరిగింది.

## జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు స్ఫూర్తి కార్యక్రమం

నర్సంపేట మార్చి 01 (తెలంగాణ పత్రిక) జిల్లా కలెక్టర్ ఆదేశానుసారంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల నర్సంపేట నందు ప్రధానోపాధ్యాయులు పోడెం కాంతారావు అధ్యక్షతన " స్ఫూర్తి " కార్యక్రమము లో బాగంగా రాబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలు ఎలాంటి ఆందోళనలు, ఒత్తిడికి చెందకుండా మంచి వాతావరణం లో రాయాలని, అందరూ ప్రత్యేక శ్రద్ధతో మంచి మార్కులు సాధించి మన తల్లి తండ్రులకు, పాఠశాలకు, సమాజానికి, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుక రావాలని ప్రత్యేక అధికారిగా హాజరైన టి. రామ్మోహన్ ఎంపీఓ నర్సంపేట విద్యార్థులకు సూచించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యశిస్తున్న విద్యార్థులందరు ఉత్తీర్ణులు కావాలని సదుద్దేశంతో మన జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని ప్రత్యేక అధికారిగా హాజరైన రామ్మోహన్ తెలియజేసారు. తదుపరి ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ మన పాఠశాలలో ప్రతి సంవత్సరం ప్రతిభా విద్యార్థులుగా మంచి గుర్తింపు పొందుతూ జిల్లాలో మన పాఠశాలకి మంచి పేరు తీసుకొచ్చిన విద్యార్థులను అభినందిస్తూ వారిని



మంచి నైపుణ్యంలో తీసుకొస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని గర్విస్తూ విద్యార్థుల కృషికి సహకరిస్తున్న తల్లిదండ్రులను ప్రోత్సహిస్తూ మార్చి 21 నుండి మొదలవుతున్న పదవ తరగతి పరీక్షలలో ప్రతి విద్యార్థి మెరుగైన విద్యతో ఉత్తీర్ణులు కావాలని కోరారు ఈ కార్యక్రమానికి పదవ తరగతి ఉపాధ్యాయులు రాజేష్, వాణి సమన్వయం చేయగా రవి జీవన నైపుణ్యాలు గురించి నిర్మల పరీక్ష అంశాల గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అందరూ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముగిసిన కరాటే శిక్షణ తరగతులు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 1బాలికల రక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇస్తున్న మూడు నెలల శిక్షణ కార్యక్రమం ఈరోజుతో ముగిసింది మండల విద్యాధికారి ఎస్ గంగారాం మాట్లాడుతూ ఆత్మ రక్షణ కోసం కరాటే చాలా ముఖ్యమని ముఖ్యంగా ఆడపిల్లల స్వీయ రక్షణకు కరాటే ఉపయోగ పడుతుందని, ఆడపిల్లలు ఆత్మస్థైర్యంతో, ధైర్యంతో ముందుకు వెళ్లినట్లయితే అనేక అవరోధాలను జయించవచ్చని గంగారామ్ గారు తెలిపారు అనంతరం కరాటేలో ప్రతిభ చూపిన విద్యార్థులను మండల విద్యాధికారి అభినందించారు ఇట్టి కార్యక్రమంలో కరాటే ట్రైనర్ మరగల బుచ్చిబాబు తో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు

## ఆత్మ న్యూనత వీడాలి...

# ఆశయ సిద్ధికి అంకితం అవ్వాలి

### పీపుల్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల విద్యార్థినిలకు సర్టిఫికెట్లు ప్రదానం చేసిన సూర్యాపేట డిఎస్పి గొల్లూరి రవి

సూర్యాపేట జిల్లా బ్యూరో, మార్చి 01 (తెలంగాణ పత్రిక ):విలువైన విద్యార్థి జీవితాన్ని ఆత్మ న్యూ నతకు బలిపెట్టవద్దని, ఆత్మ న్యూనతను విడనాడి అంకితభావంతో లక్ష్యసాధనకు కంకణబద్ధులు కావాలని సూర్యాపేట డిఎస్పి గొల్లూరి రవి ఉద్బోధించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో వ్యవస్థాపకతపై రెండు రోజుల అవగాహన సదస్సు ను (ఎన్ ఐ ఈ ఎస్ బి యు డి) మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ ఎండ్ ఎంటర్ప్రెన్షిప్ డెవలప్మెంట్ వారు పీపుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా శిక్షణ ప్రోగ్రాం లో పాల్గొన్నటువంటి విద్యార్థినిలందరికి సర్టిఫికేట్స్ డిస్ట్రిబ్యూషన్ పీపుల్ ఫౌండేషన్ చైర్మన్ యాతాకుల సునీల్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూర్యాపేట డి.యస్పి జి. రవి హాజరై మాట్లాడుతూ ప్రతి యువత ఏదో ఒక నైపుణ్యంలో శిక్షణ పొందాలని, స్వయం ఉపాధి చేసుకోవాలని, అన్ని రకాల అవకాశాలను తమకు అనుకూలంగా మలుచుకుని ముందుకు వెళ్లాలని, విద్యార్థులు ఈ లాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థినిలు ఎవరికి ఎవరూ తీసిపోరని, ప్రతివారిలోనూ ప్రతిభ దాగి ఉంటుందన్న విషయాన్ని గమనించి తమ ప్రతిభకు తామే పదునుపెట్టుకొని ప్రతిభావంతులుగా మారి తాము ఏర్పరచుకున్న లక్ష్యాలను చేదించాలని సూచించారు. లక్ష్యాలను ఏర్పరచుకోవాలని, లక్ష్యాలను సాధించిన వారిని ఆదర్శంగా తీసుకోవాలని, మాలావత్ పూర్ణ ఎవరెస్టు శిఖరాన్ని ఎక్కి భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిన విషయం మరువరాదన్నారు. ఉద్యోగం సాధించడం వలన కొంత పరిధిలోనే సేవ చేయవచ్చని, ప్రభుత్వం కల్పించిన ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగవచ్చని, ఉపాధితో వందలాది మందికి ఉపాధి కల్పించి ఆదర్శంగా




నిలువ వచ్చని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపల్ సునీల సుక్కి, నీస్ బర్డ్ ప్రాజెక్టు ప్రతినిధి ఎర్ర శివరాజు, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భిక్షం నాయక్, గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్ కృష్ణ బంటు, ఎస్ ఎన్ 9 అధినేత జర్నలిస్ట్ షేక్ పాషా, ఎల్ హెచ్ పి ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సక్రు నాయక్, టీ బీ ఎస్ ఎం రాష్ట్ర అధ్యక్షుడు పెరుమాళ్ళ అశోక్ రావు, వైస్ ప్రిన్సిపల్ ప్రవల్లిక, బీసీ సంఘం నాయకులు వావిళ్ల రమేష్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొని మాట్లాడారు. శిక్షణలో పాల్గొన్న విద్యార్థినులకు డి.ఎస్.పి రవికుమార్, ఇతర ఆహ్వానితులు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. అనంతరం అతిథులను ఘనంగా శాలువాలు, మేమేంటోలతో సత్కరించారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి..సిఐటియు




(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి మార్చి 1: కార్మిక శాఖలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజు డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశం దుంపల రాజయ్య అధ్యక్షతన శనివారం జరిగింది. దీనికి హాజరై ఆయన మాట్లాడుతూ.. దరఖాస్తు చేసుకున్న లేబర్ కార్డులు,కార్మికులకు రూ. 6వేల పెన్షన్,మ్యారేజ్ గిఫ్ట్ సహాయం తదితర పెండింగ్ పథకాలను వెంటనే పరిష్కరించాలని కోరారు.కార్యక్రమం లోఆవుల వెంకన్న, ఉత్తెపుశ్రీనివాస్,గిరి బాబు,అశోక్,నరసయ్య,ఉప్పలయ్య,బిక్షపతి,మధుకర్, శంకరయ్య, భాను,అమీర్, అనిల్,హరీష్, నరసయ్య ,ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఒకరోజు'ఉపాధ్యాయుల పదవితో 'ఆనంద ఉత్సాహంతో విద్యార్థులు



పెబ్బేరు మార్చి 01( తెలంగాణ పత్రిక )పెబ్బేరు మున్సిపల్ పట్టణ కేంద్రం 6వ కిష్టారెడ్డిపేట ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఒక్కరోజు ఉపాధ్యాయులుగా పనిచేయడం వలన విద్యార్థుల ముఖంలో ఆనందంతో వెలిగిపోయాయి.ఒక్కరోజు ఉపాధ్యాయ వృత్తిని జీవితంలో కూడ ఉపాధ్యాయులుగా ఎదగడానికి కృషి చేసి పట్టుదలతో చదివి ఉద్యోగం సాధించాలని విద్యార్థులకు హెచ్ఎం చెన్నకేశవులు సూచించారు.
ఎం ఈ ఓ గాఅద్వీత, హెడ్మాస్టర్ పురుషోత్తం, టీచర్లురజిత, జ్యోతి, పల్లవి, స్వప్న, శ్రీలత, చింటూ, అరవింద్, అయేషా, సువర్ణ, ధరణి, సోమేశ్వరి, పవన్, ఆనంద్ లు ఆయా సబ్జెక్ట్ లలో వివిధ తరగతులకు పాఠాలు బోధించారు. ఒక్కరోజు ఉపాధ్యాయులుగా చేసినందుకు ఆనందంగా ఉందని విద్యార్థులు సంతోషం వెలిబుచ్చారు.

## పగిడేరు లో మెగా హెల్త్ క్యాంపు





పినపాక, మర్చి 1(తెలంగాణ పత్రిక)ప్రాథమిక ఆరోగ్య కేంద్రం - మణుగూరు పరిధిలో గల పగిడేరు గ్రామం నందు ఐ టి డి ఎ సహకారం తో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ను ఐ టి డి ఎ - పి ఓ క్యాంపు ను సందర్శించి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో స్పెషలిస్ట్ డాక్టర్స్ - జనరల్ మెడిసిన్, ఎముకల, చెవి, ముక్కు, గొంతు, పిల్లలు, స్త్రీ వ్యాది నిపుణులు, కంటి వ్యాది,ఉన్నారు. కావున అందరు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని సూచించారు. అన్ని రకాల రక్త పరీక్షలు, గర్భిణీ స్త్రీ లకు 52 స్కానింగ్, చేయడం జరిగింది. 83 మందికి కంటి పరీక్షలు చేయగా 22 మందికి కటరాక్ట్ అవసరం అయింది. నిక్షయ్ షివిర్ లో 46 మందికి రే చేయడం జరిగింది. మొత్తం ఈ క్యాంపు ను 524 మంది వినియోగించు కున్నారు. డి ఎం అండ్ హెచ్ ఓ - డాక్టర్ భాస్కర్ నాయక్, డి ఐ ఓ - డాక్టర్ బాలాజీ నాయక్, డాక్టర్ నిశాంత్ రావు, వైద్య నిపుణులు, వైద్య సిబ్బంది, పంచాయతీ, డెవలప్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అధికారులు అయిన వేళ



మంగపేట,మార్చి 01(తెలంగాణ పత్రిక):మండలంలో తిమ్మంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 10వ తరగతి విద్యార్థులకు శనివారం స్వయం పరిపాలన దినోత్సవం సమావేశం ప్రధానోపాధ్యాయులు ఏర్పాటు చేయగా విద్యార్థిని విద్యార్థులు వివిధ అంశాలలో వారి ప్రతిభను ప్రదర్శించడం జరిగింది జిల్లా విద్యాశాఖ అధికారిగా యాట అక్షయ మండల విద్యాశాఖ అధికారిగా గోమాసు గణేష్ ప్రధానోపాధ్యాయులుగా దుర్గం పల్లవి ప్రభుత్వ అధికారులుగా పలు విద్యార్థిని విద్యార్థులు ప్రతిభ కనపర్చారు ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెనక సత్యనారాయణ ఉపాధ్యాయులు చేరాల సత్యనారాయణ మద్దెల నాగేశ్వరరావు కుర్స సారయ్య ఎస్వీఆర్ చారి విష్ణుమూర్తి రమాదేవి వరలక్ష్మి పాల్గొన్నారు.

# రజక సంఘాల సమన్వయ సమితి

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి,01)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి తేదీ 28-2-25 రోజున హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన తెలంగాణా రజక సంఘాల సమన్వయ సమితి అద్వర్యం లో యం యల్ సి బసవరాజు సారయ్య, మరియు యం యల్ ఏ వీర్లపల్లి శంకర్, అద్వర్యం లో సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ లోగల అన్ని రజక సంఘాలను ఏకతాటి పైకి తీసువచ్చి రజక ఆత్మీయ భవనాల స్థలము ఏర్పాటు చేసి మార్చి లో భూమి పూజ చేసుకుందాం తెలంగాణ వ్యాప్తంగా యాభై వేల మంది తో అదే స్థలములో సమావేశం ఏర్పాటు చేసుకుందాం అని యం యల్ సి బసవరాజు సారయ్య, శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్, హామీ ఇవ్వడం జరిగింది ముఖ్య అథితిలుగ అక్కరాజు శ్రీనివాస్, మరియు రాష్ట్ర సీనియర్ నాయకులు హజరైనారు ఇట్టి కార్యక్రమం విజయవంతం చేయడానికి కృషి చేసిన దుబ్బాక రమేష్, కొన్నె సంపత్,కు



ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన రజకసంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యవర్గం మండల శాఖ ల అధ్యక్షులు గ్రామ శాఖల అధ్యక్షులు.

## దాచారం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో స్వ పరిపాలన దినోత్సవవేడుకలు




నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మార్చి :-1మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దాచారం గ్రామం లో పాఠశాల స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వీనా రాణి మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థుల్లో సమయపాలన మరియుపని నైపుణ్యం వంటి సుగుణాలను పెంపొందించుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బుర్రి పుల్లయ్య యాదవ్ , యడవెల్లిసత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో డి ఈ ఓ గా గంధం దీక్షిత ప్రధానోపాధ్యా యు రాలుగా రమ్య శ్రీ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చికుర్తి ఉన్నత పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం

తెలంగాణ పత్రిక మార్చ్ 01న్యాల్ కల్. మండల పరిధిలోని చీకటి ఉన్నత పాఠశాలలో విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు మధ్యాహ్నం ఏర్పాటు చేసిన సమావేశంలో 10వ తరగతి విద్యార్థులు వాళ్లు గత ఐదు సంవత్సరాలుగా చదివిన అనుభవాలు తెలపడం జరిగింది ఒక్కొక్కరుగా వచ్చి తమ పూర్వ అనుభవాలు మిగతా విద్యార్థులతో పంచుకున్నారు. అనంతరం స్పీచ్ లు పాటలు డాన్సులు చేయడం జరిగింది. 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు ఇవ్వడం జరిగింది .కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేష్మ యాస్మిన్ ఉపాధ్యాయులు స్వరూప రాణి, హంస, రాజేశ్వరి, నీలకంఠయ్య, సుధాకర్ తదితరులు

## తాళం వేసిన ఇల్లే టార్గెట్, మూడు ఇళ్లలో చోరీకి పాల్పడ్డ నిందితుడు అరెస్ట్,మూడు లక్షల 20వేల నగదు,19 తులాల బంగారం 500 గ్రాముల సిల్వర్ స్వాధీనం

. వివరాలను వెల్లడించిన ఏసిపి రాజా వెంకట్ రెడ్డి.
నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-01తాళం వేసి బయటకు వెళుతున్నారా తస్మాత్ జాగ్రత్త. తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తూ క్షణాల వ్యవధిలోని ఇంట్లోకి చొరబడి ఇంట్లో ఉన్న సొత్తును దోచుకుంటున్న నిందితున్ని నిజామాబాద్ రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసు కు సంబంధించిన వివరాలు పూర్తి వివరాలు ఏసిపి రాజా వెంకట్ రెడ్డి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. వరంగల్ ప్రాంతానికి చెందిన సయ్యద్ అమీద్ అనే వ్యక్తి హైదరాబాదులో నివాసము అంటూ పలు ప్రాంతాలలో చోరీకి పాల్పడ్డాడు దొంగతనాలకు పాల్పడ్డాడని తెలిపారు. ఇతనిపై ఇప్పటివరకు కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఫిబ్రవరి 27 న శివరాత్రి పండగ రోజున పట్టపగలే నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ, గంగస్థాన్ ఫేస్ 3, ఏకశిలా నగర్, ప్రాంతాలలో ఉన్న బాధితులు ఇంటికి తాళం వేసి గుడికి వెళ్ళగా, ఇదే అదునుగా భావించిన నిందితుడు సయ్యద్ ఆమీద్ మూడిళ్లలో చోరికీ పాల్పడి రూ.3.20.000 నగదు, 19 తులాల బంగారం, 500 గ్రాముల వెండి దోచుకెళ్ళాడని, బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సౌత్, నార్త్ రూరల్ పోలీసులు ఏసిపి ఆదేశాల మేరకు కేసుని కేసును సీరియస్ గా తీసుకొని దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా దొంగతనం జరిగిన ప్రాంతాలలో సిసి ఫుటేజీలను పరిశీలించిన తరువాత నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టామని, శనివారం ఉదయం నిజాంబాద్ నగరంలోని కంటేశ్వర్ లోని బైపాస్ రోడ్ లో వాహనాలు తనిఖీలు నిర్వహించగా అనుమాదాస్పదంగా ఓ వ్యక్తి బ్లూ కలర్ హోండా ఆక్టివా పై నిజామాబాద్ వైపు వస్తుండగా రూరల్ పోలీస్ సిబ్బంది అతన్ని ఆపి తనిఖీ చేయగా పని వద్ద నగదు బంగారం, వెండి, స్క్రూ డ్రైవర్, ఇనుప సుత్తి అగుపించడంతో వెంటనే అతన్ని విచారించగా గత నెల 27వ తేదీన మూడు ఇళ్లలో చోరికి పాల్పడినట్టు ఒప్పుకున్న ఒప్పుకున్నారని ఎసిపి తెలిపారు. నిందితుడు గత 15 సంవత్సరాల నుంచి దొంగతనాలకు పాల్పడుతుండే వాడని గతంలో చందానగర్, నిజామాబాద్, బోధన్, రెంజల్, సరూర్ నగర్, ఎడపల్లి తో పాటు కర్ణాటక రాష్ట్రంలో కూడా దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. ఇతనిపై దాదాపుగా 85 కు పైగా కేసులు ఉన్నాయని, 2018 ఇతనిపై నాచారం పోలీస్ స్టేషన్ లో పీడీ యాక్ట్ కూడా నమోదయిందని తెలిపారు. 48 గంటల్లో దొంగతనం కేసును చాకచక్యంగా చేదించిన నార్త్ సిఐ, సౌత్ సిఐ, నిజామాబాద్ రూరల్ ఎస్ ఐ, మక్లూర్ ఎస్ ఐ సిబ్బందిని ఏసీపి అభినందించారు. వీరికి త్వరలోనే రివార్డును ప్రకటిస్తామని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో సౌత్ రూరల్ సీఐ సురేష్, నార్త్ సిఐ శ్రీనివాస్, రూరల్ ఎస్ ఐ ఆరిఫ్, మాక్లూరు ఎస్ ఐ పాల్గొన్నారు.




## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### వి.వెంకయ్య ఎంపీడీవో శంకరపల్లి




హుజూర్ నగర్ నియోజక వర్గ ఇన్చార్జి మార్చి 01(తెలంగాణ పత్రిక) మఠంపల్లి మండల కేంద్రంలోని వివి హై స్కూల్ లో శనివారం గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో యూకేజీ పూర్తి చేసుకున్న 90 మంది విద్యార్థులకు ప్రగతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు వి. వెంకయ్య గౌడ్ ఎంపీడీవో శంకరపల్లి, ఎన్ .వీరలింగం రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సైబరాబాద్, బి మంగమ్మ డి ఈ టి జి ఎస్ పి డి సి ఎల్ హైదరాబాద్ వారు విచ్చేసి మాట్లాడుతూ వివి హై స్కూల్ లో చదివిన వారు ఉన్నత చదువులు చదివి ఇతర దేశాలలో ఉద్యోగాలు, బిజినెస్ లు చేస్తు అక్కడే ఎందరో అక్కడే స్థిరపడ్డారని పూర్వ విద్యార్థులు ఎందరో ఉన్నారని, మేము ఈ స్కూల్లో చదివి ఈ స్కూల్ కి ముఖ్య అతిథులుగా మమ్ములను ఆహ్వానించడం పట్ల ఎంతో గర్వకారణంగా ఉందని, ఇట్టి విషయంలో మాన్ ఫోర్ట్ హై స్కూల్ యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్కూల్ ఆవరణ ను పర్యవేక్షించి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకున్నారు. విద్యార్థిని,విద్యార్థులు సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని, పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలలో ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఇట్టి కార్యక్రమంలో ఎంఈఓ ఏ వెంకటాచారి పాఠశాల ప్రిన్సిపాల్ వినోద్ రెడ్డి బ్రదర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# పేదల నివాసాల్లో "గృహజ్యోతి" వెలుగులు




మొదటి పేజీ తరువాయి

**ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 01, (తెలంగాణ పత్రిక):** తెలంగాణ రాష్ట్రంలో సుమారు 15 నెలల క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు 200 యూనిట్ల వరకు గృహ విద్యుత్ వినియోగదారులకు విద్యుత్తును ఉచితంగా అందజేస్తామని వాగ్దానం చేసింది. ఎన్నికల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో "గృహజ్యోతి" పథకం ద్వారా గృహ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తును అందజేస్తుంది. పేదల నివాసాల్లో "గృహజ్యోతి" సబ్సిడీ పథకం వెలుగులు నింపుతోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "గృహజ్యోతి" పథకం అల్పాదాయ వర్గాలకు ఊరటను కల్పిస్తోంది. పేద మధ్యతరగతి ప్రజలు ప్రతినెల విద్యుత్తు బిల్లులను చెల్లించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. విద్యుత్తు బిల్లులు చెల్లించని వినియోగదారుల గృహ విద్యుత్ కనెక్షన్లను ట్రాన్స్కో సిబ్బంది డిస్కనెక్షన్ చేసేవారు. గృహజ్యోతి పథకం పారదర్శకంగా ప్రభుత్వం అమలు చేయడంతో పేదల నివాసాల్లో "గృహజ్యోతి వెలుగులు" ప్రసరిస్తున్నాయి. ఈ పథకం అమలుపై అన్ని వర్గాల ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ప్రతినెల తమకు విద్యుత్తు బిల్లులు చెల్లించడం భారంగా ఉండేదని, అలాంటి భారం తగ్గడం పట్ల గృహ వినియోదారులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల అందించే ఈ సహాయం చిన్నదే అయినప్పటికీ తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని వారు పేర్కొంటున్నారు. విద్యుత్తు బిల్లులకు చెల్లించే డబ్బులను ఇతరత్రా ఇంటి ఖర్చులకు వాడుకొని వినియోగదారులు ప్రభుత్వం పట్ల సానుకూల దృక్పథంతో ముందుకు సాగుతున్నారు.




### పేదల నివాసాల్లో "గృహజ్యోతి" వెలుగులు

తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న "గృహజ్యోతి" విద్యుత్ సబ్సిడీ పథకం పేదల నివాసాల్లో వెలుగులు నింపుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. రాష్ట్రంలో పట్టణాల కంటే గ్రామాలు, పల్లెలు, గూడాలు అధికంగా ఉంటాయి. ఆయా ప్రాంతాల్లో నిరుపేద, పేద, మధ్యతరగతి కుటుంబాలే ఎక్కువగా నివసిస్తాయి. వారంతా అల్పాదాయ సంపాదనతో కుటుంబాలను నెట్టుకొస్తుంటారు. ఇలాంటి అల్పాదాయ వర్గాలకు "గృహజ్యోతి" పథకంతో భారీ ఊరట లభిస్తుంది. ముఖ్యంగా ఈ పథకం రైతులకు, దినసరి కూలీలకు, చేతివృత్తుల వారికి, అల్పాదాయ వర్గాలకు వరంగా మారిందని ఆయా వర్గాల నుంచే వినిపిస్తోంది.

### "గృహజ్యోతి" పథకంపై అన్ని వర్గాల ప్రజల సంతృప్తి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గృహ వినియోగదారులకు గృహజ్యోతి పథకం ద్వారా ప్రతినెల 200 యూనిట్ల వరకు విద్యుత్ సబ్సిడీని అందించడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు తమ సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, చిరు ఉద్యోగులు, చేతి వృత్తుల వర్గాలు, ముఖ్యంగా మహిళలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల సంతోషాన్ని, సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

### ఆర్థికభారం తగ్గడంతో వినియోగదారుల హర్షం

ప్రతి నెల విద్యుత్తు బిల్లులు చెల్లించడం తమకు తలకు మించిన భారంగా ఉండేదని, రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు సబ్సిడీని అందజేసి వినియోగదారులకు ఎంతో మేలు చేసిందని, తలకు మించిన భారాన్ని దించిందని పలువురు గృహ వినియోగదారులు స్పష్టం చేస్తున్నారు. ప్రతినెల విద్యుత్తు బిల్లులు చెల్లించడం సమస్యగా ఉండేదని, ఒక్కోసారి బిల్లులు చెల్లించని పరిస్థితులలో ట్రాన్స్కో సిబ్బంది విద్యుత్తు కనెక్షన్లను తొలగించేవారని గుర్తుచేస్తున్నారు. ప్రభుత్వం "గృహజ్యోతి" పథకం ద్వారా తమకు సబ్సిడీని అందజేస్తున్నందుకు గృహ వినియోగదారులు ఆనందం వ్యక్తం చేసి హర్షం ప్రకటిస్తున్నారు.

### విద్యుత్ బిల్లులకు చెల్లించే డబ్బులు ఇతర అవసరాలకు వినియోగం

రాష్ట్రవ్యాప్తంగా 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించుకునే గృహ వినియోగదారులకు గృహజ్యోతి పథకం అమలుకు ముందు రూ.400 నుండి రూ.1200 వరకు విద్యుత్ బిల్లులు ప్రతినెల వచ్చేవని పలువురు స్పష్టం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పథకం అమలు చేస్తున్న క్రమంలో లక్షలాది కుటుంబాలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కుటుంబానికి రూ.400 నుండి రూ.1200 వరకు డబ్బు ఆదా అవుతుందని పేర్కొంటున్నారు. ఈ విధంగా ఆదా అయిన డబ్బులను కుటుంబ అవసరాలకు, ఇతర ఖర్చులకు వినియోగించుకొని లబ్ధిదారులు ప్రభుత్వం పట్ల సానుకూల దృక్పథంతో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరే ఇలాంటి పథకాన్ని అందుబాటులోకి తేవడం పట్ల ప్రజలు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నారు.

### రాష్ట్రంలో 21 సర్కిల్ల ద్వారా విద్యుత్ బిల్లుల పంపిణీ

తెలంగాణ రాష్ట్రంలో 21 విద్యుత్ బిల్లుల పంపిణీ సర్కిళ్లు ఉన్నాయి. ఆయా విద్యుత్ బిల్లుల పంపిణీ సర్కిల్ల నుండి జనవరి నెల విద్యుత్ బిల్లులకు గాను ఫిబ్రవరి మొదటి వారంలో విద్యుత్ వినియోగదారుల సర్వీసులకు జీరో బిల్లులను కింద పేర్కొన్న సర్కిల్ల వారిగా పంపిణీ చేశారు. బంజారాహిల్స్ సర్కిల్ లో 37, 570 లబ్ధిదారులకు 33,852 సర్వీసులకు జీరో బిల్ పంపిణీ చేశారు. అదేవిధంగా సైబర్ సిటీ సర్కిల్లో 75,291లకు 69,197, గద్వాల్ సర్కిల్లో 84,391లకు 82,948, హబ్సిగూడ సర్కిల్లో 1,31,404లకు 1,23, 366, హైదరాబాద్ సెంట్రల్ సర్కిల్లో 70, 595లకు 64, 013, హైదరాబాద్ సౌత్ సర్కిల్లో 1,01,264లకు 94,091, మహబూబ్ నగర్ సర్కిల్లో 1,29,817లకు 1,27,474, మెదక్ సర్కిల్లో 1,26,942లకు 1,24,741, సంగారెడ్డి సర్కిల్లో 2,17,104లకు 2,11,331, సిద్దిపేట సర్కిల్లో 1,97,638లకు 1,94,546, మేడ్చల్ సర్కిల్లో 1,18,564లకు 1,11,368, నాగర్ కర్నూల్ సర్కిల్లో 1,07,738లకు 1,06,069, నల్గొండ సర్కిల్లో 2,37,74 4లకు 2,33,608, నారాయణపేట సర్కిల్లో 77,817లకు 76,450, రాజేంద్రనగర్ సర్కిల్లో 1,36,826లకు 1,30,987, సరూర్ నగర్ సర్కిల్లో 1,18,631లకు 1,12,353, సికింద్రాబాద్ సర్కిల్లో 73,549లకు 68,361, సూర్యాపేట సర్కిల్లో 1,79,649లకు 1,76,697, వికారాబాద్ సర్కిల్లో 1,36,910లకు 1,32,592, వనపర్తి సర్కిల్లో 80,793లకు 79,573, యాదాద్రి సర్కిల్లో 1,45,415 లబ్ధిదారులకు 1,43,694 సర్వీసులకు జీరో బిల్లులను పంపిణీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 25,85652 మంది లబ్ధిదారులకు 25,71,046 బిల్లులు అందజేశారు. అందులో 24,97,311 సర్వీసులకు విద్యుత్ సిబ్బంది జీరో బిల్లులను అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 97.13 శాతం లబ్ధిదారులకు ఫిబ్రవరిలో జీరో బిల్లులను పంపిణీ చేశారు. 17,99,08,246 యూనిట్ల వినియోగం చేసిన వినియోగదారులకు జనవరిలో వాడుకున్న సర్వీసులకు రూ.76,24,38,273 డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రూపంలో భరించింది.

## గృహజ్యోతి అమలుతో మాకు ఆర్థిక భారం తప్పింది



ప్రతి నెల విద్యుత్తు బిల్లులు కట్టేందుకు పేద మధ్యతరగతి గృహ వినియోగదారులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనేవారు. మేము కూడా ఎన్నోసార్లు ఇబ్బందులు ఎదుర్కొన్నాము. విద్యుత్తు బిల్లులు సకాలంలో చెల్లించని పరిస్థితులలో అలాంటి గృహ వినియోగదారుల విద్యుత్తు కనెక్షన్లను ట్రాన్స్కో సిబ్బంది తొలగించేవారు. రాష్ట్ర ప్రభుత్వం గృహ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు గృహజ్యోతి విద్యుత్ సబ్సిడీ పథకం అందుబాటులోకి తీసుకురావడం ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భారం తప్పింది.
విద్యుత్ బిల్లులు చెల్లింపు కోసం వెచ్చించే డబ్బులు ఆదా కావడంతో వాటిని పిల్లల పాకెట్ మనీ కోసం, ఇతర గృహ అవసరాల కోసం వినియోగించి ఊరట చెందుతున్నాం. ఈ పథకం పేద మధ్యతరగతి వర్గాలకు, అల్పాదాయ కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పించింది. ఇలాంటి పథకాన్ని రాష్ట్రంలో ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు.

**నేరండ్ల సధర్మ స్వామి, గృహిణి, మిరుదొడ్డి, దుబ్బాక నియోజకవర్గం**

## గృహజ్యోతి పథకం నిజంగా అద్భుతం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వినియోగదారులకు గృహ విద్యుత్ అవసరాల కోసం అందిస్తున్న గృహజ్యోతి పథకం నిజంగా అద్భుతమని చెప్పవచ్చు. నిరుపేద, పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ గృహజ్యోతి విద్యుత్ సబ్సిడీ పథకం రాష్ట్రంలో పేదలకు వరంగా మారింది. సిద్దిపేట పట్టణంలోని అంబేద్కర్ నగర్ లో వందలాది కుటుంబాలు దినసరి కూలీలుగా, చిరు ఉద్యోగులుగా పనిచేస్తూ చాలీ చాలని సంపాదనతో వారి కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఇక్కడ నివసిస్తున్న ఎన్నో పేద కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం 200 యూనిట్ల లోపు విద్యుత్తును అందజేసి ఆయా కుటుంబాలకు ఊరట కల్పించింది. విద్యుత్తు బిల్లులు కట్టే డబ్బులు మిగలడంతో ఆయా కుటుంబాలు ఆ డబ్బులను ఇతరత్రా కుటుంబ అవసరాలకు వాడుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు.

**సాకి బాల్ లక్ష్మి ఆనంద్, గృహిణి, సిద్దిపేట, సిద్దిపేట నియోజకవర్గం..**

## గృహజ్యోతి విద్యుత్తు సబ్సిడీ పథకం పేదలకు వరం..



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానం మేరకు గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల విద్యుత్తును జీరో బిల్లును పేదలకు వర్తింపజేసి ఆర్థికంగా చేయూతను అందివ్వడం నిజంగా మాలాంటి కుటుంబాలకు వరం లాంటిది. ముఖ్యంగా ఈ పథకం అల్పాదాయ వర్గాలకు ఆర్థికంగా ఎంతో వెసులుబాటు కల్పిస్తుంది. ప్రతినెల విద్యుత్తు బిల్లులు కట్టేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న మాకు ఈ పథకం నిజంగా ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది. ప్రతినెల విద్యుత్తు బిల్లులు చెల్లించేందుకు వెచ్చించిన డబ్బులు మాకు మిగులుతున్నాయి. మిగిలిన డబ్బులను పిల్లల అవసరాల కోసం పొదుపు చేస్తున్నాం. ప్రభుత్వం ఈ పథకం ప్రవేశపెట్టడం ద్వారా పేద మధ్యతరగతి కుటుంబాలు 200 యూనిట్ల లోపే విద్యుత్తును వినియోగిస్తున్నారు. ఈ విధానం ద్వారా ప్రభుత్వానికి విద్యుత్ డిమాండ్ ను కొంత మేరకు తగ్గించిన వారిలో మేము కూడా భాగస్వాములం అవుతున్నాం.

**– మామిడి నవ్య కృష్ణ, గృహిణి, గజ్వేల్, గజ్వేల్ నియోజకవర్గం..**

## మాలాంటి వికలాంగుల కుటుంబాలకు "గృహజ్యోతి" చేయూత



తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన "గృహజ్యోతి" విద్యుత్ సబ్సిడీ పథకంతో నాకు నెలకు వెయ్యిరూపాయలు ఆదా అవుతున్నాయి. మాలాంటి వికలాంగుల కుటుంబాలకు గృహజ్యోతి విద్యుత్ సబ్సిడీ పథకం చేయూతను అందిస్తుంది. నాతో పాటు రాష్ట్రంలో ఉన్న ఎంతో మంది వికలాంగుల కుటుంబాలు ఈ పథకం ద్వారా విద్యుత్ బిల్లులకు చెల్లించే డబ్బులను ఆదా చేసుకుంటున్నారు. ఆదా అయిన డబ్బులను నేను ఇతర సామాగ్రి కొనుగోలుకి వాడుకుంటున్నాను. గత ప్రభుత్వ హయాంలో విధ్యుత్ బిళ్లు కట్టకుంటే విద్యుత్ శాఖ సిబ్బంది మా గృహంతో పాటు బిల్లులు చెల్లించని గృహాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేసేవారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజాపాలనలో ఆ బాధ లేకుండా చేసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి మాలాంటి ఎన్నో కుటుంబాలు రుణపడి ఉంటాయి. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదములు తెలుపుకుంటున్నాము.

**– ఎడ్ల వెంకటేష్, గృహజ్యోతి లబ్ధిదారులు, కుకునూరుపల్లి గజ్వేల్ నియోజకవర్గం**

# ఎనిమిది లారీల బియ్యం – పలు అనుమానాలు..?

- బియ్యం తరలింపు దందా రహదారి పైనేనా ? - తెలంగాణ బియ్యం ఆంధ్ర తరలింపు లో పాత్ర ఎవరిది ?
- నల్గొండ కరీంనగర్ రంగారెడ్డి వరంగల్ నుండి యదఇచ్ఛిగా రవాణాలు. - సీఎం ఆదేశాల మేరకే దాడులు అంటూ చెప్పటం వెనుక రహస్యం !
- నిత్యం రహదారిపైనే పోతున్నా ఆపి తనిఖీలు చేసేది చాలా అరుదేనా ? - తెలంగాణ రైస్ మిల్లర్లు చేస్తున్న మోసాలకు చెక్ పడేనా ?
- సిఎంఆర్ రైస్ అని వదిలేయడం వెనక రహస్యమేమిటి ? - పేదోడు బియ్యం తరలింపు వెనుక అసలు సూత్రధారులు ఎవరు..?




అశ్వరావుపేట మార్చి 1 ( తెలంగాణ పత్రిక): రాష్ట్రంలోని గత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న సందర్భంలో రాష్ట్రం తరపు నుండి కుటుంబానికి ఊరట కోసం ఉచిత బియ్యాన్ని ప్రవేశపెట్టిన సంగతి అందరికీ తెలిసిందే ఇటువంటి బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం సైతం మేము ఉన్నామంటూ తమ వాటా సహా నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించేందుకు ముందుకు రావడంతో రాష్ట్రంలోని లక్షలాది నిరుపేద కుటుంబాలకు నెలనెలా చౌక దుకాణాల నుండి బియ్యాన్ని అందించడంతో నిరుపేద కుటుంబాల్లో ఆనందాన్ని నింపింది ఇటువంటి ఆనందం కాంగ్రెస్ ప్రభుత్వంలో కొన్నాళ్ళు సాగినప్పటికీ బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం చౌక దుకాణాలకు బియ్యం సరఫరాను నిలిపివేసింది దీంతో కిలో రెండు రూపాయలు బియ్యం కనుమరుగయి కేంద్రం అమలు చేస్తున్న కుటుంబంలో వ్యక్తికి ఆరు కిలోలు చొప్పున నేటికీ అందిస్తుంది ఇటువంటి బియ్యం నీ కొందరు అనేక రకాలుగా క్రైమ్ విక్రయాలు జరిపి న వ్యాపారాలను కోట్ల రూపాయలను కూడగట్టుకుంటున్న వారు లేకపోలేదు నిజానికి కొందరు ప్రజాప్రతినిధులు సైతం ఇటువంటి వ్యాపారం అయితే మొగ్గ చూపుతున్నట్లు సాక్షాత్తు అధికార యంత్రాంగమే చెబుతున్న మాట ఇటువంటి పేదోడు బియ్యం రహస్యంగా తరలింపులో అనేకమంది అధికారులు చేతు వాటాలు సైతం ఉన్నాయన్నది నగ్నసత్యం అధికార యంత్రాంగం పేదోడికి పని చేయాల్సి సమయం ఆసన్నమైనప్పుడు మాత్రం తమ సమయపాలన పాటిస్తారే తప్ప ఇటువంటి అక్రమాలకు పాల్పడే సమయంలో వారికి మాత్రం సమయపాలన ఉండదని నేటికీ అందరికీ తెలిసినదే కరీంనగర్ నల్గొండ రంగారెడ్డి వరంగల్ నుండి యదేచ్చగా పదుల సంఖ్యలో అక్రమ బియ్యం లారీలు రవాణాలు జరిపిస్తున్న ఇటు రెవెన్యూ యంత్రాంగం గాని సివిల్ సప్లై కానీ ఏసీఎస్ఓ శాఖ గాని విజిలెన్స్ ఎంఫోర్స్మెంట్ గాని తనిఖీలు తూతూ మంత్రంగా కొనసాగుతుంటాయి. నిజానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చినప్పుడు మాత్రమే తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహిస్తున్న సందర్భంలో ప్రజాప్రతినిధుల నుండి చరవాణిలో ఓ సమాచారం రావడంతో ఇదేమి లేదు అంతా ఖచ్చితమే అంటూ మీడియాను సైతం నమ్మించి యదేచ్చిగా వారు అట్టు బియ్యాన్ని తమ ఆధ్వర్యంలోని విక్రమార్కుల( గోడమ్) నిల్వల ప్రదేశంలో అవసరమైతే దగ్గరుండి సకల సౌకర్యాలను ఏర్పాటు చేసి బియ్యాన్ని దిగుమతులు చేపిస్తుంటారు ఇది ప్రజాస్వామ్యంలో జరుగుతున్న తంతు. శనివారం అశ్వరావుపేట పట్టణంలోని ఆర్టీవో చెక్ పోస్ట్ నందు సుమారు పది లారీల బియ్యాన్ని గుర్తించిన అధికార యంత్రాంగం అటువంటి బియ్యం రేషన్ బియ్యం కాదు అంటూ యదేచ్చగా సరిహద్దు ప్రాంతాన్ని సైతం తరలించిన ఘటన పై నియోజకవర్గం అంతా పలు అనుమానాలకు దారితీసింది ఇటువంటి బియ్యం నిజానికి ప్రభుత్వాన్నిదా! లేక ప్రైవేటు మిల్లర్లదా ! అన్న సందేహం పలు మీడియా లోనే కాకుండా యావత్తు నియోజకవర్గం ప్రజల్లో కలుగుతుంది.

**పట్టుబడిన పది లారీల బియ్యం ప్రైవేటు వ్యక్తుల దా!లేక ప్రభుత్వాన్నిదా !**

కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పట్టణ సమీపంలో ఉన్న తెలంగాణ ఆంధ్ర సరిహద్దు చెక్ పోస్ట్ నందు సివిల్ సప్లై ఎంఫోర్స్మెంట్ రాఘవేందర్ రావు బృందం మరియు ఎస్ సి ఎస్ ఓ వరద రాజ్ బృందం ఓ ఎస్ డి ఎఫ్ టీము వంటి అధికారులు చాకచిక్కంగా పట్టుబడిన 8 లారీల బియ్యం నిజానికి ప్రభుత్వానికి సంబంధించిన సరుక లేక ప్రైవేటు వ్యక్తుల సరుకు అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి నిజానికి ప్రైవేటు వ్యక్తుల బియ్యం అయితే ఒకేసారి పట్టుబడిన 8 లారీలల్లో కేవలం నాలుగు లారీల సరుకు మాత్రమే ధ్రువీకరణ పత్రాలు సక్రమంగా ఉన్నాయని అధికారులు ఎందుకు తేల్చారు మిగిలిన నాలుగు లారీల సరుకు ధ్రువీకరణ పత్రాలు లేవని బార్డర్ చెక్ పోస్ట్ నందు నిలుపుదల ఎందుకు చేసినట్లు. వంటి సందేహాలు అనేకంగా ఉన్న నిగ్గు తేవాల్సిన అధికార యంత్రాంగం ఎందుకు నిమ్మకు నీరునట్లు వ్యవహరిస్తున్న తీరు అందర్నీ ఆశ్చర్యకరంగా గురి చేసింది.

**లక్షల కింటాల ధాన్యాన్ని బియ్యం గా మార్చేది రైస్ మిల్లర్లైనా ?**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు రైతన్నలకు చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ముఖ్యమంత్రి మరియు మంత్రులు అనేక ప్రకటనలు చేయడం జరిగింది. ఇటువంటి సందర్భంలో అధికార యంత్రాంగం సైతం లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని డ్వాక్రా సంఘాలు మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ద్వారా విక్రయాలు జరిపి ప్రభుత్వ విధించిన టార్గెట్ ను పూర్తి చేయడం జరిగింది ఇటువంటి సందర్భంలో పంటలు పండించిన రైతులు ధాన్యాన్ని కొందరు బడా బాబుల మిల్లర్ల పనితనాన్ని బట్టి మెట్రిక్ టన్నులను నిర్ణయించి మిల్లర్ల యాజమాన్యం వద్దనుండి హామీ పత్రాలు మరియు డిపాజిట్లను సేకరించి వారికి ధాన్యాన్ని ముట్ట చెప్పింది ప్రభుత్వం. ఇటువంటి సంఘటనలో కొందరు మిల్లర్లు ప్రైవేటు వ్యక్తుల వద్ద నుండి ధాన్యాన్ని సేకరించి ప్రభుత్వానికి చెల్లించాల్సిన మెట్రిక్ టన్నుల బియ్యం ఆడించి సరఫరాకు సిద్ధపడే సమయంలోనే అప్పటికే నిల్వచేసిన రేషన్ బియ్యాన్ని పాలిష్ చేసి సన్నబియంగా మార్చి ప్రభుత్వానికి అందించాల్సిన బియ్యం స్థానంలో వీటిని ప్రభుత్వానికి అందించడం సర్వసాధారణమైంది.

నిత్యం పదుల సంఖ్యలో బియ్యం రవాణా జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం తెలంగాణ రాష్ట్రానికి ముఖద్వారమైన అశ్వరావుపేట సరిహద్దు ప్రాంతం ఆంధ్ర కలిసి ఉండటంతో వరంగల్, కరీంనగర్, నల్గొండ, రంగారెడ్డి డిస్ట్రిక్ట్. వంటి ప్రాంతాల నుండి వందల సంఖ్యలో తెలంగాణ ప్రాంతమైన అశ్వరావుపేట పట్టణ



సమీపాన ఉన్న చెక్ పోస్ట్ నుండి ఆంధ్ర కి తరలిపోవడం నిత్యం ఒక ఆనవాయితీగా వస్తుంది ఇటువంటి రవాణా జరిపే సమయంలో అధికార యంత్రానికి సమాచారం వచ్చినప్పటికీ తూతూమంత్రగా తనిఖీలు నిర్వహించి సాగనంపటం అలవాటుగా మారింది ఇటువంటి సందర్భంలో అధికార యంత్రాంగానికి భారీ స్థాయిలో ముడుపులు చేరుతున్నాయని అందువల్లనే సరిహద్దు ప్రాంతంలోని చెక్ పోస్ట్ నందు తెలంగాణ రాష్ట్రంలోని ఏ జిల్లా నుండి ఏ మండలాల నుండి రవాణా జరిపే వాహనాలను తనిఖీలు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని తెలుస్తుంది చెక్ పోస్ట్ నందు ఏర్పాటుచేసిన( సిసి కెమెరాలు) నిఘా నేత్రాలు సైతం పనిచేయవన్నది నగ్నసత్యం దీనికి అధికారులే పనిచేయకుండా ఉండేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని నియోజకవర్గంలోని ప్రజలు భారీ స్థాయిలో విమర్శలను కొనసాగిస్తున్నారు. నిజానికి శనివారం నాడు 8 లారీల బియ్యం రవాణాలో నాలుగు లారీల బియ్యం సక్రమంగా ఉందని చెప్పటం నాలుగు లారీల బియ్యం సక్రమంగా లేదని చెప్పటం వంటి విధానాల వెనక రాజకీయ నాయకుల లేక బడా బాబుల లేక మిల్లర్లు ఇటువంటి దందాలకు పాల్పడుతున్నారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి ఏది ఏమైనా పేదోడు రేషన్ బియ్యం అంటే అందరికీ అలిసే అన్నట్లుగా వ్యవహరిస్తున్న తీరు యావత్తు రాష్ట్రాన్ని కుదిపేస్తుంది శనివారం పట్టుబడిన లారీల దాడుల్లో విజువల్స్ ఎంఫోర్మెంట్ బృందం ఏ, సి ,ఎస్ ,ఓ .వరదరాజు బృందం ఓ, ఎస్, డి, ఈ, టి, ఎఫ్. టీము సుమారు పదిమంది అధికారులు పాల్గొన్నట్లు తెలుస్తుంది

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# ఉచిత కంటి వైద్య శిబిరం...



మల్లాపూర్ మార్చ్ 01 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రంలో సోమవారం రోజున అనగా మార్చి 3 తేదీన కన్యక పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో ఉచిత కంటి వైద్య శిబిరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నందున కంటి సమస్యలు ఉన్నవారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ తో సోమవారం ఉదయం 9 గంటలకు రాగలరు సమస్య ఉన్నవారికి వెంటనే బస్సు సహాయంతో రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించి ఆపరేషన్ చేస్తారు. కావున ఇది గమనించి ఈ విషయం తెలిసిన వారు చుట్టుపక్కల గ్రామాల వారికి కంటి సమస్య ఉన్నవారికి తెలియజేసి సోమవారం రోజున లయన్స్ క్లబ్ శిబిరానికి రాగలరని కోరుతున్నాం.

# వలిగొండలో టియుడబ్ల్యూజే (ఐజెయు) సభ్యత్వం నమోదు

**- ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పడమటి దామోదర్ రెడ్డి .**

**- ప్రెస్ క్లబ్ అధ్యక్షుని శాలువాతో సన్మానించిన కమిటీ సభ్యులు.**



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి1.వలిగొండ మండల కేంద్రంలో నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం స్థానిక యూనియన్ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు దూలం శ్రీనివాస్, మండల అధ్యక్షులు పడమటి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం విజయవంతంగా పూర్తి అయింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కుల సాధన కోసం యూనియన్ ఎన్నో పోరాటాలు చేసిందని ముమ్ముందు కూడా జర్నలిస్టుల హక్కుల కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, బొడిగె మధుబాబు,పల్సం మైసయ్య, పి రాజయ్య,జి బాలరాజు, వై సత్యనారాయణ రెడ్డి పల్లం బాలరాజు, జి అచ్చయ్య, ఆర్ మల్లేశం, కె శ్రీశైలం, యం వెంకటేశం, ఎన్ వలి, బి సంతోష్, బి మధు, డి గోపి, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా నిర్వహించాలి

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్...**



తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి:టర్మీడియట్ వార్షిక పరీక్షలు సజావుగా, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు తావివ్వకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్టుమెంటల్ అధికారులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 5 నుండి 25 వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరుగుతున్న దృష్ట్యా పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. ఇప్పటికే జిల్లా సమన్వయ కమిటీ సమావేశం సంబంధిత అధికారులతో నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 38 కేంద్రాలలో 18,469 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, ఇందులో మొదటి సంవత్సరంలో 8743 మంది, ద్వితీయ సంవత్సరంలో 9726 మంది పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, విద్యుత్ సరఫరా, మెడికల్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, సూపరింటెండెంట్ రూంలో సీసీ టీవీ ఏర్పాటుచేయాలని తెలిపారు. ఏరోజు కారోజు ప్రశ్నపత్రాలు పోలీస్ స్టేషన్ నుండి బందోబస్తుతో తీసుకరావాలని తెలిపారు. ఇన్విజిలేషన్ డ్యూటీ లు ప్రక్క మండలం నుండి వేయాలని సూచించారు. పరీక్షలు ప్రశాంతంగా, ఎలాంటి సమస్య తలెత్తకుండా నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖాధికారి షేక్ సలాం, పరీక్షల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పట్టించుకోని పంచాయితీ కార్యదర్శిని విధుల నుండి తొలిగించాలి

**- బీఎస్పీ మండల ఉపాధ్యక్షులు జక్కా వెంకటేష్**



దుమ్ముగూడెం, మార్చి 01 (తెలంగాణ పత్రిక) బహుజన్ సమాజ్ పార్టీ దుమ్ముగూడెం మండలంలో పరిధిలో ఉన్న రేగుబల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి అధికారి ప్రజలు పడుతున్న ఇబ్బందులను, ప్రజా సమస్యలు ఏమాత్రం పట్టించుకోవడంలేదని, ప్రజలకు జవాబుదారీ తనంగా ఉండడం లేదని బహుజన్ సమాజ్ పార్టీ దుమ్ముగూడెం మండల ఉపాధ్యక్షులు జక్కా వెంకటేష్ ఆరోపించారు. పంచాయతీ పరిధిలో సుమారుగా నాలుగు కరెంటు స్తంభాలకు లైట్లు వెలగడం లేదని, గత రెండు వారాలుగా పార్టీ ఆధ్వర్యంలో ప్రజలు అధికారికి చెబుతున్నా ఏమాత్రం పట్టించుకోవడంలేదన్నారు. మూలమలుపులో ఈ స్తంభాలు ఉన్నాయని దాని కారణంగా అక్కడ లైటు వెలగక పోవడం వల్ల యాక్సిడెంట్లు జరిగే అవకాశం ఉందన్నారు. ప్రజల ప్రాణాలు పట్ల ఏమాత్రం జాగ్రత్త లేకుండా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని, అధికారుల నిర్లక్ష్యానికి ప్రజలు ప్రాణాలు కోల్పోవాలా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పంచాయతీ కార్యదర్శులు కరెంటు బల్బు వేయడానికి 2 వారాలు పడుతుందా అని ఎద్దేవా చేశారు. తక్షణమే ప్రజా సమస్యల పట్ల ప్రజల ప్రాణాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రేగుబల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని, ఉన్నతాధికారులు స్పందించి పంచాయతీలో వెలగనటువంటి కరెంట్ స్తంభాలకు నూతన బల్బులు పెట్టాలని డిమాండ్ చేశారు.

# ఏబిసిడి వర్గీకరణకై ప్రాణ త్యాగం చేసిన అమరులకు ఘననివాళులు





సూర్యాపేట జిల్లా బ్యూరో, మార్చి 01 (తెలంగాణ పత్రిక )సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో మ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు హుజూర్ నగర్ మండల అధ్యక్షుడు మెరీగ మట్టపల్లి మాదిగ అధ్యక్షతన మాదిగ అమరవీరులకు నివాళులు అర్పించినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు గోపి మాదిగ హాజరై అమరుల వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఐదు నిమిషాలు మౌనం పాటించి అనంతరం మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమ పోరులో అసువులు బాసిన అమరవీరులు వారు ఉద్యమానికి అందించినటువంటి సేవను గుర్తు చేసుకున్నారు,వారి ప్రాణ త్యాగాల వల్ల ఆగస్టు ఒకటవ తారీఖున సుప్రీంకోర్టు తీర్పురావటం షమీ అత్తర్ ఏకసభ్య కమిషన్ రిపోర్ట్ ఇవ్వడం ఇచ్చిన రిపోర్టులో లోపాలు ఉండటం వలన ఫిబ్రవరి 10వ తారీఖున జరగవలసిన వర్గీకరణ వాయిదా వేసి మార్చి 10 తారీకు లోపాలు లేనటువంటి వర్గీకరణను ప్రవేశపెట్టాలని అప్పుడే ఎస్సీల్లో ఉండబడే అందరికీ సమన్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ బాలాజీ పవర్,ఎం జె ఎఫ్ హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు బయ్యారపు రవీంద్ర, సూర్యాపేట జిల్లా ఎంజెఎఫ్ సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్, హుజుర్ నగర్ మండలం ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి చడపంగు విజయ్ మాదిగ, గ్రామ శాఖ అధ్యక్షులు పేరుపంగు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# సౌదీలో జగిత్యాల జిల్లా వాసి దారుణ హత్య



కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 1జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం పోశానిపేట గ్రామానికి చెందిన గుంట హనుమంతు 40 అనే వ్యక్తి సౌదీలో శుక్రవారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు హనుమంతు బతుకుదెరువు నిమిత్తం సౌదీలోని జుబెల్ లో ఓ కంపెనీలో లేబర్ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు అయితే ఇంతలో ఏం జరిగిందో తెలియదు కానీ గదిలో ఇద్దరు వ్యక్తుల మధ్య తలెత్తిన వివాదం హనుమంతు హత్యకు దారి తీసినట్లు సమాచారం కాగా హత్య చేసిన నిందితుడు పరార్ లో ఉన్నట్టు సమాచారం ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది హనుమంతు మృతితో పోసానిపేట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి మృతునికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు

# కుక్కల దాడిలో మూడేళ్ల బాలుడికి తీవ్ర గాయాలు



కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 1 జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం సిరికొండ గ్రామానికి చెందిన కందరి శ్రీయాన్స్ అనే మూడేళ్ల బాలుడు పై కుక్కలు దాడి చేయడంతో తీవ్ర గాయాలు అయినట్లు గ్రామస్తులు తెలిపారు బాలుడు శుక్రవారం సాయంత్రం ఇంటి ముందు ఆడుకుంటుండగా కుక్కలు దాడి చేసి మెడపై గాయపరిచాయి బాలు నుంచి చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు గ్రామంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని గ్రామ ప్రజలు కుక్కల బెడదను నివారించాలని కోరుతున్నారు

# ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో టియుడబ్ల్యూజే (ఐజెయు) సభ్యత్వం నమోదు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్ 01ఆలేరు మండల కేంద్రంలో నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం స్థానిక రహదారి బంగ్లాలో జిల్లా ఉపాధ్యక్షులు తోట మల్లయ్య,మండల సభ్యత్వ ఇన్చార్జి,కందుల శ్రీనివాస్,మండల అధ్యక్షులు మహమ్మద్ ఖుర్షీద్ పాషా,ప్రధాన కార్యదర్శి ముల్లెక్కల రవి కుమార్ ఆధ్వర్యంలో శనివారం విజయవంతంగా పూర్తి అయింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వం ఇంటి స్థలాలలో పాటు,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేయించాలన్నారు.జర్నలిస్టుల హక్కుల సాధన కోసం యూనియన్ ఎన్నో పోరాటాలు చేసిందని ముమ్మందు కూడా జర్నలిస్టుల హక్కుల కోసం కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మూటకొండూరు మండల భాద్యులు సురుపంగా శ్రీనివాస్,షేఖ్ ఉస్మాన్ ,జిల్లా,మండల కమిటీ నాయకులు కోరుటూరి ఉపేందర్,ఎర్ర జాన్సన్ ,భైరి విశ్వనాథం,మంచన మల్లేశం,మల్లిగారి శ్రీనివాస్,యెర్రోజు రాజు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తూ.... త్యాగాల సాక్షిగా వర్గీకరణ సాధిస్తాం ఎంఎస్పి ఎమ్మార్పీఎస్



వర్ధన్నపేట, మార్చి 1 (తెలంగాణ పత్రిక):- వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద మార్చి ఒకటో తారీఖున మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య మాదిగ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ధర్మయ్య మాదిగ హాజరై మాట్లాడుతూ. ఈరోజు మనము ఏ బి సి డి వర్గీకరణ అనే మన పిల్లల జీవితాలను 100 తరాల వరకు బాగుపరిచే వర్గీకరణను మనం చూస్తున్నాం కానీ ఈ వర్గీకరణ కొరకు వారి జీవితాలను ఫణంగా పెట్టి అమరులైనారు కాబట్టి వీరిని ప్రతి సంవత్సరము మార్చి ఒకటో తారీఖున మన మాదిగ పల్లెలో ఎవరున్నా లేకపోయినా ప్రతి ఒక్కరూ మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవాలని మన మాదిగ జాతి భావితరాల కోసం వారి ప్రాణాలను ఫణంగా పెట్టడం జరిగింది అందుకే ఈ యొక్క ఏబిసిడి వర్గీకరణ ను అమరవీరులకు అంకితం చేయడం జరిగిందని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత జంగిలి బాబన్న మాదిగ అంబేద్కర్ యువజన సంఘం టౌన్ ప్రెసిడెంట్ జిల్లా శ్రీనివాస్ మాదిగ బొట్ల జితేందర్ మాదిగ చిన్న పెల్లి దేవేందర్ మాదిగ, బోట్ల కనకరాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాదిగ ఐక్య సంఘం మండల అధ్యక్షులు భాస్కర్, వీరపాక వెంకన్న మాదిగ చిర్ర సుమన్ మాదిగ బోట్ల పెద్దవెంకటేశ్వర్లు మాదిగ, గద్దల పరమేష్, పసుల హరిప్రసాద్ మాదిగ, మైనార్టీ మండల నాయకులు పాషా చిన్న పెల్లి శివ కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మోడీతోనే వరంగల్‌కు విమానాశ్రయం..

**- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పాపారావు.**



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి1: వరంగల్ జిల్లాలోని మామునూరుకు విమానాశ్రయం ప్రధానమంత్రి మోడీతోనే సాధ్యమైందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నల్లాని పాపారావు హర్షం వ్యక్తం చేశారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..తెలంగాణలో రెండవ విమానాశ్రయం మన ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏర్పాటు కావడంతో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.రాష్ట్ర అభివృద్ధికి బిజెపి చిత్తశుద్ధితో కృషి చేస్తుందనడానికి విమానాశ్రయమే నిదర్శనం అన్నారు. బిజెపి పై కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు చేసే విమర్శలు నమ్మవద్దన్నారు.మచ్చలేని అవినీతి రహిత ప్రభుత్వం బిజెపితోనే సాధ్యమన్నారు.

# ఇండో నేపాల్ క్రికెట్ ఛాంపియన్ షిప్ లో కప్ గెలిచిన జే.ఎం.జే విద్యార్థులు




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్ 01ఇండో నేపాల్ టి - 10 క్రికెట్ ఛాంపియన్ షిప్ లో ఫిబ్రవరి 17 మరియు 18వ తేదీలలో జరిగిన టి - 10 క్రికెట్ లో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జే.ఎం.జే ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థులు పాల్గొని ఇండియా తరుపున ఆడి ఇండో నేపాల్ పై ఘన విజయం సాధించి కప్ మరియు గోల్డ్ మెడల్ సాధించారు.ఇండియా తరుపున ఆడిన విద్యార్థులలో పి.చంద్ర తేజ్, వి.ప్రేమ్ తేజ్ మరియు ఎం.సంతోష్ లు ఉన్నారు.అలాగే బాలికలు వికారాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొని విజయం సాధించారు.ఈ కబడ్డి పోటీలో పాల్గొన్న వారిలో ఏ.వేద సంహిత,తహసీన మరియు కే.అనుష లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆ యొక్క పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్.జయ భార్గవి వారికి అభినందనలు తెలియజేసి కప్,మెడల్స్ మరియు సర్టిఫికెట్ల ను ప్రధానం చేశారు.భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు ఎదగాలని,ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు.ఉపాధ్యాయులు మిత్రులు శ్రేయోభిలాషులు బంధువులు వారందరికీ అభినందనలు తెలియజేశారు.

# స్వాధీనం చేసుకున్న భూములను పేదలకు ఇవ్వండి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం డిమాండ్**

సిరిసిల్ల టౌన్ మార్చ్ 1 (తెలంగాణ పత్రిక) సిరిసిల్ల లో అమృత లాల్ శుక్ల కార్మిక భవన్లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూశం రమేష్, సిపిఎం సిరిసిల్ల పట్టణ కార్యదర్శి అన్నల్దాస్ గణేష్ తో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు ఇచ్చిన ఆరు హామీలు జిల్లాలో పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వ పదేళ్ల కాలంలో పేదలకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదని విమర్శించారు. ఈ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వడంలో కాలయాపన చేస్తుందని అన్నారు. మహాలక్ష్మి పథకం కింద 2500, అందరికీ పింఛన్లు నాలుగు వేలు ఇస్తామని హామీ ఇచ్చారని అమలు కావడం లేదన్నారు. జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో అక్రమంగా ఆక్రమించుకున్న భూములను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో తిరిగి స్వాధీనం చేసుకోవడం ను సిపిఎం పార్టీ స్వాగతిస్తుందన్నారు. ఆ భూములను ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని కలెక్టర్ దృష్టికి తెచ్చామని వెల్లడించారు. ప్రస్తుతం 300 ఎకరాలు సమకూరిందని, ఇక ఆలస్యం చేయకుండా ఇంటి స్థలాలు నిరుపేదలకు అందించాలని డిమాండ్ చేశారు. సిరిసిల్ల మున్సిపల్ అధికారులు పన్నులు వసూలు చేయడంలో తీసుకుంటున్న శ్రద్ధ వీధిలైట్లు ఏర్పాటు చేయడంలో చూపడం లేదని విమర్శించారు. ప్రజలు రాత్రి వేళల్లో ఇబ్బంది పడుతున్నారని డిమాండ్ చేశారు. ఇంటి స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇస్తామని సర్వే చేసి, గత ప్రభుత్వంలో ఎలాగైతే అనర్హులను గుర్తించారో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కూడా అనర్హులని ప్రకటించారని పేర్కొన్నారు. గ్రామ సభలలో పేర్లు రానివారు మళ్లీ దరఖాస్తు చేస్తే తిరిగి సర్వే చేస్తామని చెప్పిన అధికారులు దాటవేసే దూరంలో ఉన్నారని వివరించారు. ఇందిరమ్మ పథకం అమలులో అధికారులు ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించి అనర్హులకు ఇచ్చేలా చూస్తున్నారని ఈ సర్వేపై కలెక్టర్ మరోసారి సమీక్ష జరపాలని క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని కోరారు. పట్టణంలో బార్లు, వైన్సులు ప్రజల రాకపోకలకు ఇబ్బందిని



కలిగిస్తున్నాయని అన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ, జిల్లా నాయకులు నక్క దేవదాస్, సిరిమల్లె సత్యం, ఒగ్గు గణేష్, బెజగం సురేష్, బింగి సంపత్, సందుపట్ల పోచమల్లు పాల్గొన్నారు.

## పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

**-కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్**



తెలంగాణ పత్రిక ప్రతినిధి/ ఖమ్మం కొనిజర్ల మండల కేంద్రంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... తీన్మార్ మల్లన్న ఇటీవల కాంగ్రెస్ పార్టీ లో ఉంటూ ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ఆయన సస్పెన్షన్ ను పార్టీ నిర్ణయాన్ని స్వాగతిస్తూ గౌరవిస్తున్నమన్నారు. పార్టీనీ అప్రతిష్టపాలు చేసే వారు ఎంతటి వారినైనా సంహించేది లేదన్నారు. ఈ సందర్భంగా తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీనీ ఏ ఒక్కరూ అప్రతిష్టపాలు చేయడం కానీ, అగౌరవపర్చడం కానీ చేస్తే ఊరుకునేది లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ లేకపోతే తీన్మార్ మల్లన్న ఎక్కడ ఉండేవారో తెలుసుకోవాలన్నారు.

# ప్రభుత్వం పంటల బీమా పథకం అమలు చేయాలి

**- రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు మారెడ్డి రామలింగా రెడ్డి**

సిద్దిపేట, మార్చి 01 తెలంగాణ పత్రిక:పంట నష్టం జరిగినప్పుడు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందించే విధంగా ప్రభుత్వం పంటల బీమా పథకం అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రైతు రక్షణ సమితి అధ్యక్షులు మారెడ్డి రామలింగారెడ్డి అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ రైతు రక్షణ సమితి నాయకులు మాట్లాడారు. వరి పంటకు దోమపోటు, అగ్గి తెగులు, వడగండ్ల వారాలతో కోలుకోలేని విధంగా రైతులకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందని, పంట బీమా అమలు చేయకపోవడం వల్ల అప్పుడు




రైతులు ఎంతో నష్టపోయారని గుర్తు చేశారు. పంటల బీమా పథకం అమలులో ఉంటే రైతు ప్రభుత్వం దయదాక్షిన్యాల పైన ఆధారపడాల్సిన అవసరం లేకుండా తన హక్కుగా పూర్తి నష్టపరిహారం పొందుతాడని పంటల బీమా పథకం కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పంటల వల్ల నష్టంతో రైతు ఆత్మహత్యలు ఆగడం లేదన్నారు. రాష్ట్రంలో పంట రుణమాఫీ పూర్తిగా కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా పంట నష్టం జరిగినప్పుడు రైతులను పూర్తి స్థాయిలో ఆదుకునే చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు పన్యాల విష్ణువర్ధన్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రాం రెడ్డి, దేవేందర్ రెడ్డి, మొత్కె లక్ష్మయ్య, యాదం రావు, సంతోష్ రెడ్డి, భూపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ బీర మల్లయ్య పై దాడిని ఖండిస్తున్నాం...

**- యాదవ సంఘం రాయికల్ మండల అధ్యక్షులు వాసరి రవి యాదవ్...**



రాయికల్ మార్చి 1(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి): రాయికల్ మండలంలోని రామారావు పల్లే కు చెందిన మాజీ సర్పంచ్ బీర మల్లయ్య పై శుక్రవారం సాయంత్రం ఊరి పొలిమేరు లో బ్రిడ్జి వద్ద ముగ్గురు గుర్తు తెలియని దుండగులు దాడి చేయడం శోచనీయమని,అట్టి దాడిని రాయికల్ మండల యాదవ సంఘం ఖండిస్తున్నదని మండలం శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వాసరి రవి యాదవ్, లాల్ చావ్లా రాజేశ్ యాదవ్ లు ఒక ప్రకటనలో తెలిపారు.అట్టి గుర్తు తెలియని వ్యక్తులను, దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని, ఇలాంటి దాడులు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమైనవి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు రెబ్బాస్ మల్లయ్య యాదవ్, దంటిక రాజేశం యాదవ్,ఆసరి మల్లేష్ యాదవ్,గడ్డం మల్లారెడ్డి యాదవ్,కొమురయ్య యాదవ్, శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్.ఆర్.ఎస్.అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**- అనధికార లే ఔట్ల క్రమబద్ధికరణకు అవకాశం**
**- ఈ నెల 31వ తేదీలోగా చేసుకుంటే 25 శాతం రాయితీ**
**- కలెక్టరేట్ లో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు**

సిరిసిల్ల, మార్చి01,(తెలంగాణ పత్రిక)అనధికార లే ఔట్ల క్రమబద్ధికరణకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఈ నెల 31వ తేదీలోగా చేసుకుంటే 25 శాతం రాయితీ ఇస్తుంది. జిల్లాలోని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపినారు.ఎల్.ఆర్.ఎస్ – 2020 క్రింద రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 25 లక్షల దరఖాస్తులు వచ్చాయి. గత సెప్టెంబర్ 2024 లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం కొన్ని దరఖాస్తుల క్రమబద్ధీకరణ అయింది. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుంది. ఎల్ఆర్ఎస్ ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని తెలిపారు. లక్షా 90 వేల వరకు ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఆమోదించే వాటికి మార్చి 31వ తేదీ వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములో 25% మినహాయింపు ఉంటుంది. సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణయిత నమూనాలో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరిస్తారు. 42వేలకు పైగా దరఖాస్తులు..క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలి. ఈ నెల 31వ తేదీ వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలి. జిల్లాలో 42,942 దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. అందులో 27,170 దరఖాస్తులు ప్రాసెస్ చేయబడినవి. ఇంకా 15,772 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి.పరిశీలన ప్రారంభం 2020 సంవత్సరంలో రూ 1000/- కట్టి ఎల్ఆర్ఎస్ లో దరఖాస్తు చేసుకున్న వారి అర్జీల పరిశీలన ప్రారంభమైంది. తమ ప్లాటు రెగ్యులరైజ్ చేసుకునే వారికి ప్లాటు రిజిస్ట్రేషన్ చేసుకున్న వాటి వాల్యుయేషన్ ప్రకారం ఎల్ఆర్ఎస్లో దరఖాస్తు ఫీజు వేస్తారు. దీంతో ఎల్ఆర్ఎస్లో దరఖాస్తు చేసుకున్న వారికి లాభం జరుగుతుంది. 2020 సంవత్సరంలో అప్లికేషన్ చేసుకున్నవారు తమ తమ పురపాలక, సంబంధిత కార్యాలయాల్లో సంప్రదించి తమ ప్లాటును రెగ్యులైజ్ చేసుకోగలరు. ఇబ్బందులు, అనుమానాలు నివృత్తి చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్.. అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణలో ఏమైనా ఇబ్బందులు, అనుమానాలు నివృత్తి చేసేందుకు రాజన్న



సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో 18002331495 టోల్ ఫ్రీ నెంబర్ ను అందుబాటులో ఉంటుంది. ప్రభుత్వ పని దినాల్లో ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 05.00 గంటల వరకు సేవలు అందిస్తారు.అనధికార లే ఔట్ల క్రమబద్దీకరణకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఏమైనా అనుమానాలు, ఇబ్బందులు ఎదురైతే టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలి. జిల్లాలోని అర్హులైన వారందరూ గడువులోగా తమ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకోవాలి.

## అమరుల త్యాగ ఫలితం వర్గీకరణ చట్టం



**- ఎమ్మార్పీఎస్ వెంకన్న.**

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 1: అమరుల త్యాగ ఫలితం మూలంగానే త్వరలో వర్గీకరణ చట్టం రాబోతోందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తూల్ల వెంకన్న అన్నారు. మందకృష్ణ పిలుపుమేరకు మాదిగ అమరుల దినోత్సవం స్థానిక అంబేద్కర్ సెంటర్లో అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించి శనివారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్,మాదిగ ఉపకులాల నాయకులు వంగాల ఈశ్వర్,జిలకర యాలాద్రి,మాతంగి హరీష్,హెచ్ అశోక్, గాదె కృష్ణ,హెచ్ రవి,ఎల్లయ్య,హెచ్ వెంకన్న,బొల్లంపల్లి మధు, తూల్ల సైదులు,తూల్లయాకయ్య,గుజ్జునూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వీరులకు మరణం లేదు.. జగతి ఉన్నంతకాలం మనమధ్య సజీవంగా ఉంటారు


**- ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ**

ధర్మసాగర్ మార్చి1(తెలంగాణ పత్రిక): శనివారం ధర్మసాగర్ మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద మార్చి 1 మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సోంపల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరులకు నివాళు లర్పించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగలు విచ్చేసి అమరులకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీరులకు మరణం లేదని జగతి ఉన్నంతకాలం సజీవంగా బ్రతికి ఉంటారని మాదిగ అమర వీరులారా జాతి త్యాగ ధనులారా మీ త్యాగాలను జాతి ఎన్నటికీ మరువదని మీ పోరాట స్ఫూర్తిని ఎన్నటికీ విడువదని మీరు చిందించిన నెత్తుటి చుక్కల సాక్షిగా ఎస్సి వర్గీకరణను సాధించామని అది సంపూర్ణంగా ఉండేలా జాతి కోసం సమాజ హితం కోసం మాన్యులు మందకృష్ణ మాదిగ సారధ్యంలో మీ యాదిలో ఆశయాల దారిలో శ్రమిస్తాం భవిష్యత్తు తరాలకు మీ త్యాగాలను చరిత్రగా అందిస్తామని మాదిగ అమరులైన తెలబండ్ల రవి మాదిగ సిద్రా నాగేశ్వరరావు మాదిగ మీరా



సాహెబ్ మాదిగ గింజారపు ప్రభాకర్ మాదిగ పొన్నాల సురేందర్ మాదిగ నడిమింద్ల దామోదర్ మాదిగ ములుగు మహేష్ మాదిగ దర్శనాల భారతి మాదిగ పెద్దాడ ప్రకాష్ రావు మాదిగ నకిరేకంటి యాకయ్య మాదిగ పాముల సుబ్బయ్య మాదిగ వేల్పుల సూరయ్య మాదిగలకు జోహార్లు అర్పించారు.యుద్ధం చేస్తూ అమరత్వం పొందిన వాళ్ళు కొందరైతే ఎందరో పోరాట వీరులు ఉద్యమిస్తూ అనారోగ్య కారణాల రీత్యా అసువులు బాశారనీ వారందరికీ నివాళులు అర్పిస్తున్నామని 30 ఏండ్లు ఒక తరం ఈఉద్యమంలో భాగమై మందకృష్ణన్న పిలుపు మేరకు వీరంతా శ్రమించారని వారందరికీ ఉద్యమ జేజేలు పలుకుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎండి శంషుద్దీన్ ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు మాచర్ల బాబు విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు చిలుక రాజు మాదిగ మండల ప్రధాన కార్యదర్శి కొట్టే కళ్యాణ్ మాదిగ మండల నాయకులు గొల్లపెల్లి అనిల్ మాదిగా నక్క రమేష్ మాదిగ కొట్టే శంకర్ మాదిగ బొడ్డు ప్రణయ్ మాదిగ బైరపాక అరవింద్ మాదిగ బరిగల ప్రదీప్ మాదిగ కన్నె పోగు నితిన్ మాదిగ గంగారపు శ్రీధర్ మాదిగ చిలుక అభిలాష్ మాదిగ బట్టు పవన్ మాదిగ చిలుక ఏలియా మాదిగ గంగారపు ప్రభుదేవ్ దామెర సంజీవ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## భారత్ లో ఈరోజు నుండి రంజాన్ మాసం ప్రారంభం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:- 01భారత్ లో ఈరోజు నుండి (మార్చి 2) రంజాన్ మాసం మొదలుకానున్నట్లు ఇస్లాం మతపెద్దలు ప్రకటించారు. శుక్రవారం దేశంలో ఎక్కడా నెలవంక దర్శనం కాకపోవడంతో ఆదివారం నుంచి ఉపవాసాలు చేపట్టనున్నారు. అయితే సౌదీఅరేబియాలో నెలవంక దర్శనం కావడంతో నేటినుంచి అక్కడ రంజాన్ మాసం ప్రారంభం కానుంది.

## "అఖండ హరినామ సప్తాహ"కు అపూర్వ స్పందన...



తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి :పెద్ద కొడప్ గల్ మండలం కాటేపల్లి గ్రామంలో శనివారం ముగిసిన అఖండ హరినామ సప్తాహ కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించింది.శనివారం ఉదయం బాజా భజంత్రీలతో మహిళలు నిండు కలుషాలతో వెంట రాగా విటలేషుని పల్లకి సేవ శోభ యాత్ర గ్రామంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగింది. అడుగడుగున భక్తులు పల్లకి సేవకు భక్తి ప్రవక్తులతో నిండుకడువ నీళ్ళు,పసుపు,కుంకుమ అగరవత్తులు,టెంకాయలు,మంగళ హారతులతో పూజలు చేశారు.అనంతరం వెంకట్ రావ్ దేశాయ్ మహారాజ్ (దేగుల్వాడి) కాల కీర్తన చేశారు.శ్రీ కృష్ణుడి లీలలు వివరించారు.ఆధ్యాత్మిక బోధనలు చేశారు.కీర్తన ముగిసిన తరువాత శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో కీర్తన మహారాజ్ కు నూతన వస్త్రాలు అందించారు.కాలకీర్తన ప్రసాదాన్ని ధనిక, పేద,మహిళలు,పురుషులు అని భేదభావంలు లేకుండా ఒకరికొకరు ఇచ్చుకొని పాదాభివందనాలు చేసుకున్నారు.అఖండ హరినామ సప్తాహ నిర్వాహకులు కీర్తన కారులు,గాయకులు,తబలా మాస్టర్ లు,సంగీత వాయిద్యకారులు,భజన మండలి సభ్యులకు సత్కరించి కానుకలు అందించారు.ఈ కార్యక్రమానికి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు,భక్తులు,భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.అనంతరం అందరికీ అన్న ప్రసాదం అందించారు.

# దివ్యాంగులకు యూ.డి.ఐ.డి నెంబర్ జనరేట్ చేయాలి:: సెర్ప్ సీ.ఈ.వో. దివ్య దేవరాజన్

**- నూతన దివ్యాంగులకు మీ సేవా ద్వారా యూ.డి.ఐ.డి కార్డు దరఖాస్తు**

**- యూనిక్ డిసేబులిటీ ఐ.డి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్**

సిరిసిల్ల, మార్చి 01,(తెలంగాణ పత్రిక)ప్రతి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి నెంబర్ జనరేట్ చేయాలని పంచాయతీరాజ్ కార్యదర్శి దివ్య అన్నారు.శనివారం సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ ల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ మాట్లాడుతూ, దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ బదలు యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ చేయాల్సి ఉంటుందని, సదరన్ సర్టిఫికెట్ నుంచి ఈ కార్డు జారీ కు బదిలీ చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని అన్నారు. దివ్యాంగులకు వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో కూడిన సదరన్ సర్టిఫికెట్ ను యూ.డి.ఐ.డి పోర్టల్ లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా ఇంటి అడ్రస్ కు అందుతుందని ఆమె తెలిపారు. అందులకు విజన్, కుష్టి వ్యాధి గ్రస్తులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూ.డి.ఐ.డి కార్డులు జారీ చేయాల్సి ఉంటుందని అన్నారు.



నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చుని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూడిఐడి జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 28,2025 వరకు జారీ చేసిన సదరన్ సర్టిఫికెట్లతో చేయుట పెన్షన్, ఇతర సదుపాయాలను మన రాష్ట్రంలో దివ్యాంగులు పొందవచ్చుని, ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు తప్పనిసరి అని అన్నారు. మార్చ్ ఒకటి నుంచి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి జారీ చేయడం జరుగుతుందని, వీటి ద్వారానే పెన్షన్ ఇతర సౌకర్యాలు పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న మీసేవ కేంద్రాల నిర్వహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, విఓఏలకు , సీసీలకు ఎంపీడీవోలకు, ఏడిఎంలకు యూ.డి.ఐ.డి దరఖాస్తుల నమోదు పై అవగాహన శిక్షణ అందించాలని అన్నారు. ఆసుపత్రిలో యూ.డి.ఐ.డీ నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు అప్పుడు దివ్యాంగులకు కుర్చీలు త్రాగు నీరు ఇటువంటి వస్తువులు కల్పించాలని అన్నారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ తో సమన్వయం చేస్తూ ప్రస్తుతం అందుబాటులో



ఉన్న వసతులను పరిశీలించి నూతనంగా కావాల్సిన వస్తువుల ప్రతిపాదనలు అందజేయాలని ఆమె కలెక్టర్లకు సూచించారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రి లో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి కార్డు జనరెట్ చేయాలని అన్నారు.ప్రధానమంత్రి కుసుం పథకం కింద సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాలలో స్థలాలను గుర్తించడం జరిగిందని, అక్కడ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు చేసే విధంగా డిపిఆర్లను తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శి సూచించారు. వ్యవసాయ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిధులు, ప్రధానమంత్రి కుసం పథకం వినియోగించుకొని రైతులు మహిళా సంఘాల ద్వారా నడిపేలా చిన్న చిన్న సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళిక బద్ధంగా పని చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈసమావేశంలోడి.ఆర్.డి.ఓ.శేషాద్రి,డి.డబ్ల్యూ.ఓ.లక్ష్మీరాజం,అడిషనల్.డి.ఆర్.డి.ఓ.శ్రీనివాస్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చార్లెట్ హెూం ఆనాధ పిల్లల ఆశ్రమం వ్యవస్థాపకులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు కు జన్మదిన శుభాకాంక్షలు





**- బిషప్ దుర్గం ప్రభాకర్ సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిప్ వర్కింగ్ ప్రెసిడెంట్**

సూర్యాపేట జిల్లా బ్యూరో, మార్చి 01 (తెలంగాణ పత్రిక )సూర్యాపేట పట్టణ కేంద్రం 4వ వార్డు రామకోటి తండా నందు చార్లెట్ హెూం ఆనాధ పిల్లల ఆశ్రమం వ్యవస్థాపక అధ్యక్షులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు కు పూల బొకే శాలువాతో జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిప్ వర్కింగ్ ప్రెసిడెంట్ బిషప్ దుర్గం ప్రభాకర్, చివ్వేంల మండల పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షులు రెవ. గుగులోతు బాలాజీ నాయక్ ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఎంతో మంది ఆనాధ పిల్లలను చేరదీసి నిస్వార్ధ సేవలు అందిస్తూ మానవ సేవయే మాధవ సేవాగా నిరంతరం నిస్వార్ధ ప్రేమను పంచుతూ పేద ఆడపిల్లలకు వివాహాలు చేస్తూ, వరద బాధితులకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణి చేస్తూ ప్రజల, మరియు ప్రభుత్వ మన్ననలు పొందుతున్న చార్లెట్ హెూం ఆనాధ ఆశ్రమం వ్యవస్థాపక అధ్యక్షులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు ఇంకా మరెన్నో జన్మదిన వేడుకలు యేసు క్రీస్తు దయవలన జరుపుకోవాలని వారి కోరాకు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమం లో జాటోత్ దాసు నాయక్, జాటోత్ శంకర్ నాయక్ ఎల్ ఐ సి ఏజెంట్, దుర్గం హెప్సిబా,చార్లెట్ హెూం డైరెక్టర్ జాటోత్ రంగమ్మ తదితరులు పాల్గొన్నారు

## మాదిగ అమరవీరుల యాదిలో...అన్నదానం

**- మాదిగ అమరవీరుల త్యాగాన్ని ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలి**

**- మాదిగ అమరవీరుల త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ సాధన**

**- మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా పేటలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వల్దాస్ జానీ(జే) ఆధ్వర్యంలో అన్నదానం**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 01(తెలంగాణ పత్రిక ):ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కృషితో పాటు అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితమే నేడు మాదిగలు ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం జరిగిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, యాతాకుల రాజయ్యమాదిగ, ఎర్ర వీరస్వామి మాదిగ, జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ , నాయకులు బొజ్జ సైదులు మాదిగలు అన్నారు. మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక కొత్త బస్టాండ్ వద్ద ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వల్దాస్ జానీ(జే) ఆధ్వర్యంలో వద్ద పెద్ద ఎత్తున



అన్నదానం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఏమ్మార్పిస్ జిల్లా నాయకులు వల్దాస్ జానీ(జే) మాట్లాడుతూ మాదిగల 30 సంవత్సరాల కల ఎస్సి వర్గీకరణ సాధనలో ఎంతో మంది మాదిగ లు అమరులయ్యారని వారి జ్ఞాపకార్థం నేడు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.వర్గీకరణ సాధనలో ఆమరులైన మాదిగ అమరవీరులను సంవత్సరంలో ఒక్కసారి కాకుండా ప్రతిరోజు స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి మాదిగపై ఉందన్నారు. జాతి కోసం అమరులైన మాదిగ అమరవీరుల ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మేడి కృష్ణ మాదిగ, ములుగురి రాజు మాదిగ, చెరుకుపల్లి సతీష్ మాదిగ, బొజ్జ వెంకన్న మాదిగ తదితరులు ఉన్నారు.

## ప్రహరీ గోడకు భూమి పూజ...

తెలంగాణ పత్రిక మార్చ్ 1 దండేపల్లి మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం లో రాజుగూడ గ్రామ పంచాయితీ లో ని కుంటల గూడ కట్ట పాఠశాల చుట్టు ప్రహరీ గోడ నిర్మాణానికి పది లక్షల రూపాయలు మంజూరు కాగా, శనివారం రోజున టి. ఎ లు జగన్ ,రామ్ కుమార్ లు భూమి పూజ చేసి పనులను ప్రారభించారు. ఈ కార్యక్రమం లో తాళ్లపేట మాజి ఎంపీటీసీ కంది సతీష్ కుమార్ ,పాఠశాల ఉపాధ్యాయుడు శంకర్ సార్, సాదిక్, గోపతి లక్ష్మయ్య ,కుందారపు చంద్రయ్య, మరినేని భీమయ్య, మహేశ్ ,ఎదుల రామయ్య మరియు స్థానిక మహిళలు పాలుగొన్నారు.,,




## చెక్కపల్లి రహదారిలో ఉన్న పాలంబావిలో వివాహిత మృతదేహం లభ్యం

వేములవాడ మార్చి 01 తెలంగాణ దినపత్రిక అచ్చున్న పల్లి గ్రామానికి చెందిన మ్యాన పల్లవి గా గుర్తింపు ఫైర్ సిబ్బంది సహాయంతో మృతదేహాన్ని బయటకు తీసిన పోలీసులు. మ్యన పల్లవికి మూడు, నాలుగు సంవత్సరాల క్రితం వేములవాడ పట్టణానికి చెందిన మ్యాన శివుడు అనే వ్యక్తితో వివాహం జరిగింది.పల్లవి ని మ్యాన శివుడు, వారి కుటుంబ సభ్యులు తరచూ వేధింపులకు గురి చేస్తూ చిత్రహింసలు పెట్టేవారని బంధువులు వాపోయారు. గతంలో కూడా ఆత్మహత్యకు పాల్పడ్డ పల్లవి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు.





## ప్రతి విద్యార్థి లక్ష్యాలను ఏర్పార్చుకొని లక్ష్య సాధనదిశగా కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) మార్చి1 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:ప్రతి విద్యార్థి లక్ష్యాలను ఏర్పార్చుకొని లక్ష్య సాధనదిశగా కృషి చేస్తూ జీవితంలో ఉన్నంత శిఖరాలను అధిగామించి సమాజం అభివృద్ధికి తోడ్పాడలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బదిలీ పాఠశాలలు మరియు విద్యాశాఖ ములుగు సమన్వయంతో జిల్లాలోని 6 మండలాలలోని 20 పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న బాలబాలికలకు కెరీర్ ఫెయిర్ నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గోని బాలబాలికలకు ఉన్నంత చదువు మరియు కెరీర్ యొక్క ప్రాముఖ్యతను వివరి%శీ%చడం జరిగింది. విద్యార్థి దశలో పదవ తరగతి కీలకమని, జీవితంలో ఎదగాలంటే కమిట్మెంట్, కాన్ఫిడెన్స్, ఫ్లెక్సీ బుల్టి ఈ మూడు విషయాలు దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగాలని కష్టపడితే ఏదైనా



సాధించవచ్చుని అన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యాలను ఏర్పార్చుకొని లక్ష్య సాధనదిశగా కృషి చేస్తూ జీవితంలో ఉన్నంత శిఖరాలను అధిగామించి సమాజం అభివృద్ధికి తోడ్పాడలని సూచించారు. ఈ కార్యక్రమంలో బదిలీ స్కూల్స్ నేహా రానా, ప్రతినిధులు మరియు టీచర్స్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వైద్యులు సమయపాలన పాటించాలి: కలెక్టర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)మార్చి:- 01వైద్యులు సమయపాలన పాటించాలని కలెక్టర్ రాజీవ్ంధీ హనుమంతు సిబ్బందిని ఆదేశించారు. సాలూర మండలకేంద్రంలోని పీహెచ్సీని ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఆయా విభాగాలను సందర్శించి, రోగులకు అందిస్తున్న వైద్య సేవల తీరును పరిశీలించారు. అందుబాటులో ఉన్న మందుల స్టాక్, వైద్యులు, సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. ఇన్ పేషంట్ వార్డును సందర్శించి అందుబాటులో ఉన్న సదుపాయాలను గమనించారు. రోగులను పలుకరించి వారికి అందుతున్న వైద్య సేవల గురించి వాకబు చేశారు. జిల్లావైద్యారోగ్య శాఖ అధికారి ఇటీవలి కాలంలో పీహెచ్సీని సందర్శించారా అని ఆరా తీశారు. పీహెచ్సీలో అన్నిరకాల ఔషధాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. కాగా, శిథిల దశకు చేరుకున్న పీహెచ్సీ పాత భవనాన్ని పరిశీలించిన జిల్లా



పాలనాధికారి, కొత్త భవనం మంజూరు వివరాల గురించి ఆరా తీశారు. వైద్య సేవలకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. కలెక్టర్ వెంట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజ్ కుమార్ తదతరులు ఉన్నారు.

## పెద్దమ్మ తల్లి జాతరకు ఆహ్వానం



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 1:తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో ముదిరాజ్ కుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 7వ %ష్ట్ర%తేది నుండి నిర్వహిస్తున్న పెద్దమ్మతల్లి జాతరకు రావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు తిమ్మాపూర్ మాజి ఎంపీపీ సుదగోని శారద లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్ మాజి వైస్ ఎంపీపీ తుమ్మనపెల్లి శ్రీనివాస్ రావు ని కలిసి ఆహ్వాన పత్రిక అందజేసిన ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షులు గీకూరు మల్లయ్య ఆలయానికి చందా అడగగా 21000/- రూపాయలు శ్రీనివాస్ రావు అందజేశారు, వీరితో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎల్ గౌడ్ గారు 10000/- రూపాయలు చందా అందజేశారు వీరితోపాటు రావుల కృష్ణ గౌడ్ గుంటి మధుకర్,బుర్ర వెంకటేష్ గౌడ్ బీనపల్లి శ్రీనివాస్, సిర్ర సమ్మయ్య, గీకురు రాములు, బీనపల్లి శ్రీనివాస్, కోలకాని వేంకటి, కొలకాని సంపత్, కొలకాని సాయిలు, కొలకాని కొమురయ్య, కొలకాని సాగర్, సిర్ర రాజు, బీనపల్లి పొచమల్లు , బీనపల్లి రాజమల్లు, బీనపల్లి అనీల్, మరియు కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ...



గుండాల, తెలంగాణ పత్రిక: నైతిక విలువలు, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అభ్యసించాలని విద్య ఒక్కటే ఉన్నత స్థానంలో నిలబెడుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంధం. చంద్రకళ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండాలలో శనివారం స్వపరి పాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఒక్కరోజు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజా ప్రతినిధుల పాత్ర పోషించారు. ప్రధానోపాధ్యాయులు గా మేకల సాత్విక, ముఖ్యమంత్రిగా ఎండి.బషీర్, పార్లమెంట్ సభ్యులుగా అన్నెపర్తి చరణ్, శాసనసభ్యులుగా కొడపర్తి మహేష్, జిల్లా కలెక్టర్ గా ఏ కరుణశ్రీ, జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎం ప్రవళిక, మండల విద్యాశాఖ అధికారిగా ఈ తేజశ్రీ, వ్యవహరించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు గొడుగు బాలరాజ్, జే. రామకృష్ణ, కే రవి, ఆర్ భాగ్యలక్ష్మి, ఉపేందర్ రావ్ కృష్ణయ్య, ఎండి నిజం, సిఆర్పి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులు పంపిణీ..

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 1:14 డివిజన్లోని కోహినూరు బ్లాంకెట్ హాల్లో ముస్లిం పేదలకు కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అజీమ్ ఆధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా. 14 డివిజన్ పేద ముస్లిం లకు నిత్యవసర సరుకులు పంపిణి చేశారు వాళ్ల యొక్క దువా నాతో ఉంటుంది దేవుని యొక్క ఆశీర్వాదం నాతో ఉండాలని దేవుని ప్రార్థిస్తూ, ఎటువంటి అవసరం వచ్చిన నేను ఎల్లవేళలా ఆదుకుంటానని కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ అన్నారు. , రంజాన్ మాస సందర్భంగా పేదలకు నెల రోజులకు సరిపడ నిత్యావసర వస్తువులు,25 కిలోల బియ్యం, చక్కెర, నూనె,మిర్చి పౌడర్, చాయ్ పత్తా,ఉప్పు, పప్పు దినుసులు మొదలగు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు అలాగే ప్రతి సంవత్సరం ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా మౌలానా అమ్జద్ ఇమామ్ మస్జిద్ ముసల్లం మాట్లాడుతూ రంజాన్ నెల దాన ధర్మాలు చేసే నెల ఈ నెలలో ఎవరైతే అల్లాహ్ ప్రసన్నత కోసం దాన ధర్మాలు చేస్తారో వారికి అల్లాహ్ ఇహ పర లోకాలలో సాఫల్యం కలుగ జేస్తాడని చెప్పారు.అలాగే అబ్దుల్ ఖదీర్, అబ్దుల్ అజీజ్ మరియు అబ్దుల్ బారీ జాకీర్అబ్దుల్ అజీజ్ అక్సా మజీద్ మేనేజ్మెంట్ కమిటీ ఉపాధ్యక్షులు అబ్దుల్ ఖదీర్ అక్సా మజీద్ ప్రధాన కార్యదర్శిఅబ్దుల్ బారీ జాకీర్ అక్సా మజీద్ కమిటీ సభ్యులు. మతిన్ అఫ్రోజ్ పూర్ణచందర్ ఇతరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వానికి మద్యంపై ఉన్న సోయి విద్యశాఖపై లేకపాయే

**- విద్యాశాఖ మంత్రిని వెంటనే కేటాయించాలి**
**- పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి**
**- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కళ్యాణ్ కుమార్**




గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 01 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో భారతవిద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 8 వేల కోట్ల రూపాయలు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉన్నాయి రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం పై చిన్నచూపు చూస్తుంది పూర్తిగా గుడి గోపురాలపై మద్యంపై ఉన్న శ్రద్ధ విద్యా వ్యవస్థ పై శ్రద్ధ చూపడం లేదు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేస్తామని చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఇప్పటివరకు పూర్తిగా మేనిఫెస్టోలో హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుంది రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు చెప్పుకోవడానికి విద్యాశాఖ మంత్రి లేక పోయే వెంటనే తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలి గతంలో డిగ్రీ కళాశాల యజమానులు కళాశాలలు బందు చేసి ధర్నా నిర్వహిస్తే కొంత విడుదల చేస్తామని హామీ ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఇప్పటివరకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయక పోగా దానిని ఏదో ఒక కుంటి సాకుతో దాటి వేసే ప్రయత్నం చేస్తుంది రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు అమలు చేయకపోవడంలో కనీసం అంశంపై చర్చించకపోవడం నీచమైన చర్యగా పరిగణిస్తూ తొందరలోనే పై తెలిపిన సమస్యలను అమలు చేయకుంటే రామన్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అరుణ్, ఈశ్వర్, మనిస్వా%శీ%త్ , అజయ్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**- బి.నారాయణ,జగిత్యాల ఇంటర్మీడియట్ విద్యాధికారి.**





కోడిమ్యాల మార్చి 01.తెలంగాణ పత్రిక. .కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వజూనియర్ కళాశాలలో వీడ్కోలు పార్టీ ప్రిన్సిపాల్ కె వేణు ఆధ్వర్యంలో నిర్వహించారు.విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి.నారాయణ అన్నారు.శనివారం రోజున మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వీడ్కోలు పార్టీ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,విద్యార్థులు తమ జీవితంలో వచ్చే చిన్న చిన్న సమస్యలను భరించి,వార్షిక పరీక్షలు మంచిగా రాసి మిమ్మల్ని చదివించిన,మీ తల్లిదండ్రులకు గొప్ప కానుకగా మీ విజయం ఉండాలని సూచించారు.అలాగే పాఠాలు బోధించిన ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకోని రావాలన్నారు.జగిత్యాల జిల్లా ప్రిన్సిపాల్ అసోసియేషన్ అధ్యక్షులు వై.రమేష్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎదుగుదలకు,ఉన్నత స్థానాలకు ఎదగడానికి మంచి ఉద్యోగాలు చేయడానికి,ఏ రంగంలో అయినా సాధించడానికి చదువే ప్రాధాన్యమని,ప్రతి ఒక్క విద్యార్థి అది దృష్టిలో ఉంచుకొని కష్టపడి బాగా చదువుకొని గొప్ప మార్కులు సాధించుకోవాలని అన్నారు.కళాశాల మాజీ ప్రిన్సిపాల్ కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సరైన ప్రణాళికతో చదివితే పరీక్షలలో విజయం తథ్యం అన్నారు.స్థానిక ఎస్సై ఎస్. సందీప్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించాలన్నారు.విద్యార్థులకు భవిష్యత్తులో తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గత వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి స్వంతగా తక్షణమే పారితోషికం అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె. వేణు,అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ముస్లింలకు అత్యంత పవిత్రమైన పెద్ద పండుగ రంజాన్

**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు**
**- పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం నేపథ్యంలో ముస్లింలిసోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు**

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి1 :ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైన పెద్ద పండుగ రంజాన్ పండుగని, రంజాన్ మాసంలో ముస్లింలు దానధర్మాలకు అత్యధిక ప్రాధాన్యమిస్తారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఆదివారం నుంచి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో ముస్లిం సోదర, సోదరీమణులందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. శనివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లింలు నియమ నిష్టలతో ఉపవాస దీక్షలు ఆచరిస్తారని తెలిపారు. రంజాన్ మాసాన్ని దివ్య ఖురాన్ భూమిపై అవతరించిన మాసంగా భావిస్తారని, ఈ నెలలో 'సఫిల్' చదివితే 'ఫరజ్' చదివినంతగా... అంటే 70సార్లు నమాజ్ చేసిన పుణ్యం వస్తుందని ఇస్లాం గ్రంథాలు ప్రబోధిస్తున్నాయని పేర్కొన్నారు.. ఈ మాసంలో ముస్లింలు దానధర్మాలకు (జకాత్, ఫిత్రాకు) ప్రాధాన్యతనిస్తారని, ఈ నెల రోజుల్లో చేసిన దానాలు 70 రేట్లు అధిక ఫలితాన్ని అందిస్తాయని వారి నమ్మకమని రాజేందర్ రావు తెలిపారు. రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం ఫిత్రా (నిర్ణీత దానం) తప్పనిసరిగా చేయాలని నియమం అత్యంత పవిత్రమైనదని పేర్కొన్నారు. ఈ మాసంలో చేసే ప్రతి ఆధ్యాత్మిక కార్యక్రమం ఎన్నో రేట్ల ఫలితాలను అందిస్తుందని వారి విశ్వాసమని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఇస్లామిక్ సమాజం యొక్క అతిపెద్ద పండుగలలో రంజాన్ ఒకటి



అని పేర్కొన్నారు. ఈ నెల ముస్లింలకు ఉపవాసం, ప్రార్థనలు, సమాజ సేవతో గడుస్తుందన్నారు ముస్లింలు సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు నెల రోజుల పాటు ఉపవాసం ఉండి, ఆ తర్వాత ఇఫ్తార్ పండుగను జరుపుకుంటారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మసీదుల వద్ద రంజాన్ నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టిందని తెలిపారు. ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు. ఆయా జిల్లాల్లో అధికార యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టిందని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధల మధ్య ఆనందోత్సాహాలతో రంజాన్ జరుపుకోవాలని వెలిచాల రాజేందర్ రావు కోరారు.

# ఆత్మ న్యూనత వీడాలి... ఆశయ సిద్ధికి అంకితం అవ్వాలి

**- పీపుల్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల విద్యార్థినిలకు సర్టిఫికెట్లు ప్రదానం చేసిన సూర్యాపేట డిఎస్పి గొల్లూరి రవి**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 01 (తెలంగాణ పత్రిక ):విలువైన విద్యార్థి జీవితాన్ని ఆత్మ న్యూ నతకు బలిపెట్టవద్దని, ఆత్మ న్యూనతను విడనాడి అంకితభావంతో లక్ష్యసాధనకు కంకణబద్ధులు కావాలని సూర్యాపేట డిఎస్పి గొల్లూరి రవి ఉద్బోధించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో వ్యవస్థాపకతపై రెండు రోజుల అవగాహన సదస్సు ను (ఎన్ ఐ ఈ ఎస్ బి యు డి) మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ ఎండ్ ఎంటర్ప్రెన్షిప్ డెవలప్మెంట్ వారు పీపుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా శిక్షణ ప్రోగ్రాం లో పాల్గొన్నటువంటి విద్యార్థినిలందరికి సర్టిఫికేట్స్ డిస్ట్రిబ్యూషన్ పీపుల్ ఫౌండేషన్ చైర్మన్ యాతాకుల సునీల్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యాపేట డి.యస్పి జి. రవి హాజరై మాట్లాడుతూ ప్రతి యువత ఏదో ఒక నైపుణ్యంలో శిక్షణ పొందాలని, స్వయం ఉపాధి చేసుకోవాలని, అన్ని రకాల అవకాశాలను తమకు అనుకూలంగా మలుచుకుని ముందుకు వెళ్లాలని, విద్యార్థులు ఈ లాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థినిలు ఎవరికి ఎవరూ తీసిపోరని, ప్రతివారిలోనూ ప్రతిభ దాగి ఉంటుందన్న విషయాన్ని గమనించి తమ ప్రతిభకు తామే పదునుపెట్టుకొని ప్రతిభావంతులుగా మారి తాము ఏర్పరచుకున్న లక్ష్యాలను చేదించాలని సూచించారు. లక్ష్యాలను ఏర్పరచుకోవాలని, లక్ష్యాలను సాధించిన వారిని ఆదర్శంగా తీసుకోవాలని, మాలావత్ పూర్ణ ఎవరెస్టు శిఖరాన్ని ఎక్కి భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిన విషయం మరువరాదన్నారు. ఉద్యోగం సాధించడం వలన కొంత పరిధిలోనే సేవ చేయవచ్చని, ప్రభుత్వం కల్పించిన ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగవచ్చని, ఉపాధితో వందలాది మందికి ఉపాధి కల్పించి ఆదర్శంగా నిలువ వచ్చని ఆకాంక్షించారు. శిక్షణలో పాల్గొన్న విద్యార్థినులకు డి.ఎస్.పి రవికుమార్, ఇతర ఆహ్వానితులు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. అనంతరం అతిథులను ఘనంగా శాలువాలు, మేమేంటోలతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ సునీల సుక్కి, నీస్ బర్డ్ ప్రాజెక్టు సమన్వయకర్త ఎర్ర శివరాజు, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భిక్షం నాయక్, గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్ కృష్ణ బంటు, ఎస్ ఎన్ 9 అధినేత జర్నలిస్ట్ షేక్ జానీపాషా, ఎల్ హెచ్ పి ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సక్రు నాయక్, టీ బీ ఎస్ ఎం రాష్ట్ర అధ్యక్షుడు పెరుమాళ్ళ అశోక్ రావు, వైస్ ప్రిన్సిపల్ ప్రవల్లిక, బీసీ సంఘం నాయకులు వావిళ్ల రమేష్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## ఆకట్టుకున్న సైన్స్ ఎక్స్ పో..



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, మార్చ్ 01, (తెలంగాణ పత్రిక)జాతీయ సైన్స్ డే సందర్భముగా మాదాపూర్ లోని ఎస్ అర్ డి జీ పాఠశాల లో ఘనంగా సైన్స్ ఎక్స్ పో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శంషాబాద్ జోనల్ కో ఆర్డినేటర్ సుచరిత విచ్చేచి, విద్యార్థులు సృజనాత్మకతతో, ఆలోచన విధానం ద్వారా ప్రదర్శించిన మోడల్స్ ను తిలకించి విద్యార్థులను అభినందించారు. నేటి రోజుల్లో సైన్సు, సాంకేతిక ప్రాధాన్యతను వివరి%శీ%చారు. విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప శాస్త్ర వేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.చిన్నారులు ప్రదర్శించిన వాటర్ ఫ్యూరి పయిర్, బ్లెడ్ గ్రూప్ టెస్ట్ వంటివి ఎంతో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.చిన్ని, పాఠశాల ఉపాధ్యాయులు, భోధనేతర సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొని చిన్నారుల ను అచినందించారు..

## తోపుడు బండ్లతో ట్రాఫిక్ ఇబ్బందులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-01 భీంగల్ మండలంలోని భీంగల్ బస్టాండ్లో తోపుడు బండ్ల మీద పండ్లు,కూరగాయలువిక్రయించేవ్యాపారులతోట్రాఫిక్ఇబ్బందులుత లెత్తుతున్నాయనిసర్వసమాజ్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడునీలం రవి అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్సైమహేష్ తో కలిసి సర్వసమాజ్ కమిటీ హాల్లో తోపుడు బండ్ల వ్యాపారులతోసమావేశం ఏర్పాటు చేశారు. తోపుడుబండ్లతో ట్రాఫిక్ ఇబ్బందులు వస్తున్నాయనితెలిపారు. తోపుడు బండ్ల కోసంసర్వసమాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక స్థలంఏర్పాటు చేస్తామన్నారు. రంజాన్ మాసంఉన్నందున నెల రోజుల వరకు అవకాశంఇవ్వాలని పండ్ల వ్యాపారులు కమిటీనికోరారు. వ్యాపారుల వినతి మేరకు నెల పాటు అవకాశం కల్పించి తదుపరి నిర్ణయంతీసుకుంటామని కమిటీసభ్యులుతెలిపారు. సమావేశంలో మోహన్, కాపు కుమ్మరి హరీష్, పర్స నవీన్, జంపుక నరేష్ పాల్గొన్నారు.

## నామాపూర్ మోడల్ స్కూల్ ఘనంగా ఆత్మీయ వీడ్కోలు





ముస్తాబాద్ మార్చ్ 01 (తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ నామాపూర్ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో 12వ వార్షికోత్సవ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ చిట్టంపల్లి నరసింహారాజ్ ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ నిమ్మ రాజిరెడ్డి పాల్గొన్నారు వారిని అధ్యాపక బృందం శాలువలతో సత్కరించారు . అనంతరం విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు అలరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ చిట్టెంపల్లి నరసింహరాజు మాట్లాడుతూ నామాపూర్ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించి 12 సంవత్సరాల వార్షికోత్సవములో కళాశాల ఎంతోమంది విద్యార్థులు విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో ఉంచిన కళాశాల విద్యార్థుల్లో ఉన్నటువంటి నైపుణ్యాలను వెలికితీసి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్ది త్రిబుల్ ఐటీ బీటెక్ ఇంజనీరింగ్ వంటి చదువుల్లో ముందు స్థానాల్లో ఉన్నందుకు మా కళాశాల తరఫున ఎంతో గర్వకారణంగా ఉందని మా కళాశాల అధ్యాపక బృందం కు గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుతూ విద్యార్థులు విద్యలో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిహెచ్. నరసింహ రాజు, అధ్యాపకులు. కొండల్ రెడ్డి , శ్రీనివాసరావు , రమేష్ విజయలక్ష్మి , మహాలక్ష్మి , వెంకటరమణరావు, అంజయ్య ,మల్లయ్య , నరసింహారెడ్డి , విట్టల్ , ఈ. శ్రీనివాస్ , ఎన్. కిరణ్ కుమార్ , శ్రీనివాస్ చారి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఓరుగల్లు ప్రజలకు మోడీ గిఫ్ట్...



**- మామునూరు ఎయిర్ పోర్ట్**

**- వరంగల్ ప్రజల చిరకాల కోరికను నెరవేర్చిన ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపిన**

**- నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన**

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ .**

వర్ధన్నపేట, మార్చి 1 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రాచీన నగరం, రెండోవ రాజధానిగా పిలవబడుతున్న వరంగల్ కు రైల్వే పరిశ్రమలతో పాటు ఎయిర్పోర్ట్ ఇవ్వడంతో ఉన్నతశ్రేణి నగరంగా వరంగల్ మారనుంది.కేంద్ర ప్రభుత్వం వరంగల్ ప్రజల కోసం చిత్తశుద్ధితో పనిచేస్తుంది. ఇప్పటికే స్మార్ట్ సిటీ, హృదయ్ పథకం, అమృత్ స్కింతో నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన ఘనత దేశ ప్రధాని నరేంద్ర మోడీదే.మామునూరు ఎయిర్పోర్ట్ రాకతో జిల్లా ప్రజలకు మరింత అభివృద్ధి, ఉపాధి లభించనుందిమామునర్ ఎయిర్ పోర్టు రాకకు కృషి చేసిన ప్రధాని నరేంద్ర మోడీ కి, కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కి, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి ప్రత్యేక కృతజ్ఞతలుబిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ శనివారం రోజున వరంగల్ మామూనూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి 450 కోట్లు ఇచ్చిన మన మోదీ కి బిజెపి రాష్ట్ర, ఉమ్మడి జిల్లా నాయకులతో కలిసి పుష్పాభిషేకం చేశారు. ఈ సందర్బంగా వరంగల్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ. వరంగల్ ఒక ప్రధాన ప్రాంతీయ కేంద్రంగా మారడానికి అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ ప్రాజెక్ట్ వేగంగా ముందుకు సాగేలా చూసుకోవడానికి, వాణిజ్యం, పర్యాటకం మరియు స్థానిక ఉపాధికి కొత్త అవకాశాలను తీసుకురావడానికి మేము కట్టుబడి ఉన్నాముఅని అన్నారు. వరంగల్ విమానాశ్రయం నిర్వహణ తెలంగాణకు గేమ్-ఛేంజర్గా ఉంటుందని, ప్రాంతీయ అభివృద్ధి, పర్యాటకం మరియు వాణిజ్య అవకాశాలను పెంపొందిస్తుందని, రాష్ట్రనికి కీలకమైన మైలురాయిని సూచిస్తుందని అన్నారు. మామునూరు విమానాశ్రయం అభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం, మామూనూరు ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు ఇచ్చారని, మామునూరు ఎయిర్పోర్టు నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కి. మీ. ఒప్పందాన్ని జీఎంఆర్ సంస్థ విరమించుకుంది. ఇప్పటికే ఎయిర్పోర్టు పరిధిలో 696 ఎకరాల భూమి ఉంది. ఆ భూమికి అదనంగా మరో 253 ఎకరాల భూమిలో కొంత రన్వే విస్తరణ, టెర్మినల్ బిల్డింగ్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ), నేవిగేషన్ ఇన్స్ట్రుమెంట్ ఇన్స్టలేషన్ నిర్మాణాలు చేపట్టనున్నట్లు రోడ్లు, భవనాల శాఖ వెల్లడించింది. నిజాం కాలంలో మామునూరు నుంచి వాయుదూత్ విమానాలు నడిచేవి. భారత్, చైనా యుద్ధ సమయంలో కీలక సేవలందించాయి. దాదాపు 32 ఏళ్ల



కిందట మూతపడిన మామునూరు విమానాశ్రయానికి మళ్లీ 'రెక్కలు' రానున్నాయి. అప్పుడప్పుడు శిక్షణ ఎయిర్ క్రాఫ్ట్ నడుస్తున్న ఈ విమానాశ్రయం నుంచి మళ్లీ విమానం ఎగరనుందని తెలిపారు. హైదరాబాదు తో పాటు వరంగల్ నగరాన్ని కూడా ఉన్నత శ్రేణి నగరంగా తీర్చిదిద్దడం కోసం కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ సారధ్యంలో విస్తృతంగా కృషి చేస్తుంది. గత ప్రభుత్వం కొన్ని అడ్డంకులు సృష్టించడంతో జరగాల్సిన స్థాయిలో అభివృద్ధి జరగలేదు. కాజీపేట రైల్వే జంక్షన్ ను అభివృద్ధి చేయడమే కాకుండా జంక్షన్ కేంద్రంగా నూతన పరిశ్రమలను కూడా నెలకొల్పి ఇక్కడ యువతకు నరేంద్ర మోడీ పలు కీలక నిర్ణయాలు తీసుకొని ఆచరణలో పెట్టి చూపిస్తున్నాడని, ఇటు నగరాన్ని అభివృద్ధి చేయడం కోసం ప్రత్యేక పథకాలు అమలు చేస్తూ మరోవైపు పరిశ్రమలు నెలకొల్పుతూనే వాటికి అనుసంధానంగా ఈ యొక్క మామనూరు ఎయిర్పోర్టును అభివృద్ధి చేసి మరింత ఉన్నత శ్రేణి నగరంగా తీర్చిదిద్దడం కోసం నరేంద్ర మోడీ గారు వరంగల్ ప్రజల కోసం ఎంతో కృషి చేస్తున్నారని, వారికి జిల్లా ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ తెలిపారు.

# మాదిగ అమరవీరులకు ఘన నివాళులు...

మునగాల - ప్రతినిధి, మార్చి 1, (తెలంగాణ పత్రిక) మునగాల మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ మునగాల మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ అధ్యక్షతన శనివారం మాదిగ అమరవీరులకు ఘనమైన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ మాట్లాడుతూ మీ త్యాగం వృధా కాలేదు మన జాతి నాయకుడు ఎబిసిడి వర్గీకరణ సాధించి మీరు కలలు కన్న సమాజం వైపు మాదిగ జాతిని ఏకతాటి పైకి తీసుకొచ్చి నడిపిస్తున్నాడు. వర్గీకరణ ఫలాల రూపంలో మన జాతి బిడ్డల అభివృద్ధిలో మీ పాత్ర ఉన్నందు వారి రూపంలో మీరు ఎప్పటికీ సజీవంగా మాతోటే ఉన్నట్లుగా మన జాతి మిమ్మల్ని చూస్తుంది. ఏబిసిడ్ వర్గీకరణ ఫలాల రూపంలో మీరు ఎప్పటికీ సజీవంగానే మాతో ఉంటారు.మన దళిత సమాజం ఎప్పుడు మన నాయకుడు వెన్నంటే ఉండి మన జాతిని ఇంకా ఉన్నతమైన స్థానంలోకి నడిపించడానికి మన నాయకుడు పడుతున్న పోరాటంలో వెన్నంటే ఉంటుంది. మీరు అమరులైన తర్వాత జాతి నాయకుడు ఆరోజు ఏ విషయం అయితే చెప్పాడో వర్గీకరణ సాధించినప్పుడే అమరులకు నిజమైన నివాళులు అని చెప్పిన విధంగానే సాధించి వర్గీకరణ రూపంలో మీకు నిజమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ మునగాల మండల ఉపాధ్యక్షు గద్దల అశోక్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ ఎంపీఎస్ మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ ఆకుపాముల గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపాక వీరబాబు మాదిగ ఎంపీస్ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపాక వినోద్ మాదిగ బరాకత్ గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు గుడిపాటి పెద్ద కనకయ్య మాదిగ, సీతా నాగారం గ్రామ శాఖ అధ్యక్షులు పుల్లూరి వెంకటేశ్వర్లు మాదిగ, ఎమ్మార్పీఎస్ రేపాల గ్రామ శాఖ అధ్యక్షులు మేరిగ వెంకటేశ్వర్లు మాదిగ,



ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ మండల ఉపాధ్యక్షులు మొలుగురి వెంకటేశ్వర్లు మాదిగ, లంజపల్లి వినయ్ కుమార్ మాదిగ, దావీదు మాదిగ, ఎమ్మార్పీ ఎస్నా యకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 54,000 మన్యం లక్ష్మమ్మకు అందజేత..

**- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సౌజన్యంతో గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి 1. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును 54 వేల రూపాయలు మన్యం లక్ష్మమ్మ వైఫ్ ఆఫ్ లక్ష్మారెడ్డి కి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ జక్క రాజేందర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు జక్కజంగారెడ్డి,జిల్లా నాయకులు దేగల అంజయ్య, గౌరవ అధ్యక్షులు ఎడమ నరసింహారెడ్డి,మాజీ వాడు మెంబర్ ఎడమ



రాఘవేందర్ రెడ్డి, వడ్లకొండ సునీత,కొలిచెలిమీ అండాలు, పెద్ద నరసిం

## వరంగల్ కు విమానాశ్రయాన్ని ఇచ్చినందుకు ప్రధాని నరేంద్ర



**మోడీ చిత్రపటానికి భాజపా ఆధ్వర్యంలో పాలాభిషేకం**

పాలకుర్తి,మార్చి 01(తెలంగాణ పత్రిక):వరంగల్ జిల్లాలోని మామునూరు లో ఎప్పటినుంచో పెండింగ్ లో ఉన్న విమానాశ్రయాన్ని ఏర్పాటు చేసేందుకు నిధులు విడుదల చేసిన భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలకుర్తి మండల శాఖ అధ్యక్షులు మారం రవి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ మాట్లాడుతూ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన అప్పటినుండి నేటి వరకు కూడా అమృత నగరం పేరుతో వరంగల్ కి అనేకమైన వేలకోట్ల నిధులను ఇవ్వటమే కాకుండా నిన్న మామునూరులో విమానాశ్రయం ఏర్పాటు చేసేందుకు దాదాపు 400 కోట్ల రూపాయల నిధులను వెచ్చించినందుకు ప్రధాని నరేంద్ర మోడీకి వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రజలు సర్వదా రుణపడి ఉంటారని, భవిష్యత్తులో కూడా అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించేందుకు నరేంద్ర మోడీ ఉత్సాహంగా ఉన్నారని ,వారి అడుగుజాడల్లో నడవడానికి జిల్లా ప్రజలు కూడా సుముఖంగా ఉన్నారని , విమానాశ్రయ ఏర్పాటుతో స్థానిక ప్రజలకు కూడా వ్యాపార పరంగా వివిధ దేశాలతో పాటు దేశంలోనే వివిధ నగరాలకు రవాణా సులభతరం అవుతుంది అని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా కాన్సిల్ మెంబర్ మంచినీళ్ల ఉపేందర్ రెడ్డి, జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, దుంపల సంపత్, మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్ వేల్పుల దేవరాజు, , మండల నాయకులు కాసోజు సమ్మయ్య చారి,మామిండ్ల వెంకన్న,బీజేవైఎం నాయకులు రానప్రతాప్ చారీ,తండ వినయ్,కర్ణాకర్,బెల్లి సతీష్,కుమార్,శ్రీనివాస్,చారీ , తదితరులు పాల్గొన్నారు.

## నేడు వనపర్తి లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయండి

**- చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్**




వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ప్రతినిధి,తెలంగాణ పత్రిక01నేడు వనపర్తి జిల్లాకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తున్నారని అదే విధంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల గ్రౌండ్ లో భారీ బహిరంగ సభలో పాల్గొంటారని,కావున మంత్రి జూపల్లి కృష్ణారావు నాయకత్వంలో మండలంలోని రెండువేల మందిదాక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల నుంచి నాయకులు,మహిళా నాయకురాళ్లు,యూత్ విభాగం నాయకులు,విద్యార్థి విభాగం నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## జేఎన్టీయూ-హెచ్ జాబ్ మేళాలో తోపులాట..

హైదరాబాద్లోని కూకట్పల్లి జేఎన్టీయూలో నిర్వహిస్తోన్న మెగా జాబ్ మేళాకు పెద్ద ఎత్తున అభ్యర్థులు హాజరయ్యారు. ఉద్యోగార్థులు పోటెత్తడంతో తోపులాట చోటు చేసుకుంది. పోలీసులు జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ ఉద్యోగ మేళాకు మల్కాజ్గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభించారు.జేఎన్టీయూ హైదరాబాద్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా ఈ ఉద్యోగ మేళాను ఏర్పాటు చేశామని జేఎన్టీయూ-హెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కిషన్ కుమార్ రెడ్డి తెలిపారు. సుమారు 90 కంపెనీలు ఈ ఉద్యోగ మేళాలో పాల్గొంటున్నాయని చెప్పారు.

# నిజామాబాద్ ప్రజలు ఈ దిగువ నిబంధనలు తూ.చ తప్పకుండా పాటించాలి

## ఇంచార్జీ పోలీస్ కమీషనర్ వెల్లడి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-01 ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా విగ్రహలను ప్రతిష్టించరాదు, ముఖ్యంగా జనరద్దీగా ఉండే ప్రాంతాలు, పార్కులు, ఐలాండ్, ప్రభుత్వ భవనాలు లాంటి చోట్ల ఎటువంటి విగ్రహాలను ఏర్పాటు చేపట్టరాదు. విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలోని కమిటీ యొక్క అనుమతులు తప్పనిసరిగా పొందవలసి ఉంటుంది.ఎక్కువ శబ్దంతో డి.జే లను ఏర్పాటు చేయరాదని, ఇలా చేయడం వల్ల దీర్ఘకాలికంగా అనారోగ్యం తో బాధపడే వృద్ధులు, చిన్న పిల్లలు, మహిళలు ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. రెసిడెన్షియల్ స్థలంలో కమర్షియల్ స్థలాల్లో రాత్రి సమయంలో 55 డెసిబెల్స్ సౌండ్ వాడాలని రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు డి.జేల సౌండ్ సిస్టం పూర్తిగా నిషేదం గలదు. పోలీసుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలి.ఊరేగింపులు, బహిరంగ సభల్లో పరిమితులకు మించిన ధ్వని శబ్దం ఉత్పత్తి చేసే డి.జేలు, సౌండ్ సిస్టమ్లు నిజామాబాద్ కమీషనరేటు పరిధిలో నిషేదం గలదు. ఎవరైనా సభలు, సమావేశాలు జన సంచార ప్రదేశాల్లో లౌడ్ స్పీకర్లు పెట్టాలని భావిస్తే సంబంధిత అధికారుల నుండి ముందస్తుగా అనుమతి తీసుకోవాలి. 500 మందితో కూడిన సమావేశాలు లేదా సభలు నిర్వహించాలని భావిస్తే సంబంధిత అసిస్టెంటు పోలీస్ కమీషనర్ అనుమతి తప్పనిసరి. 500 మంది కంటే ఎక్కువ జనాలతో కూడిన కార్యక్రమానికి 72 గంటల ముందుగా పోలీస్ కమీషనర్ అనుమతి తీసుకోవాలిమాల్స్, సినిమా ధియేటర్స్, హెూటల్స్ ఎగ్జిబిషన్, బిజనెస్ ప్రదేశాల వద్ద ప్రజలకోసం సెక్యూరిటి నిబంధనలు తప్పనిసరి పాటించాలి. ప్రతీ ఒక్కరు క్యూ పద్దతిని తప్పనిసరి పాటించాలి.డ్రోన్ల వాడకం వలన ఎక్కువ ప్రమాదాలు పొంచి ఉన్న నేపద్యంలో నియంత్రణ చర్యలు తీసుకో-వడం జరుగుతుందని, ఈ డ్రోన్ల ఉపయోగం వలన జనజీవనానికి విఘాతం కలగడమే కాకుండా శాంతి భద్రతలకి విఘాతం వాటిల్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఎవరయినా ప్రజా ప్రయో జనాల దృష్ట్యా ప్రారంభించదలచినచో ముందస్తుగా సంబంధిత ప్రభుత్వ సంస్థలు, పోలీసు మరియు ఏవియేషన్ అధికారుల నుండి క్లియరెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి.జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్లకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పాస్పోర్టు, వీసా, రవాణా, టూరిస్ట్ తదితర సేవలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి చాలా మంది గల్ఫ్ ఏజెంట్లు అనాధికారికంగా వ్యాపారాలు నిర్వహిస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. కావున జిల్లా ప్రజలు గల్ఫ్ ఏజెంట్లకు తమ ఇల్లు అద్దెకు ఇచ్చేముందు జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అటువంటి వారు అద్దెకు వస్తే ముందస్తుగా వారి సమాచారాన్ని సంబంధిత పోలీసు స్టేషన్ వారికి తెలియజేయండి. ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండినిజామాబాద్ జిల్లాలో " ఎ" (పెద్దలు) సర్టిఫికేట్ పొందిన సినిమాలను మైనర్లు చూడటానికి థియేటర్లను అనుమతించరాదు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వ్యక్తులు నిజామాబాద్ వీదుల్లో చట్టాన్ని గౌరవించే పౌరుల పట్ల ముఖ్యంగా మహిళలు మరియు పిల్లల పట్ల అసభ్యకరమైన, వికృత మరియు అసభ్యకరమైన ప్రవర్తనను ప్రదర్శిస్తున్నట్లు నివేధికలు



సూచిస్తున్నాయి. సాధారణంగా రోడ్డు వినయోగదారులకు మరియు ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలకు చికాకు మరియు ఆటంకము కలిగించి ప్రజా ప్రశాంతతకు దారితీస్తుంది. కావున బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని నిషేధిస్తూ ఆదేశా లు జారీచేయడం జరిగిందిపైన తెలియజేసిన నిబంధనలను ఎవ్వరయిన అతిక్రమించిన యెడల వారిపై సంబంధిత చట్టాల ప్రకారం తగు చర్యలు తీసుకోవడానికి,నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ లోని పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓలకు /ఎస్.ఐ,లకు నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమీషనర్ సి. హెచ్. సింధూశర్మ, ఐ.పి.యస్. అధికార ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది. ఇట్టి ఉత్తర్వులు తేది: 01-03-2025 నుండి 15-03-2025 వరకు అమలులో ఉంటుంది. కావున ప్రజలందరూ సంబంధిత పోలీస్ అధికారులకు సహకరించగలరు.

## విద్యార్థినిలకు పరీక్షా ప్యాడుల పంపిణీ



పాలకుర్తి మార్చి 01 (తెలంగాణ పత్రిక): జనగాం జిల్లాపాలకుర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు రాసే ప్రథమ ద్వితీయ సంవత్సర విద్యార్థినులకు పెన్నులు మరియు ఎగ్జామ్ ఫ్యాడులను మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకుడు గంటా రవీందర్ సహకారంతో కస్తూర్బా పాఠశాలలో పాలకుర్తి ఎస్.ఐ లింగారెడ్డి, ఎంఈఓ పోతుగంటి నరసయ్య లతో కలిసి ఘంటా రవీందర్ 150 మంది విద్యార్థినులకు, పెన్నులను,ఎగ్జామ్ ఫ్యాడ్ లను బహుకరించారు, ఇట్టి కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ నవీన, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు వాచ్ ధరించి వస్తే



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-01 మార్చ్ 5 నుండి ఇంటర్ మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో బోర్డ్ ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. విద్యార్థులు చేతికి వాచి ధరించి వస్తే పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేదని అధికారులు పేర్కొంటున్నారు. వార్షిక పరీక్షలు సజావుగా నిర్వహించాలని బోర్డ్ భావిస్తోంది. ప్రతి పరిక్షాకేంద్రంలో సి.సికెమెరాలుఏర్పాటుచేస్తున్నారు. ఎంట్రీ గేటునుండి పరిక్షాకేంద్రం మొత్తం కవరయ్యేలా సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ పరిక్షలను ఆయా తేదీలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తామని, విద్యార్థులు నిర్దేశించిన సమయానికి పరిక్ష కేంద్రానికి రావాలని, ఆలస్యమయితే పరీక్ష కేంద్రంలో అనుమతించమని, తప్పని సరిగా హాల్ టికెట్ తీసుకుని రావాలని సూచిస్తున్నారు. అదేవిధంగా విధ్యార్థులు వాచ్ ధరించి వస్తే పరిక్ష కేంద్రంలోనికి అనుమతించమని అధికారులు తెలిపారు.

# వనపర్తిలో బీసీ వర్గాల మాజీ ఎమ్మెల్యేల పేర్లు

**- సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలకు జయ రాములు భవనం గా నామకరణం**

**- 500 పడకల ఆసుపత్రికి డాక్టర్ బాలకృష్ణయ్య నామకరణం**

వనపర్తి జిల్లా మార్చి 01 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): వనపర్తిలో నూతన భవనాలకు బీసీ ఎమ్మెల్యేల పేర్లు పెట్టడం స్వాగతిస్తున్నాం. కీ"శే".జయరాములు విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్న. అఖిలపక్ష ఐక్యవేదిక వనపర్తి జిల్లా గత నాలుగు సంవత్సరాలుగా అఖిలపక్ష ఐక్యవేదిక బీసీ ఎమ్మెల్యేల విగ్రహాల ఏర్పాటు గురించి చేసిన సేవల గురించి పోరాటం చేస్తే ఫలితంగా ఎంఎల్ఏ చొరవతో రేపు వనపర్తికి రాబోతున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభం చేస్తున్న సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల భవనాలకు జయ రాములు పేరు, 500 పడకల ఆసుపత్రికి డాక్టర్ బాలకృష్ణయ్య పేరు పెట్టడం స్వాగతిస్తున్నాము. ఎమ్మెల్యే మెగా రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాము నాలుగు సంవత్సరాలుగా ముగ్గురు బీసీ ఎమ్మెల్యేల విగ్రహాల గురించి పోరాటం చేసాము. దాంట్లో డాక్టర్ బాలకిష్టయ్య విగ్రహాన్ని పెట్టడం జరిగింది. జయరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని విన్నవించుకుంటున్నాము. మున్సిపల్ కౌన్సిల్లో తీర్మానం కూడా చేయించాము. కనుక వీటిపై శ్రద్ధ వహించి టౌన్ హాల్లో జయ రాములు విగ్రహాన్ని పెట్టి, టౌన్ హాల్ కూడా జయరాములు పేరు మీదుగా ఓపెన్ చేయాలని కోరుతున్నాము. గతంలో కేంద్రమంత్రి జయపాల్ రెడ్డి జయరాములు పేరు మీద పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్ ను ఓపెన్ చేశారు. ఇప్పుడు పేరు తూడ్చి వేశారు. పంచాయతీరాజ్ ఆఫీస్ వారు స్వాధీనం చేసుకున్నారు దాన్ని కూడా పుణరుద్దరించాలని డిమాండ్ చేస్తున్నాము. అలాగే బీసీ ఎమ్మెల్యేల పేరు పెట్టడానికి ఎమ్మెల్యే కృషికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను ఈ సందర్భంగా మరొక విషయం ఏమిటంటే ఈ మధ్యన పక్క జిల్లా నుండి వచ్చిన ఒక్కరు ఏ సంబంధంలేని ప్రతి విషయంలో దూరి ఎక్కువగా ఉత్సాహపడుతున్నాడు. ఐక్యవేదిక చేసిన పోరాటాన్ని మరిచాడు, ఎమ్మెల్యేకి వినతి పత్రాలు ఇచ్చి, వనపర్తి లోకల్ బీసీ సంఘాల నుండి కృషి చేస్తే, ఫలితంగా ఎమ్మెల్యే సిఫారసుతో సీఎం ఒప్పుకొని బీసీ ఎమ్మెల్యే పేర్లు నేడు ప్రకటించడానికి సిద్ధమైన వేళ ఎవరి ద్వారానో తెలుసుకొని వినతిపత్రం ఇస్తూ చిన్నపిల్లడిగా సంతోషపడుతున్న అతనికి కూడా



కృతజ్ఞతలు తెలుపుతున్నాము ఎందుకంటే బీసీలను ప్రోత్సహించే వారిని మేము అభినందిస్తాము. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, సీనియర్ నాయకులు పుట్టపాక బాలు, బీసీ నాయకులు గౌనిగాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, శ్రీనివాసులు, పాషా తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ జిల్లాలో పెరిగిన ఎండ తీవ్రత



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-01 నిజామాబాద్ జిల్లాలో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. కొన్ని రోజుల క్రితం వరకు చలి తీవ్రత విపరీతంగా ఉండగా.. గత రెండు మూడు రోజుల నుంచి ఎండ పెరిగింది. దీంతో పొలం పనులు, ఇతర పనులకు వెళ్లే నిజామాబాద్ వాసులు భయపడుతున్నారు. నిజామాబాద్లో ఇవాళ, రేపు 36ళీ%జ% ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ పేర్కొంది.

# వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల తరపున సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

వర్ధన్నపేట, మార్చి1(తెలంగాణ పత్రిక) ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల చిరకాల కోరికైన మామునూరు విమానాశ్రయ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో అందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నీ శనివారం రోజున హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని సిఎం నివాసం నందు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీలు కావ్య , బలరాం నాయక్ , ప్రభుత్వ విప్పులు రామచంద్రనాయక్, లక్ష్మణ్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి , నాయిని రాజేందర్ రెడ్డి , రేవూరి ప్రకాష్ రెడ్డి, భూక్యా మురళి నాయక్, తో కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దోమ్మాటి సాంబయ్య, మహబూబాబాద్ డీసీసీ అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి ని కలిసి అభినందనలు తెలిపారు..



# ముస్లిం కమిటీ మండల అధ్యక్షులుగా సయ్యద్ వాహబ్ ఏకగ్రీవం



హుజూర్ నగర్, నియోజక వర్గ ఇన్చార్జి, మార్చి 01(తెలంగాణ పత్రిక) మఠంపల్లి మండల ముస్లిం కమిటీనీ మండ అధ్యక్షున్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మౌలానా అబ్దుల్ ఖదీర్ ,మౌలానా అబ్దుల్ రహీం వారి సమక్షంలో మండల అధ్యక్షులుగా పెదవీడు గ్రామానికి చెందిన సయ్యద్ వాహబ్ ను ఎన్నుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మఠంపల్లి మండల కేంద్రంలో ఉన్న మజీద్ ఏ జమీయ (మర్కజ్) పరిధిలో ఉన్న 20 మసీదుల కమిటీ బాధ్యులను మరియు మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ముస్లిముల సమస్యల పరిష్కారం కోసం ప్రస్తుత కాలంలో ముస్లింలలో ఉన్న వివాదాలను ముఖ్యంగా వివాహము ,విడాకులు, వారసత్వం మొదలగు సమస్యల పరిష్కారానికి ఇస్లామిక్ కౌన్సిలింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఇస్లామిక్ కౌన్సిలింగ్ సెంటర్లో వారి సమస్యలను నిపుణులైన ముఫ్తిలు(లాయర్లు) సరైన దిశా నిర్దేశం చేస్తారు అని అందుకు అనుగుణంగానే ఈ యొక్క కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. మండల కమిటీ ఉపాధ్యక్షులుగా వర్గాపురం గ్రామానికి చెందిన షేక్ ఇమామ్ ప్రధాన కార్యదర్శిగా మఠంపల్లికి చెందిన షేక్ జానీ పాషా కార్యదర్శిగా రఘునాధపాలెం గ్రామానికి చెందిన షేక్ జాఫర్ కోశాధికారిగా పెదవీడు కు చెందిన మౌలానా షకీల్ లను ఎన్నుకోవడం జరిగింది.ఇట్టి అధ్యక్షులు వాహబ్ మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి మండల బాధ్యతలు అప్పగించిన ముస్లిం మత పెద్దలకు మరియు గ్రామస్తులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని సంఘానికి కాపరిగా ఉంటూ ఎటువంటి ఇబ్బందులు వచ్చిన వెంటనే స్పందించి పరిష్కారం అయ్యే దిశగా అడుగులు వేస్తానని కమిటీ సభ్యులు సూచనలు మత పెద్దల సలహాలు మేరకు వారిని కలుపుకుపోతూ నిరంతరం శ్రమిస్తానని అన్నారు.

## మాదిగల అమరవీరులగా చిత్రపటాలకు పూలమాల వేసిన ఘనంగా నివాళులర్పించనా ఎమ్మార్పీఎస్ నాయకులు

వాజేడు తెలంగాణ పత్రిక మార్చి 1. వాజేడు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ ఆవరణంలో చెన్నం స్వామిమాదిగ ఎమ్మార్పీఎస్ వాజేడు మండల అధ్యక్షులు గారి ఆధ్వర్యంలో ఈరోజు మాదిగ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వావిలాల స్వామి మాదిగ గారు ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు హాజరై మాట్లాడుతూ అమరులైన అమరవీరుల త్యాగాలను వృధా కానివ్వమని ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని మరో పోరాటానికి అమరుల సాక్షిగా సిద్ధపడాల్సిందిగా కోరారు మీ ఆశయ సాధనలో సాధించి తీరుతామని వారుఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిజ్ఞ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చెన్నం ఎల్లయ్య మాదిగ



సినియర్నాయకులుబలుసుపాటి రాజు మాదిగసినియర్ నాయకులు అరిక్కిళ్ల వేణుమాదిగ మండల సినియర్ నాయకులుకర్నె ఓంకార్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల సినియర్ నాయకులుచెన్నం ఆదినారాయణమాదిగ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ పై నుంచి పడి యువకుడు మృతి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-01 ఎడపల్లి మండల కేంద్రంలోట్రాక్టర్ పై నుంచి పడి యువకుడు మృతి చెందిన ఘటన ఎడపల్లి మండలం జాన్కంపేట శివారులో చోటుచేసుకొంది. డస్ట్ పౌడర్తో వెళుతున్న ట్రాక్టర్ పై వెళుతున్న మిట్టపల్లికి చెందిన ఓ యువకుడు ఫిట్స్ రావడంతో ట్రాక్టర్ పై నుంచి కింద పడిపోయాడు, దీంతో అదే ట్రాక్టర్ ఆ యువకునిపై నుంచి వెళ్లడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. ఘటనకు సంబందించిన వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## మాదిగ అమరవీరులారా మీకు జోహార్లు



### - మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు

హుజూర్ నగర్, నియోజక ఇన్చార్జి, మార్చి 01(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో మాదిగ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు మాదిగ ఆధ్వర్యంలో అమరులకు నివాళు లర్పించినారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ చేయాలని లక్ష్యంతో ఉద్యమ కార్యచరణలో భాగంగా ఎమ్మార్పీస్ నాయకులు చనిపోవడం జరిగింది వారి ఆశయాలకు అనుగుణంగా మార్చి 01 న అమరవీరుల దినోత్సవంగా ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పార్టీలకు అతీతంగా మఠంపల్లి మండల కేంద్రంలో అమర వీరులకు నివాళులు అర్పించడం జరిగింది.

## బైక్ మెకానిక్ లకు గుర్తింపు కార్డుల పంపిణీ



### - యూనిక్ యూనియన్ అధ్యక్షులు వాజిద్ ఖాన్ ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 1రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల యూనిక్ బైక్ మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో మెకానికులకు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు బైక్ మెకానిక్ యూనియన్ అధ్యక్షులు వాజిద్ ఖాన్ గుర్తింపు కార్డులను అందించారు అనంతరం ధరల పట్టికను ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సత్యం మెకానిక్ లు సతీష్ ,వెంకటేష్, మహేందర్, లక్కీ, బాబు, వేణు, సతీష్, మహేష్, కిరణ్, లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత సుధాకర్ రెడ్డి అస్తమయం

### - చిన్నముప్పారం లో విషాద ఛాయాలు..



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి మార్చి 1: మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్న ముప్పారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బీరవెల్లి సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో శనివారం వరంగల్ లోని ఆసుపత్రిలో అస్తమయం చెందారు.సుధాకర్ రెడ్డి కి భార్య ఓ కుమారుడు ఓ కుమార్తె ఉన్నారు.కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా పార్టీ బలోపేతానికి తీవ్రంగా కృషి చేశాడు.సింగిల్ విండో డైరెక్టర్ గా గెలుపొంది గ్రామస్తులకు సేవలందించారు. రెండుమార్లు సర్పంచిగా,ఓసారి ఎంపీటీసీగా పోటీ చేసి ఓటమి చెందారు.ఐనప్పటికీ కాంగ్రెస్ లోనే ఉంటూ పార్టీ పటిష్టతకు సహకారమందించాడు. ఆయన రాజకీయ జీవితంలో ఎటువంటి ఆరోపణలు లేకుండా అందరివాడిగా పేరు తెచ్చుకున్నాడు.స్వర్గీయ సుధాకర్ రెడ్డి కన్నుమూతతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.కాగా సుధాకర్ రెడ్డి దహన సంస్కారాల మహాప్రస్థాన యాత్ర ఆదివారం జరగనున్నట్లు పార్టీ వర్గాలు గ్రామస్తులు తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

ఏటూరునాగారం మార్చి1 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:ఏటూరు నాగారం మండలంలో గల రొయ్యూరు మరియు శంకరాజ పెల్లి గ్రామాలకు చెందిన మృతులు పూజారి పుష్పలత, శంకరాజు పల్లి గండం అనసూర్య,, రోయ్యురు ,కవిరి మధు,రోయ్యురు,కుటుంబాలను పరామర్శించడం జరిగిందిఈ కార్యక్రమంలో తాడూరి రఘు ఎండి వలీ బాబా కాకులమర్రి ప్రదీప్ రావు కురుమ శ్రీనివాస్,అత్కూరి రాంబాబు,కొండ గొర్ల తిరుపతి గట్టు నరసింహులు, జిట్టా ఈశ్వర్,సోదారి రమేష్ అల్లంల బుచ్చయ్య,అజహర్ పాషా,దుర్గం లక్ష్మణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# పాఠశాలల్లో వసతుల కల్పనే ధ్యేయం,కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, మార్చ్ 01, (తెలంగాణ పత్రిక) ప్రభుత్వ పాఠశాలలో రూ. 78 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, అరేకపూడి గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము విద్యా మరియు సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ లో భాగంగా ఎమ్మెల్యే (ఎస్ డి ఎఫ్)(రాష్ట్ర సమగ్ర శిక్షఅభియాన్) నిధులు ద్వారా జిల్లా పరిషత్ హై స్కూల్ శేరిలింగంపల్లి పాఠశాలలో నిర్మించిన అదనపు 6 తరగతి గదుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పిఏసీ ఛైర్మెన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ , ఎంఇఓ వెంకటయ్య , పలువురు ప్రముఖులు, నాయకులతో కలిసి అదనపు తరగతి గదులను ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, చూడ ముచ్చటైన తరగతి గదులు, క్లాస్ రూమ్ లో డ్యూయల్ డెస్క్ లు, విద్యుత్తు వెలుగులు, పరిశుభ్రమైన టాయిలెట్లు, స్వచ్ఛమైన మంచినీళ్ల ట్యాంకులు, వంటగదులు భోజనశాలలు, వాకింగ్ ట్రాక్లు చుట్టూ ప్రహరీలు ఇలా అనేక సకల సదుపాయాలతో విద్యార్థులు ఏకాగ్రతతో నిశ్చింతగా చదువులు కొనసాగించేందుకు అవసరమైన ఆహ్లాదకర వాతావరణాన్ని పెంచిపెడుతున్నాయని అన్నారు. పిల్లల చదువులకు సరికొత్త భరోసాను అందిస్తున్నాయని అన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.విద్యాభివృద్ధి కోసం పాఠశాలల్లో మౌలిక వసతుల



కల్పనకు కృషి చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. అందులో భాగంగానే విద్యార్థులకు ఉపయోగకరమైన అవసరమైన అదనపు తరగతి గదులను త్వరితగతిన నిర్మించి, వారికి అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. విద్యార్థులంతా చరవాణిలు, టీవీలకు దూరంగా ఉండాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వసతి సౌకర్యాలు సద్వినియోగించుకొని మంచి మార్కులతో విద్యార్థులు ఉత్తీర్ణులు కావాలని చెప్పారు. ప్రతి ఒక్కరు లక్ష్యంతో కష్టపడి చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఈ డబ్ల్యు ఐ డీసీ ఈఈ రాంకుమార్, డిఈ కలీముద్దీన్,



ఏఈ శ్యామ్ ప్రసాద్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బల్వంత్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, వార్డ్ మెంబర్ శ్రీకళ, రాజ్ కుమార్, సుధాకర్ రెడ్డి, పాండు ముదిరాజ్, రవీందర్, సయ్యద్ నయీమ్, ఉపాధ్యాయులు కరుణ, వీరేశం, ఆంజనేయులు, పద్మావతి, విజయ, పద్మకుమారి, సూర్యప్రభ, శ్రీనివాసులు, కిషోర్, సుజాత, పద్మావతి, విద్యార్థులు, స్థానిక కార్యకర్తలు గణేష్ ముదిరాజ్, మల్లేష్, నటరాజ్, మహేందర్ సింగ్, సలీం, మహిళా నాయకురాళ్లు కుమారి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు...

## వేములవాడలోని వ్యవసాయ బావిలో మహిళా మృతదేహం కలకలం



### - కొంగుముడిలో లెటర్.. స్వాధీనం చేసుకున్న పోలీసులు.

వేములవాడ, తెలంగాణ పత్రిక, మార్చ్,1. పెళ్లయిన మూడేళ్లకే నవవధువు మృతి చెందింది. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం అచ్చన్నపల్లి గ్రామానికి చెందిన నవ వధువు కొక్కుల మమత (పల్లవి )23, వేములవాడ పట్టణం, చెక్కపల్లి రహదారిలోని ఓ వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. పొలం పనులకు వెళ్లిన స్థానికులు చూసి పోలీసులు సమాచారం



ఇవ్వడంతో ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని బయటకు తీశారు. వేములవాడ పట్టణం గాంధీనగర్ కు చెందిన మ్యాన శివతో మూడేళ్ల క్రితం పెళ్లి జరిగింది. కుటుంబ కలహాలతో శనివారం వేకువ జామున తన భర్త శివ దగ్గరికి వెళ్తున్నాననీ తన అక్కతో చెప్పి వెళ్లిందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. పల్లవి మృతితో విషాదం నెలకుంది. మృతి గల కారణాలు తెలియాల్సి ఉంది. మహిళ మృతదేహం కొంగుముడికి ఓ కవర్ లో లెటర్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఘటన స్థలానికి వేములవాడ టౌన్ సిఐ వీరప్రసాద్ సిబ్బందితో పాటు ఫైర్ సిబ్బంది సహాయంతో ఘటన స్థలానికి చేరుకొని అర్బన్ కాలిన వద్ద ఉన్న వ్యవసాయ బావిలో మృతి దేహాన్ని స్థానికుల సహాయంతో బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం వేములవాడ ఏరియా ఆసుపత్రికి మార్చురికి తరలించారు.

## క్రమం తప్పకుండా ఆస్తి పన్ను చెల్లించాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-01 నిజామాబాద్ కార్పొరేషన్ పరిధిలో బకాయిలు ఉన్న ఆస్తిపన్ను క్రమం తప్పకుండా చెల్లించాలని కమిషనర్ దిలీప్ కుమార్ తెలిపారు. శనివారం నగరంలోని పలు ప్రాంతాల్లో ఎక్కువ మొత్తంలో పెండింగ్ లో ఉన్న బకాయిల వసూలుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా పలు దుకాణాల యజమానులు సుమారు రూ. 30 లక్షలు ఆస్తి పన్ను చెల్లించారు. అంతకుముందు హోటల్ స్వాగత్ లో ఆహార నాణ్యతను పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రాజేంద్రకుమార్, ఆర్ఎలు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.పన్ను చెల్లించిన వారి వివరాలు..వాసవి డిజిటల్ ఫోటో స్టూడియో రూ. 2,33,730, భవానీ డెంటల్ మల్టీ స్పెషాలిటీ కేర్ ఆస్పత్రి రూ. 7,42,552, ప్రియాంక స్కిన్ క్లినిక్ రూ. 12,96,092, హైటెక్ మొబైల్ షాప్ రూ. 5,00,000, కేర్ డిగ్రీ కళాశాల . 1,91, 340రూ పన్ను చెల్లించారు.


## హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్య బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే జారె

### - ఎల్ఓసీ ద్వారా ఉచిత ట్రీట్మెంట్ అందేలా చేస్తా ధైర్యంగా ఉండండి

దమ్మపేట తెలంగాణ పత్రిక మార్చి 1అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యేజారె ఆదినారాయణ వారి నియోజకవర్గం దమ్మపేట మండలానికి సంబంధించిన గడ్డిపాటి హైమావతి , తాళ్ల వెంకటస్వామి , జారె నాగేశ్వరరావు(బుల్లయ్య) వివిధ అనారోగ్య సమస్యలతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో వైద్యం పొందుతుండగా వారిని పరామర్శించి ప్రస్తుత వారి ఆరోగ్య వివరాలు పరిశీలించి ధైర్యంగా ఉండాలని సూచించారు ట్రీట్మెంట్ వైద్యఖర్చుల కోసం భయపడవద్దన్నారు ఎల్ ఓ సి ద్వారా పూర్తి చికిత్స ఉచితంగా అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు..



## తెరుచుకున్న బాబ్లీ ప్రాజెక్టు గేట్లు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-010.6 టీఎంసీల నీరు విడుదలగోదావరిపై మహారాష్ట్రలో నిర్మించిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లను అధికారులు ఎత్తివేశారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ప్రతియేడాది జులై 1 నుంచి అక్టోబర్ 28 వరకు బాబ్లీ గేట్లను తెరిచి ఉంచే సాంప్రదాయంకొనసాగుతుంది.ఈ నేపథ్యంలో శనివారం ఎస్సారెస్పీ బాబ్లీ ప్రాజెక్టు అధికారులు, సీడబ్ల్యూసీ అదికారులు కలిసి బాబ్లీ ప్రాజెక్టు గేట్లను తెరిచి 0.6 టీఎంసీల నీటిని దిగువకు వదిలారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ యూజీడీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, ఎస్సారెస్పీ ఈఈ చక్రపాణి, నాందేడ్ డిఈ ప్రశాంత్ కదం, ఎఈఈ రవికొత్త, సచిన్ దేవ్ కాంబ్లే, బాబ్లీ ప్రాజెక్టు అధికారులు వినయ్, సుశాంత్, రిక్కి తదితరులు ఉన్నారు.



## జాతీయసైన్స్ దినోత్సవవేడుకలు





కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 1:కరీంనగర్ హనుమాన్ నగర్ బ్లూ బెల్స్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రోజున వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ జంగ సునీత మనోహర్ రెడ్డి సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాల వేశారు భారత దేశానికి గర్వకారణమైన శాస్త్రవేత్త సి.వి.రామన్ 1928 ఫిబ్రవరి 28న ప్రఖ్యాత రామన్ ఎఫెక్ట్ కనుగొన్నారు అందుకుగాను భారత ప్రభుత్వం 1987 నుండి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో యూకేజీ నుండి 5వ తరగతి వరకు గల విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టులను తయారు చేశారు వీటిలో ముఖ్యంగా ఇరిగేషన్, శరీర వ్యవస్థ పనితీరు, వాటర్ ప్యూరి ఫైయర్, ఆరోగ్యకరమైన ఆహారం వంటి ప్రాజెక్టులు ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు పనిచేసే విధానాన్ని తల్లిదండ్రులకు చక్కగా వివరించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## 47 పరీక్ష కేంద్రాలలో 9129 మంది విద్యార్థులు పరీక్షలు
## -జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 1:-** శనివారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పదవ తరగతి బోర్డు పరీక్షల నిర్వహణలో పాల్గొనబోవు అధికారులు అందరికీ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అయా అధికారులంతా తమ తమ విధుల పట్ల క్షుణ్ణమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లాలో మొత్తం 47 పరీక్ష కేంద్రాలలో 9129 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు తెలిపారు. పదవ తరగతి పరీక్షలు మార్చి 21వ తేదీ నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరగనున్నాయని అన్నారు. అన్ని పరీక్షలను ఉదయం 9 గంటల 30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లాకు చేరుకున్న పరీక్షల సామాగ్రికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పరీక్షల నిర్వహణకై నియమించిన చీఫ్ సూపర్ ఇండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇతర అధికారుల వివరాలను తెలుసుకున్నారు. పరీక్ష, జవాబు పత్రాల తరలింపు సమయంలో తగిన భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు జిల్లాకు చేరుకున్న పరీక్షల సామాగ్రిని నిర్దేశిత ప్రదేశాలను జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలను నిర్వహించాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, వైద్య సిబ్బంది, ఓఆర్ఎస్ పొట్లాలు, ఇతర అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల దగ్గర పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష జరుగుతున్నంతసేపు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా పరీక్షల సమయానికి తగ్గట్లుగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను నడపాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో భాగస్వామ్యం అయ్యే



అధికారులందరికీ శిక్షణను ఇవ్వాలని తెలిపారు. ఎటువంటి మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఈఓ పి. రామారావు, విద్యాశాఖ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ ఆంజనేయస్వామి మూడు గుల్ల దేవాలయంలో రంగ రంగ వైభవముగా





**ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక /మార్చి 1**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామికి వైభవముగా ప్రతినెల మొదటి రోజు పూర్వభద్ర నక్షత్రానికి జరిగే అభిషేకము పుష్పరార్చన చేయడం జరిగింది అర్చకులు కృష్ణమాచార్యులు పా టీతు నిలేశ్ పంతులు మంత్రో రచనలతో గుడి యాజమాన్యులు బొల్లు మల్లయ్య పద్మ చేతుల మీదుగా కార్యక్రమం జరిగింది గ్రామ ప్రజలు దైవభక్త బృందం తదితరులు పాల్గొన్నారు

# ముస్లింలకు అత్యంత పవిత్రమైన పెద్ద పండుగ రంజాన్

- రంజాన్ మాసంలో దానధర్మాలకు అధిక ప్రాధాన్యం
- పండుగను ఆనందోత్సాహాల భక్తిశ్రద్ధల మధ్య ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకోవాలి
- పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం నేపథ్యంలో ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు

**కరీంనగర్ మార్చి 01 (తెలంగాణ పత్రిక) :** ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైన పెద్ద పండుగ రంజాన్ పండుగని, రంజాన్ మాసంలో ముస్లింలు దానధర్మాలకు అత్యధిక ప్రాధాన్యమిస్తారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఆదివారం నుంచి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో ముస్లిం సోదర, సోదరీమణులందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. శనివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లింలు నియమ నిష్టలతో ఉపవాస దీక్షలు ఆచరిస్తారని తెలిపారు. రంజాన్ మాసాన్ని దివ్య ఖురాన్ భూమిపై అవతరించిన మాసంగా భావిస్తారని, ఈ నెలలో 'సఫిల్' చదివితే 'ఫరజ్' చదివినంతగా... అంటే 70సార్లు నమాజ్ చేసిన పుణ్యం వస్తుందని ఇస్లాం గ్రంథాలు ప్రబోధిస్తున్నాయని పేర్కొన్నారు.. ఈ మాసంలో ముస్లింలు దానధర్మాలకు (జకాత్, ఫిత్రాకు) ప్రాధాన్యతనిస్తారని, ఈ నెల రోజుల్లో చేసిన దానాలు 70 రేట్లు అధిక ఫలితాన్ని అందిస్తాయని వారి నమ్మకమని రాజేందర్ రావు తెలిపారు.



రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం ఫిత్రా (నిర్ణీత దానం) తప్పనిసరిగా చేయాలని నియమంఅత్యంత పవిత్రమైనదని పేర్కొన్నారు. ఈ మాసంలో చేసే ప్రతి ఆధ్యాత్మిక కార్యక్రమం ఎన్నో రేట్ల ఫలితాలను అందిస్తుందని వారి విశ్వాసమని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఇస్లామిక్ సమాజం యొక్క అతిపెద్ద పండుగలలో రంజాన్ ఒకటి అని పేర్కొన్నారు. ఈ నెల ముస్లింలకు ఉపవాసం, ప్రార్థనలు, సమాజ సేవతో గడుస్తుందన్నారుముస్లింలు సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు నెల రోజుల పాటు ఉపవాసం ఉండి, ఆ తర్వాత ఇఫ్తార్ పండుగను జరుపుకుంటారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మసీదుల వద్ద రంజాన్ నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టిందని తెలిపారు. ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు. ఆయా జిల్లాల్లో అధికార యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టిందని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధల మధ్య ఆనందోత్సాహాలతో రంజాన్ జరుపుకోవాలని వెలిచాల రాజేందర్ రావు కోరారు.

# 4,00,000/- రూపాయల ఎల్ ఓ సి ని అందజేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు గారు

**జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చ్ 1)**ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కోహీర్ మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మంగలి లక్ష్మి అత్యవసర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 4,00,000/- ఎల్ ఓ సి మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు అందజేసిన జహీరాబాద్ శాసన సభ్యులు శ్రీ కొనింటి మాణిక్ రావ్ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ రామకృష్ణ రెడ్డి మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్ కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ సీనియర్ నాయకులు నర్సింహా రెడ్డి సురేందర్ రెడ్డి యువ నాయకులు మిథున్ రాజ్ వెంకటపూర్ మాజి సర్పంచ్ రాజ్ శేకర్ గ్రామ పార్టీ అధ్యక్షులు నర్సింలు నాయకులు అడివయ్య,



శ్రీనివాస్ చింతల్ ఘాట్ గ్రామ పార్టీ అధ్యక్షులు సాల్మోన్ తదితరులు పాల్గొన్నారు ఈ సంధర్బంగా లబ్దిదారులి కుటుంబసభ్యులు ఎమ్మెల్యే నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు

# బాల్య వివాహ చట్టాల పైన అవగాహన సదస్సు



**పాలకుర్తి మార్చి 01 (తెలంగాణ పత్రిక):**జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో గల జడ్పీహెచ్ఎస్, మరియు కర్మెల్ కాన్వెంట్ హై స్కూల్ లలో స్కోప్ ఎన్జీవో ఆధ్వర్యంలో ' బాలల హక్కులు మరియు వివాహ చట్టాలు పైన అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ అవగాహన సదస్సులో స్కోప్, ఎన్జీవో, సి ఎస్ ఎం లు నాద్ర తబస్సుమ్, తరుణ్,మరియు భరోసా సిబ్బంది రేష్మ, సునీతలు ప్రసంగిస్తూ అంతర్జాతీయ బాలల హక్కుల ఒడంబడిక ప్రకారం బాలలకు హక్కులను వివరించడం జరిగింది. అనగా జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, పాల్గొనే హక్కు మరియు అభివృద్ధి చెందే హక్కులను వివరిస్తూ మరియు బాధ్యతలు గురించి వివరించారు, హక్కులను భంగం కల్గినప్పుడు బాలలకు ఉన్న చట్టాలను ద్వారా



రక్షణ పొందాలని చెప్పారు. బాలలు ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యంగా బాల్య వివాహాలు , బాల కార్మికులు, బడి మానేసిన పిల్లలు, బాలల పై లైంగిక వేదింపులు మొదలగు సమస్యలు వాటి పరిణామాలు వివరిస్తూ వాటికి సంబంధించిన చట్టాలను పిల్లలకు అవగాహన చేయడం జరిగింది. అలాగే ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి కానీ స్కోప్ ఎన్జీవో వారికి గాని కాల్ చేసి సమాచారం అందియాల్సిందిగా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం శోభ రాణి, కార్మల్ స్కూల్ హెచ్ఎం లైజబీత్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# 25 ఏళ్ల తర్వాత పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తెరిచిన 163 జాతీయ ప్రధాన రహదారి

## ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ

**ఏటూరునాగారం మార్చి1 తెలంగాణ పత్రిక** ములుగు జిల్లా స్టాపర్: ములుగు జిల్లా ఏటూరునాగారం పోలీస్ స్టేషన్ ముందు నుంచి 25 ఏళ్ల తర్వాత రోడ్డు మార్గానికి మోక్షం కలిగింది. ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శభరిష్, పి.ఐపిఎస్ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ సూచనల మేరకు అన్ని విధాలుగా పటిష్ట భద్రత చర్యలు తీసుకోనీ 163 జాతియ రహదారినీ శనివారం ఉదయం ఏటూరు నాగారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్, ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్, రోడ్డు మార్గం గేట్లు ఎత్తివేసి తెరవడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ మాట్లాడుతూ గత 2001లో నక్సల్స్ పోలీస్ స్టేషన్ పై దాడి చేసి ఐదుగురిని హతమార్చారు. అప్పుడు ప్రధాన రోడ్డు పోలీస్ స్టేషన్ ముందు నుంచి ఉండటంతో మందుపాతర్లను ట్రాక్టర్లలో అమర్చి పేల్చివేశారు. అప్పటి ఎస్సై, ప్రస్తుత ఏసీపీ కిరణ్ కుమార్ ఎదురుదాడి చేసి విరోచితంగా పోరాడారు. నాటి నుండి నేటి వరకు భద్రత చర్యలలో భాగంగా రోడ్డు మార్గం గేట్లు మూసివేసి దారి మరలించడం . జరిగింది. కాగా,



ప్రస్తుతం ఈ రోడ్డు మార్గం 25 ఏండ్ల తరువాత తిరిగి ప్రజలు వాహనదారుల సౌకర్యార్థం ఎలాంటి ఇబ్బందీ లేకుండా అభివృద్ధి లో భాగంగా తిరిగి నేడు ఇట్టి 163 జాతీయ రహదారిపై గేట్లుఎత్తివేసి ప్రారంభం చేయడం జరిగింది. జాతీయ రహదారిపై మూసివేసిన గేట్లు ఎత్తివేయడం తొ ప్రజలు వాహనదారులు. పోలీస్ శాఖ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిఐ అనుముల శ్రీనివాస్ ఎస్సై తాజుద్దీన్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు


**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మార్చి 1:**వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామానికి చెందిన మాజీ మత్స్యశాఖ అధ్యక్షుడు చింతకాయల వీరేందర్ కుమార్తె కుమారుడు నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవాల ను సూర్యాపేట జిల్లా ఆసరాబాద రోడ్ లోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ శుభకార్యం లో ముఖ్యఅతిథిగా దేవాలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు పాల్గొని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఐఎన్టిసి రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్య గౌడ్,ఆమనగల్లు మాజీ ఎంపిటిసి వల్లంపట్ల అబ్రహం,మాజీ దేవలయ కమిటీ చైర్మన్ బచ్చు వెంకన్న, వల్లంపట్ల ప్రవీణ్, పేరుమాళ్ళ



జోజి,వాకిటి బిక్షం,మెరుగు జానీ, ఆమనగల్లు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మెరుగు అనిల్ కుమార్,గౌరోజు అశోక్, మెరుగు శాలెంరాజు తదితరులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

# అనుమాన స్థితిలో (74) సంవత్సరాల వృద్ధుడు మృతి

**ఎలిగేడు, మార్చి01, (తెలంగాణ పత్రిక)-** ముప్పిరితోట గ్రామానికి చెందిన పెద్దల పోచాలు %o/శీ% మొండయ్య, (74) సంవత్సరాలు మృతుడు పెద్దల పోచాలు అతడికి ఇద్దరు కొడుకులు, ఒక కూతురు సంతానం కాగా చిన్న కొడుకు గతంలోని చనిపోగా, మృతుడు పెద్ద కొడుకుతో కలిసి దాదాపు రెండు సంవత్సరాలుగా పక్షవాతంతో బాధపడుతూ ఉండగా, అతని భార్య పెద్దల లక్ష్మి కూడా లివర్ క్యాన్సర్ తో బాధపడుతుండగా మృతుడు అప్పుడప్పుడు ఇద్దరికీ రోగాలేనేమో నాకు బ్రతకాలని లేదని చెప్తూ బాధపడేవాడని, అదే క్రమంలో దాదాపు 6 నెలల క్రితం మృతుడు పొలం వద్ద జారిపడగా తొంటి భాగంలో బలమైన దెబ్బ తగిలి రెండు నెలలు మంచం పై పడుకొని ఉన్నాడని, ఇప్పుడు ఇప్పుడే కోలుకుంటున్నాడు అనే క్రమంలోనే, నిన్న అనగా 28-02-2025 రోజున రాత్రి 7.30 సమయంలో మృతుడు నురుసులు కక్కుతుండగా అతని భార్య లక్ష్మి చూసి మృతుడి కొడుకుతో నాన్న ఇలా చేస్తున్నాడని చెప్పగా, వెంటనే మృతుని చికిత్స నిమిత్తం



హాస్పిటల్ తరలిస్తుండగా చనిపోయాడు మృతుడు ఏదైనా పురుగుల మందు త్రాగో లేదా గుండెపోటుతో మరణించి ఉంటారని మృతుడి భార్య అయిన లక్ష్మి ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం అయిందని జూలపల్లి ఎస్సై సిహెచ్ సనత్ కుమార్ తెలిపారు.

# పవిత్ర రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**పాలకుర్తి మార్చి 01 (తెలంగాణ పత్రిక):**పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర, ముఖ్యంగా పాలకుర్తి నియోజకవర్గ ముస్లిమ్ సోదర, సోదరీమణులకు ఎమ్మెల్యే యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దెట్కవ ప్రార్థనలు శాంతి, సామరస్యానికి వేదికలు కావాలన్నారు. తెలంగాణకే తల మానికమ్మైన "గంగజమునా తెహజీబ్ " మరింతగా పరిఢవిల్లాలని ఆకాంక్షించారు. పేదింటి ముస్లిం మహిళల వివాహం కోసం రాష్ట్ర ప్రభుత్వం షాదీ ముబారక్ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నదని ఎమ్మెల్యే చెప్పారు. మరోసారి ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు.



# పిసిసి అధ్యక్షున్ని మర్యాదపూర్వకంగా కలిసిన నిజామాబాద్ కాంగ్రెస్ కార్యకర్తలు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-01**పీసీసీ అధ్యక్షుని మర్యాదపూర్వకంగా హైదరాబాద్ లో కలిసి నిజామాబాద్ జిల్లా కార్యకర్తజగడం సుమన్



# భారత దేశంలో సర్పంచులు లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ

**కొత్తగూడెం ఆర్ సి మార్చి 1 (తెలంగాణ పత్రిక)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. సర్పంచులు మాత్రమే కాదు ప్రస్తుతానికి ఏ ఒక్క స్థానిక సంస్థకి ప్రజాప్రతినిదులు లేరు.. జిల్లా స్థాయి నుండి పట్టణ, మండల, గ్రామ స్థాయి వరకు, జిల్లా పరిషత్ చైర్మన్ లు, జడ్పీటీసీ సభ్యులు, మున్సిపల్ చైర్మన్ లు, కౌన్సిలర్ లు, మండల పరిషత్ అధ్యక్షులు, ఎంపీటీసీ లు, సర్పంచులు, వార్డు సభ్యులు గానీ ఏ ఒక్క స్థానిక సంస్థకు కూడా ఒక్క ప్రజా ప్రతినిధి కూడా లేదు. దేశంలోనే స్థానిక సంస్థలు అన్నీ ఖాళీగా ఉన్న ఏకైకరాష్ట్రం మన తెలంగాణ.. కేవలం %మీూా% లు, %మీజ% లు, %వీు% లతోనే పాలన కొనసాగిస్తున్న గుంపు మేస్త్రి. లిప్రపంచంలోనే అతి పెద్ద ప్రజా ప్రజాస్వామ్య దేశంలో ప్రజలను పాలించాల్సిన పాలకులు వాళ్ళను వాళ్ళపాలించుకుంటున్నారు. ప్రజా పాలన పేరుతో ప్రజా స్వామ్యాన్ని, పాలకుల స్వామ్యంగా మార్చాడు ఈ గుంపు మేస్త్రి.

# బడ్జెట్ సంపన్నులకు కార్పొరేట్ వ్యక్తులకు అనుకూలం

**- కందుకూరి నాగేశ్వరరావు**

**పినపాక, మార్చి 1(తెలంగాణ పత్రిక)**కేంద్ర బడ్జెట్ పై బూర్గంపాడు మండలంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సదస్సు సారపాక సిఐటియు కార్యాలయంలో కందుకూరి నాగేశ్వరావు అధ్యక్షులు జరిగింది ఈ కార్యక్రమానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పార్లమెంటులో పెట్టిన 8వ బడ్జెట్ కార్పొరేటు శక్తులకు ఉపయోగపడే విధంగా ఈ బడ్జెట్ ఉన్నదనిక్షప్రజలకు ఏమాత్రం ఉపయోగపడటం లేదని అ బడ్జెట్ వల్ల కార్పొరేట్ శక్తులకు లాభం చేకూర్చే విధంగా ఉందనినిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెట్టడం వల్ల దేశ ప్రజలకి సామాన్య ప్రజలకి ఒరిగింది ఏమీ లేదు అని ఇది కేవలం అదానికి అంబానికి కార్పొరేటర్ శక్తులకి ఉపయోగపడే బడ్జెట్ వాస్తవానికి బడ్జెట్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనికి రెండు లక్షల 50 కోట్లు ఈ బడ్జెట్లో పెట్టాలి కానీ ఎంత పెట్టారో చూడండి 86 వేల కోట్లు బడ్జెట్లో పెట్టారు గత పోయిన సంవత్సరం 25 వేల కోట్లు ఉపాధి కార్మికులకి ప్రభుత్వం అప్పు ఉన్నదని 86 వేల కోట్లల్లో 25 వేల కోట్లు తీసేస్తే 61 కోట్లు మాత్రమే 2025, 26 లో పనిచేసే కార్మికులకి కేటాయించిన బడ్జెట్లోని ఎంత దారుణం చూడండి ప్రజల పైన జీఎస్టి పేరు తోటి టాక్స్ పేరు తోటి ఉప్పు దగ్గర నుండి ప్రతి వస్తువు పైన జీఎస్టి వేస్తున్నారని పది రూపాయలు ప్యాకెట్ దగ్గర నుండి జీఎస్టీ ప్రజల పైన పడుతుందని ప్రజల సొమ్మును ప్రభుత్వం లాక్కొని ఆ సొమ్ము మొత్తాన్ని కార్పొరేట్లకు ఇస్తుందని సామాన్య ప్రజలు కొనుక్కునే శక్తి లేకుండా చేస్తుంది ఈప్రభుత్వం ఫ్యాక్టరీలలో పెరుగుతున్న ఉత్పత్తి గ్రామాలలో సామాన్య ప్రజల దగ్గర డబ్బులు లేక కొనలేని పరిస్థితి ఫ్యాక్టరీలు ఉత్పత్తి నిలువ ఉండిపోతుందని సామాన్యుడు కొనుక్కునే శక్తి లేదని పారిశ్రామిక ఫ్యాక్టరీలు చిన్నాభిన్నమై మూత పెట్టడం వల్ల ఉత్పత్తి ఎక్కువ పెరగటం వల్ల ప్రజలు కొనే పరిస్థితి లేక ఫ్యాక్టరీలు మూతపడుతున్నాయి కార్మికులంతా వీధిన పడుతున్నారు బజారున పడుతున్నారు ఉత్పత్తి కార్పొరేట్ చేతుల్లో కంప్యూటర్ల ద్వారా యంత్రాల ద్వారా పనులు చేపిస్తూ ప్రజలని బయటికి వెళ్లగొడుతున్నారు బతికే పరిస్థితి లేకపోతే కేంద్ర ఎన్డీఏ సర్కార్ మోదీ ప్రభుత్వం ప్రజల పైన



భారాలు మోపుతున్నారుఈ భారాలకు వ్యతిరేకంగా ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున ప్రజలలోకి తీసుకెళ్లి ఆ దుర్మార్గమైన ప్రభుత్వంపై దండయాత్ర చేయాల్సిన అవసరం ఉందని వ్యవసాయ కార్మికులు పనిచేస్తున్న కార్మికులు శ్రామికులు రైతులు మొత్తం కదిలి ఇలాంటి ప్రభుత్వాలకి గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందని ప్రజా సంఘాలు నాయకులు సదస్సులో మాట్లాడుతూ చెప్పారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కందుకూరి నాగేశ్వరావు సిఐటియు నాయకులు బొళ్ల ధర్మ , ఇలాసాగరపు నాగేందర్, కన్నయ్య, సత్యం, ఎస్కే మీరా, సీతమ్మ, ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు

## పట్లోళ్ల కార్తీక్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కొమ్ము గోపాల్



**రాజేంద్రనగర్ ప్రతినిధి మార్చ్ ఒకటి తెలంగాణ పత్రిక..**రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి జన్మదిన సందర్భంగా శనివారం నాడు చౌదర్ గూడ గ్రామం నుండి బిఆర్ఎస్ సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ మల్గారం పిఏసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్ ,కొమ్ము గోపాల్,అనంతుల రమేష్, ఐక్క సుధాకర్, కొమ్ము జంగారావు, మల్లాలం రామకృష్ణ, గుర్రంపల్లి కుమార్, ఐక్క క్రాంతి కుమార్, విజయ్ కుమార్, ఐక్క నవీన్,ఒక్క మహేష్, నానాజీపురం శేఖర్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారులి.

# నిరంతరం శ్రమించే హమాలీలను కుటుంబ సభ్యులుగా పరిగణిస్తాం

**-హమాలీలకు రావాల్సిన ప్రయోజనాలను అందజేస్తాం-గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి**





**అబ్దుల్లాపూర్ మెట్ మార్చ్ 01 (తెలంగాణ పత్రిక):-**నిరంతరం శ్రమించే హమాలీలను కుటుంబ సభ్యులుగా పరిగణిస్తాం అని మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు.శనివారం ఎన్టీఆర్ నగర్ కూరగాయల మార్కెట్ లో పనిచేసే హమాలీలకు గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,పాలకవర్గం అధికారులతో కలిసి గుర్తింపు లైసెన్సులు అందజేశారు.వెల్లడి గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కూరగాయల మార్కెట్లో పనిచేసే దాదాపు 75 మంది హమాలీ సోదరులకు శనివారం మధ్యాహ్నం మార్కెట్ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులతో కలిసి వారికి గుర్తింపు లైసెన్సులు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా మార్కెట్లో పని చేసే హమాలీలకు గుర్తింపు లైసెన్స్ లేవని మా పాలకవర్గం ఏర్పాటు జరిగిన తర్వాత అటు బాటసింగారం పండ్ల మార్కెట్లో,ఇటు ఎన్టీఆర్ నగర్ కూరగాయల మార్కెట్లో నిరంతరం శ్రమించే హమాలీ సోదరులకు గుర్తింపు లైసెన్సులు ఇవ్వడం జరిగిందన్నారు.లైసెన్సులతోపాటు వారికి ప్రమాద బీమా,రెండు జతల దుస్తులు కూడా అందజేస్తామన్నారు .హమాలీ సోదరులు రైతులతో వ్యాపారులతో వినియోగదారులతో క్రమశిక్షణతో మెలగాలని సత్ప్రవర్తన తో ఉండాలని వారికి రావాల్సిన ప్రయోజనాలను మార్కెట్ పరంగా అందజేస్తామని తెలియజేయడం జరిగింది.హమాలీ సోదరులను కుటుంబ సభ్యులుగా భావిస్తామని వారికి ఏ సమస్య వచ్చినా దగ్గరుండి పరిష్కరిస్తామని చెప్పడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిహెచ్ భాన్కరాచారి,ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్ శ్రీనివాస్,పవార్,పాలకవర్గ సభ్యులు బండి మధుసూదన్ రావు,పన్నాల జైపాల్ రెడ్డి,నవరాజ్,బోయపల్లి గోవర్ధన్ రెడ్డి,మెగావత్ గణేష్ నాయక్,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,చేకం లక్ష్మి,దోమలపల్లి అంజయ్య,నరసింహ,ఇబ్రహీం,సిఐటియు నాయకులు వీరయ్య, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కోసం చట్ట సాధనకై మార్చి 1 నుండి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా లక్ష సంతకాల సేకరణ

**తెలంగాణ పత్రిక** రంగారెడ్డి జిల్లా బ్యూరోవికలాంగుల హక్కుల జాతీయ వేదిక (%ఖీ=ణ%) ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశం ఇబ్రహీంపట్నం వినోబా నగర్లోని స్ఫూర్తి జ్యోతి ఫండేషన్ లో నిర్వహించబడింది. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర %ఖీ=ణ% అధ్యక్షులు కురువనేల్లి వెంకట్ మాట్లాడుతూ:- స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కోసం చట్ట సాధనకై మార్చి 1 నుండి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా లక్ష సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించారు. - రాష్ట్రంలో వికలాంగులకు యుడిఐడి కార్డులు కొంత మందికి మాత్రమే జారీ చేయబడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. - మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు, వికలాంగుల పురుషులకు కూడా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. - వికలాంగులకు అంతోత్యోదయ కార్డులు మంజూరు చేయాలని కోరారు. - తెలంగాణ రాష్ట్రంలో మహాసభ సదస్సు మార్చి 21-23 తేదీల్లో హైదరాబాద్లో నిర్వహించబడుతుందని తెలిపారు. జిల్లా అధ్యక్షులు అశన్నగారి భుజంగరెడ్డి మాట్లాడుతూ:లిలి - వికలాంగులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీనిచ్చిన ?6,000 నెలసరి సహాయాన్ని పెంచాలని మరియు బోగస్ సర్టిఫికేట్లను రద్దు చేయాలని డిమాండ్



చేశారు. - జిల్లా ప్రధాన కార్యదర్శి జేర్కోని రాజు - జిల్లా కమిటీ సభ్యులు: మదన్పల్లి శ్రీనివాస్, కాకి నర్సింహ్మా - షాద్‌నగర్ అధ్యక్షులు: చేగురి శేఖర్ గౌడ్ - ప్రధాన కార్యదర్శి: అప్పే సంతోష - కమిటీ సభ్యులు: గంగ్రతి మనిలా, అబ్దుల్ పూర్ మెట్టు - నాయకులు: జంగయ్య - జై స్వరాజ్ పార్టీ ఉమ్మడి జిల్లా మహబూబ్నగర్ ఇన్చార్జ్: మర్ల అంజనేయులు - ఇతరులువికలాంగుల హక్కుల కోసం చట్టపరమైన ప్రాతినిధ్యం సామాజిక న్యాయం సాధించే లక్ష్యంతో ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించబడుతోంది.

# ప్రశాంత వాతావరణంలో దేవాలయ భూముల వేలం

**19.91 ఎకరాల భూమికి 3,90,000 రూ..**





**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మార్చి 01:**వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలోని పురాతన కాలం నాటి చరిత్ర కలిగిన శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ భూములు కౌలు సంవత్సరానికి గాను ఈనెల మార్చి 1 తేదీన ఉదయం 11 గంటలకు దేవాలయ కమిటీ చైర్మన్, ధర్మకర్తలు,గ్రామ ప్రజల సమక్షంలో వేలం పాట నిర్వహించినట్లు దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఇన్చార్జ్ మేనేజర్ కొంకపాక మృత్యుంజయ శాస్త్రి తెలిపారు. ఈ వేలం పాటలో పాల్గొనే వారు ముందుగా రూ.5 వేలు డిపాజిట్ చెల్లించి వేలంపాట నిర్వహించారు.శనివారం ఆలయ ఆవరణలో మృత్యుంజయ శాస్త్రి మాట్లాడుతూ వివిధ సర్వే నెంబర్లు గల 19.91 ఎకరాల భూమిని వేలంపాట నిర్వహించారు. ఇట్టి భూములకు 390,000/-లక్షల రూపాయలు వేలంపాట తో ముగించారు. సంవత్సరం పాటు భూమిని రైతులు కొనసాగించుకోవచ్చునని తెలిపారు. ఈనెల 12వ తారీఖు నుండి 14 తారీకు వరకు జాతర మహోత్సవాల సందర్భంగా టెంకాయల వేలం పాటను 50 వేల రూపాయలకు నార్ల అజయ్ దక్కించుకున్నారు.ఈ సమావేశంలో దేవాలయ శాఖ అధికారులు, దేవాలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు,ధర్మకర్తలు పెరుమాళ్ల జోజి వాకిటి బిక్షం లొండ కటమ్మ ముత్యాల యుగంధర్, గ్రామ పెద్దలు వల్లంపట్ల అబ్రహం, మేక మాణిక్యం, నార్ల అజయ్, కోల పెద్ద సైదులు, గ్రామ మాజీ సర్పంచ్ సలహాదారుడు వల్లంపట్ల ప్రవీణ్, మేక జయరాజు, మాజీ ఉపసర్పంచ్ కోల సైదులు, మెరుగు జానీ, గంగయ్య, లోడింగ్ సైదులు, ఎరకచర్ల ప్రేమ్ సాగర్,కుంచం రమేష్,గ్రామ ప్రజలు యువత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకే వైజ్ఞానిక ప్రదర్శనలు

**- పాఠశాల కరస్పాండెంట్ కంది సంధ్య వెల్లడి..**

**-విద్యార్థులను ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు...**



**చిగురుమామిడి,మార్చి01(తెలంగాణ పత్రిక):**విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకే వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నట్లు విస్డం హై స్కూల్ కరస్పాండెంట్ కంది సంధ్య తెలిపారు.శనివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలోని విస్డం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో ఏర్పాటుచేసిన వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థులను,వారి తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకుంది.సైన్స్ దే ను ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కంది సంధ్య మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్ పట్ల అభిలాషను పెంచుతూ,వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇటువంటి ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయన్నారు. విద్యార్థులు ఏ రంగంలో రాణిస్తారో ఆయా రంగంలో రాణించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.విద్యార్థులు,మానవుని జీర్ణవ్యవస్థ,రక్త ప్రసరణ వ్యవస్థ,కణంకి సంబంధించిన ప్రాజెక్టులను,పర్యావరణ కాలుష్యం జరగడానికి గల కారణాలను ప్రాజెక్టుల ద్వారా విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించారు.పాఠశాల విద్యార్థులు తయారు చేసిన వస్తువులను ప్రదర్శించగా వారిని కరస్పాండెంట్ అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలి శ్రీనివాస్,సైన్స్ సబ్జెక్టు టీచర్ సొమ్మ,తోట రమేష్,కంభం శ్రీనివాస్,అప్పాల రమేష్,పోలు కుమారస్వామి,ఎంద్ర రాజ్ కుమార్,బొలిశెట్టి సురేష్,మేరీ ప్రవీణ,శ్వేత,సౌజన్య ఇతర ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రేమ విధేయత నిజాయితీ తప్పనిసరి పాటించాలి

# రామకృష్ణ పరమహంస జయంతి ఉత్సవాలు





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-01**శ్రీ రామకృష్ణ పరమహంస జయంతి సందర్భంగా నగరంలోని శివాజీ నగర్ లో గల కుటీర్ లో రామకృష్ణ పరమహంస జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయని ఉదయం అభిషేకాలు, విష్ణు పారాయణం తో పాటు యజ్ఞ హవనము విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తద్వారా రామకృష్ణ పరమహంస నడిచిన బాటలో ప్రతి విద్యార్థి నడవాలని ప్రేమ విధేయత నిజాయితీ తప్పనిసరి పాటించాలని రాబోయే తరంలో విద్యార్థులు ఎంతో ఉన్నతి చెందాల్సిన అవసరం ఉందని రామకృష్ణ కుటీర్ నిర్వాహకులు ఎస్ ఎన్ చారి తెలిపారు.ఆలయాలకు గోపురాలకు బదులకు పోతున్నాం కానీ అక్కడ ఉన్న విశిష్టతను తెలుసుకొని మనలో మార్పు చెందడమే శ్రీ రామకృష్ణ పరమహంస సందేహం అని నిర్వాహకులు ఎస్ ఎన్ చారి తెలిపారు. అత్యంత వైభవంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యానికేతన్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన శ్రీ సోమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**- ఈఓ మోహన్ బాబు**

**పాలకుర్తి మార్చి 01 (తెలంగాణ పత్రిక):**పాలకుర్తి మండల కేంద్రంలోని స్వయంభువు శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో గత 5 రోజుల నుండి నిర్వహించిన మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు మా ఆలయ అవసరానికి, భక్తుల సౌకర్యార్థం తగిన ఏర్పాట్లు చేసిన అధికారులకు మరియు సహకరించిన భక్తులకు ఆలయ ఈఓ. మోహన్ బాబు ధన్యవాదాలు, కృతజ్ఞతలు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జాతర బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవోపేతంగా, కనుల పండుగగా, వేద పండితుల మంత్రోచ్చారణాల మధ్య నిర్వహించడం జరిగింది.. అందుకు సహకరించిన వివిధ శాఖల అధికారులు, దేవాదాయ ధర్మదాయ శాఖ, పోలీస్, విద్యుత్, ఫైర్, ఆర్ అండ్ బి, పంచాయితీ రాజ్, రవాణా శాఖ, వైద్య ఆరోగ్య, వెటర్నరీ, ఎక్సైజ్, సానిటేషన్, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది, ఎన్ఎస్ఎస్, ఎన్సిసి భక్తులకు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు.భక్తుల సౌకర్యార్థం దాతలు ఎవరన్నా ఏర్పాట్లు చేయదలచుకుంటే వేరుగా సంప్రదించగలరు.. ఆలయ అభివృద్ధికి సహకరించే దాతలకు పూర్తి సహాయ సహకారాలు చేయడానికి ముందు ఉంటాము.. భక్తులకు సౌకర్యాలు అందించడంలో రాజీ పడేదిలేదు ఎవరైనా ఎల్లవేళలా ఫోన్ నెంబర్ 9030932493 ద్వారా సంప్రదించగలరని విజ్ఞప్తి. స్వామి కార్యం స్వ కార్యంలా భావించి, సేవా భావంతో పుణ్య కార్యాలలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను..బ్రహ్మోత్సవాలలో కళ్యాణం అలంకరణ దాతలు ఆరుద్రోత్సవ దాతలు 40000 పూజ సామాగ్రి దాత గుజ్జ సుమన్ రావు 50000, ఉచ్చ అందించిన దాతలు కోదూరు.సోమ నర్సింహ రెడ్డి, యాతవాకిల్ల శిరీష్ కుమార్, నాగమల్ల.సతీష్ కుమార్ 96000 అందజేశారు

# జిల్లాసైన్స్ ఫేర్ ద్వితీయ స్థానంలో పెబ్బేరు కేజీబీవి పాఠశాల



**పెబ్బేరు 01 ఒకటి (తెలంగాణ పత్రిక )**పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన 15 పాఠశాలల కు వనపర్తి జిల్లా చిట్యాల గురుకులాలలో నిర్వహించిన సార్ సైన్స్ ఫెయిర్ కు హాజరైన కేజీబీవీ పెబ్బేరు పాఠశాల విద్యార్థినిలు, 8 క్లాస్ ధరణి ప్రవంత్ పాల్గొన్నారు. కాలుష్య నివారణ అనే మార్గాలు అనే అంశంపై ప్రాజెక్టు చేసి ప్రదర్శించడం జరిగింది. పాఠశాల విద్యార్థులు సైన్స్ ఫేర్ నందు జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం పొందడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏ ఎమ్ ఓ మహానంది,డీఎస్ఓ శ్రీనివాసులు, జి సి డి ఓ శుభలక్ష్మి సెక్టార్ రియల్ ఆఫీసర్ యుగంధర్, పి ఎం ఎస్ ఆర్ ఐ పాఠశాల జిల్లా ఆర్పి వాల రాముడు హాజరయ్యారు.

# పురపాలక వాహనాల నిర్వహణపై నిర్లక్ష్యం



కొత్తగూడెం:కొత్తగూడెం పురపాలకంలో చెత్తను తరలించే ట్రాక్టర్లు, స్వచ్ఛ ఆటో ట్రాలీలకు కనీసం బీమా చేయించడం లేదు. కొంతకాలంగా ఆయా వాహనాల నిర్వహనను అధికార యంత్రాంగం గాలికొదిలేసింది. నిత్యం రహదారులపై తిరిగే వాహనాలకు కనీసం బీమా చేయించకపోవడం ఏమిటని పుర ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏదైనా జరిగితే బాధిత కుటుంబాలను ఎవరు ఆదుకుంటారని నిలదీస్తున్నారు. పురపాలకంలో మొత్తం 36 వార్డులున్నాయి. ఇంటింటా చెత్త సేకరణకు వార్డుకు ఒకటి చొప్పున స్వచ్ఛ ఆటో ట్రాలీలను కేటాయించారు. గతంలో అనుభవం గల ఆటో డ్రైవర్లు వీటిని నడిపేవారు. పురపాలకం వేతనాలు ఇవ్వకపోవడం, యూజర్ ఛార్జీలు వసూలు చేసుకునే పరిస్థితుల్లేక చాలామంది విధులను మానేశారు. ఈ క్రమంలో సరైన అనుభవం, అర్హత లేని వారితో వాహనాలను నడిపస్తూ అధికార యంత్రాంగం పబ్బం గడుపుతోంది. చెత్త వాహనాలు నడిపేవారికి లైసెన్స్‌తో పాటు బ్యాడ్జీలు తప్పనిసరిగా ఉండాలనేది నిబంధన. కానీ 'గూడెం'లో అసలు లైసెన్సే లేనివారికి వాహనాల్ని అప్పగించేశారు. వార్డుల్లో చెత్త పేరుకుపోతే ప్రజల్లో వ్యతిరేకత వస్తుందనే భయంతో స్థానిక కౌన్సిలర్లు కూడా చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. ఇతర వాహనాల విషయంలోనూ బీమా చేయించడంలో నిర్లక్ష్యం చేస్తుండటం అధికారుల వంతవుతోంది. గతంలో ఓ పారిశుద్ధ్య కార్మికురాలు ట్రాక్టర్ పై నుంచి కిందపడి ప్రాణాలు కోల్పోయింది. ఆ వాహనానికి బీమా లేకపోవడంతో బాధిత కుటుంబానికి పరిహారం దక్కలేదు. అయినా యంత్రాంగంలో మార్పు రావడం లేదు. సరైన రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇన్సూరెన్స్ లేని వాహనాలను రోడ్లపై తిప్పుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఈ విషయంపై శానిటరీ ఇన్‌స్పెక్టర్ వీరభద్రాచారి 'న్యూస్‌టుడే' వివరణ ఇస్తూ.. 'లైసెన్స్, పత్రాల్లేకుండా స్వచ్ఛ ట్రాలీలు నడిపే నిర్వాహకులతో వెంటనే మాట్లాడతాం. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. పురపాలక ట్రాక్టర్లకు కాల పరిమితి ముగిసిన వెంటనే బీమా రెన్యువల్ చేయించాం. స్వచ్ఛ వాహనాలకూ జీవితకాల బీమా చేయించాం' అని అన్నారు.

# వరుణుడి జోరు.. సాగు హుషారు



ఖమ్మం: అదును మీదపడటంతో అన్నదాతలు సాగు పనుల్లో నిమగ్నమయ్యారు. ఇప్పటికే మొలకెత్తిన పైర్లకు కలుపు తీయడం, ఎరువులు అందించడం, పురుగు మందులు పిచికారీ చేయడం వంటివి చేస్తున్నారు. వరి సాగు చేసే రైతన్నలు నార్లు పోసేందుకు సిద్ధమయ్యారు. ఆయిల్‌పాం అనగానే రాష్ట్రంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుర్తురాక మానదు. జూన్ నాటికి 64 వేల ఎకరాలకు పైగా తోటలు విస్తరించడం విశేషం. వీటితో పాటు వేలాది ఎకరాల్లో సాగయ్యే ఉద్యాన పంటలకు తాజా వర్షాలతో మేలు కలుగుతుంది. ఖమ్మం జిల్లాతో పోల్చిచూస్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వరుణుడి జోరు ఎక్కువే. ఇటీవలి నుంచి భారీ వర్షాలు నమోదవుతున్నాయి. అన్ని మండలాల్లోనూ సాధారణానికి మించి వర్షపాతం నమోదైంది. ఆదివారం నాటి పరిస్థితిని పరిశీలిస్తే జిల్లాలో మొత్తం 1,024.6 మి.మీ., సగటున 44.5 మి.మీ. వర్షం కురిసింది. కరకగూడెం 18, పినపాక 27.2, చర్ల 36.6, దు మ్ముగూడెం 38.6, అశ్వాపురం 58.6, మణుగూరు 64.6, ఆళ్లపల్లి 31.4, గుండాల 48.6, ఇల్లెందు 10.8, టేకులపల్లి 34.2, జూలూరుపాడు 70.2, చంద్రుగొండ 64., అన్నపురెడ్డిపల్లి 32.2, చుంచుపల్లి 54, సుజాతనగర్ 31.2, కొత్తగూడెం 56, లక్ష్మీదేవిపల్లి 33.4, పాల్వంచ 44.4, బూర్గంపాడు 72.4, భద్రాచలం 77.2, ములకలపల్లి 94.4, దమ్మపేట 12.2, అశ్వారావుపేట మండలంలో 14.4 వర్షపాతం నమోదైంది. ప్రస్తుతం అన్ని రకాల పంటల సాగు పనులకు అనుకూల వాతావరణం ఏర్పడింది. పొడి దుక్కిలో విత్తనాలు వేసిన పత్తి రైతులు ఇప్పటికే పైరులో మొదటి పాటు (చెట్ల మధ్య దున్నడం) మొదలు పెట్టారు. ఇతర మెట్ట పంటలైన పెసర, కంది, మొక్కజొన్న, పచ్చిరొట్ట ఏపుగా పెరిగేందుకు వర్షాలు తోడ్పడనున్నాయి. చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు, ఇతర జలాశయాల్లోకి ప్రవాహం భారీగా చేరుతోంది. ఆయకట్టు పరిధిలోని రైతులు వరి నార్లు పోస్తున్నారు.

## బ్యాంకర్లు సకాలంలో

# పంట రుణాలు అందించాలి: కలెక్టర్



కొత్తగూడెం : ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా బ్యాంకర్లు సకాలంలో పంట రుణాలు అందించాలని కలెక్టర్ జితేశ్ వి.పాటిల్ ఆదేశించారు. బ్యాంకర్లతో కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జిల్లా రైతులకు రూ.2,710 కోట్ల పంట రుణాలు అందించాలనే లక్ష్యాన్ని నిర్దేశించినట్లు చెప్పారు. ఇప్పటివరకు రూ.1,400.24 కోట్లను విడుదల చేశామన్నారు. రుణాల రెన్యువల్‌పై బ్యాంకులు ప్రత్యేక క్యాంపులు నిర్వహించి అవగాహన కల్పించాలని తెలిపారు. రైతు భరోసా, రైతుబీమా, పీఎం కిసాన్ సమ్మాన్ యోజన సాయాన్ని రుణ బకాయిల కింద జమచేసుకోవడానికి వీలు లేదని స్పష్టం చేశారు. హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంకులు లక్ష్యం మేరకు రుణాలు అందించాలని ఆదేశించారు. యువతకు ఉపాధి రుణాలు అందించి ప్రోత్స హించాలన్నారు. గిరిజనులకు కూరగాయల సాగు, నర్సరీల పెంపకం, కోల్డ్ స్టోరేజీలు, వ్యవసాయ పరికరాల కొనుగోలుకు రుణాలు మంజూరు చేయాలని చెప్పారు. నాబార్డ్ రుణ ప్రణాళిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. డీఆర్‌డీఓ విద్యాచందన, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి, డీడబ్ల్యూఓ సంజీవరావు, డీహెచ్‌ఓ సూర్యనారాయణ, ఏడీఏ రవి, ఆర్‌బీఐ అధికారులు పృథ్వీ, సుజీత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు. 'ధరణి' దరఖాస్తులను వారం రోజుల్లోగా పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిత్తల్ హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా క్షేత్రస్థాయి విచారణ చేపట్టి వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు. ఆర్డీఓలు మధు, దామోదర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# మీ-సేవలో.. అక్రమాలకు చెక్



రాజపేట:వేగంగా సేవలు అందించాలనే ఉద్దేశంతో అప్పట్లో ప్రభుత్వం మీ-సేవ కేంద్రాల వ్యవస్థను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. గతంలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా ధ్రువపత్రాలు, ఇతర అవసరాలకు రైతులు, విద్యార్థులు రాతపూర్వక దరఖాస్తు చేసుకునే వారు. ఇప్పుడంతా ఆ సేవలన్నీ మీ-సేవ కేంద్రాల్లోనే కొనసాగుతున్నాయి. రెవెన్యూ శాఖకు సంబంధించిన సేవలు ఎక్కువగా ఉండటం గమనార్హం. ఇందులో ఆయా సేవలకు సంబంధిత రుసుంలను ప్రభుత్వం నిర్దేశించింది. ఆ రుసుం వివరాలను వినియోగదారులు కనిపించేలా కేంద్రాల్లో బోర్డులు ప్రదర్శించాలి. యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రభుత్వ, టీఆర్ఎస్, టీజీటీఎస్ కలిపి మొత్తంగా 76 మీ సేవ కేంద్రాలున్నాయి. కొందరు నిర్వాహకులు నిర్దేశించిన రుసుంతో పాటు అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు గత కొంత కాలంగా ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం నగదు రహిత చెల్లింపుల విధానానికి శ్రీకారం చుట్టింది. మీ సేవ కేంద్రాల్లో రుసుం చార్టుల్లో ఉన్న మొత్తానికి, వసూలు చేస్తున్న దానికి పొంతన ఉండటం లేదనే వాదనలున్నాయి. అదనపు వసూళ్లపై ప్రశ్నిస్తే జిల్లాలో అక్కడక్కడ నిర్వాహకులు దురుసుగా వ్యవహరిస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఇదే విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదులందినా, తరచూ అధికారులు తనిఖీలు చేపట్టినా వ్యవహారంలో మార్పు కనిపించడం లేదనేది వాస్తవం. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో అదనపు వసూళ్లకు అడ్డుకట్ట పడే అవకాశం ఉండనుంది. చెల్లింపులు నగదు రహితం కావడంతో ఎంత వసూలు చేశారన్నది ఉన్నతాధికారులకు ఇట్టే తెలిసిపోతుంది. అదనంగా తీసుకునే వారిపై తక్షణ చర్యలు తీసుకునేందుకు ఆస్కారం ఉంటుందని అధికార వర్గాలు చెబుతున్నాయి.

# సీఎంఆర్ బకాయిల వసూలుకు.. రంగం సిద్ధం



హుజూర్‌నగర్ : సీఎంఆర్ బకాయి బియ్యం వసూలు చేసేందుకు అధికారులు అన్ని ప్రయత్నాలు చేశారు. చివరకు బకాయిపడిన మిల్లర్లకు ధాన్యం కేటాయింపులు లేకుండా చేశారు. అలాంటి మిల్లర్లు రాష్ట్ర వ్యాప్తంగా 60 మంది ఉండగా, ఒక్క సూర్యాపేట జిల్లాలోనే 16 మంది ఉన్నారు. వీరందరినీ డీఫాల్టర్లుగా ప్రకటించారు. కోర్టుకు వెళ్తే తమకు బియ్యం చెల్లింపుపై వాయిదా దొరుకుతుందని వారు అధికారులను బెదిరిస్తూ వచ్చారు. ఒక్క సూర్యాపేటలోనే రూ.64 కోట్ల విలువైన బియ్యం పెట్టాల్సి ఉండటంతో అధికారులు దూకుడుగా వ్యవహరించారు. కోదాడ, సూర్యాపేటలోని కొందరు మిల్లర్లు కోర్టును ఆశ్రయించడంతో వారికి అక్కడ చుక్కెదురైంది. తీసుకున్న ధాన్యానికి బియ్యం వెంటనే ఇవ్వాలని, లేకుంటే ఏసీబీని రంగంలోకి దించుతామని, ఆర్ఆర్ యాక్టునూ అమలు చేస్తారని కోర్టు వ్యాఖ్యానించడంతో పౌరసరఫరాల అధికారులు ఆనందంవ్యక్తం చేస్తున్నారు. మిల్లర్లకు ఇది మింగుడు పడకుండా ఉంది. 2019-20, 2020-21, 2021-22 వానాకాలం,యాసంగి, 2022-23 వానాకాలం సీజన్ల బకాయిల వసూలుకు మిల్లర్లపై కఠినంగా వ్యవహరించడంతో పాటు జప్తులు, అవసరమైతే క్రిమినల్ కేసులైనా నమోదు చేసే అవకాశాలు ఉన్నాయి.

## రంజాన్ మాస శుభాకాంక్షలు

# తెలిపిన : చీకటి కార్తీక్



**కొత్తగూడెం టౌన్ మార్చి 1 ( తెలంగాణ పత్రిక)**ోటి నుండి రంజాన్ మాసం ప్రారంభమవుతున్న దృష్ట్యా 30 రోజుల పాటు ఉపవాస దీక్షలు కొనసాగించునున్న ముస్లిం సోదర-సోదరిమణులపై ఆ అల్లాహ్ దయ చల్లగా ఉండాలని యూత్ కాంగ్రెస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ కోరారు. శనివారం రంజాన్ చంద్రవం క దర్శనంతో రంజాన్ మాసం ప్రారంభ ం కాబోతుతున్న నేపథ్యంలో ఈ రంజాన్ మాసం అందరికీ మంచి జరగాలని ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి పండగ సామరస్యతను కాపాడాలి అదేవిధంగా ఐక్యతగా నెలరోజుల పాటు రంజాన్ మాసాన్ని ఆధ్యాత్మికంగా ఆస్వాదించాలని ఆయన కోరారు. మరోసారి జిల్లా ప్రజలకు రంజాన్ మాస శుభాకాంక్షలు ఈ సందర్భంగా చీకటి కార్తీక్ తెలియజేశారు..

# ప్రభుత్వ భూమిని పట్టించుకోరా



**మందమర్రి టౌన్ మార్చి 01 (తెలంగాణ పత్రిక)**బి ఎస్ పి చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్‌ప్రభుత్వ భూమిని పట్టించుకోండంటూ జిల్లా జాయింట్ కలెక్టర్ సభవత్ మోతిలాల్ నాయక్ కు వినతి పత్రం ఇచ్చిన బహుజన్ సమాజ్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్. అనంతరం ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూమంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలో గల భూమి సర్వే నంబర్ 364 విస్తీర్ణం ఎకరం 30 గుంటలు రికార్డులలో ప్రభుత్వ భూమిగా ఉంది అట్టి ప్రభుత్వ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారి వెంచర్ వేసి ప్లాట్లుగా చేసి అదే వెంచర్లో కొన్ని సంవత్సరాల క్రితం ఫామ్ హౌస్ నిర్మించినట్టు సమాచారం అన్నారు ముల్కల్ల రాజేంద్రప్రసాద్. విచారణ జరిపి అట్టి ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకొని వాటిలోని నిర్మాణాలను తొలగించాలని, ప్రభుత్వ భూమిని కాపాడాలని బహుజన్ సమాజ్ పార్టీ కోరిందన్నారు బహుజన్ సమాజ్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా నాయకులు వేముల వీరేందర్, దాగామ శ్రీనివాస్, కుమ్మరి కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు

## అమరవీరుల త్యాగాలు

# వృధా కాలేదు..



**నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మార్చి:-1**

నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో అంబేద్కర్ విగ్రహం కూడలిలో మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దిర్శించర్ల మాదిగ బిడ్డలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# రైతులపై జాలిలేని కాంగ్రెస్ ప్రభుత్వం



**మఠంపల్లి, మార్చి 1,(తెలంగాణ పత్రిక )**తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అన్నివిధాలుగా వేధింపులకు గురిచేయటమే కాక అప్పుల ఊభిలోకి నెట్టి ఆత్మహత్యలు చేసుకునేలా చేస్తుందని బి ఆర్ ఎస్ మఠంపల్లి మండల నాయకుడు నరాలశెట్టి గోపి నాయుడు ప్రభుత్వ తీరుపై మండి పడ్డారు. శనివారం సూర్యాపేట జిల్లా మండల కేంద్రమైన మఠంపల్లి లో ఆయన మాట్లాడుతూ సాగర్ ఆయుకట్టు రైతులకు సాగునీరు అందక పంటలు ఎండి పోతున్నాయని సకాలంలో రైతులకు నీరు అందక పోవడంతో చేతికోచ్చే పంటను పశువులకు మేతగా వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీ కాక, రైతుబంధు రాక రైతన్న తీవ్ర ఇబ్బందులు ఎదురకొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరచి రైతుల సమస్యలపై స్పందించాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థులలో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకే

# 'స్ఫూర్తి" కార్యక్రమం- ఎంపీడీవో డాక్టర్ లెక్కల అరుంధతి



నర్సంపేట మార్చి 01 (తెలంగాణ పత్రిక): దుగ్గొండి, మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, వివిధ ప్రభుత్వ సంక్షేమ శాఖల వసతి గృహాల విద్యార్థులకు జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించడం కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు.విద్యార్థులకు అనుభవం కలిగిన రిటైర్డ్ ఉపాధ్యాయుల సమన్వయంతో విద్యార్థులకు ఉద్వేగాలను ఎదుర్కొనే నైపుణ్యాలపై వివరించి వారిలో ఆత్మస్థైర్యం కల్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ. పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలు రాబోయే 10 పరీక్షలలో ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా. స్ఫూర్తి కార్యక్రమం ద్వారా విద్యార్థినిల్లో స్వీయ అవగాహన సానుభూతి నైపుణ్యాలు, సమస్య పరిష్కార నైపుణ్యాలు నిర్ణయం తీసుకునే నైపుణ్యాలు, ప్రభావంతమైన కమ్యూనికేషన్, భావోద్వేగ సమతుల్యత నైపుణ్యాలు, ఒత్తిడిని జయించే నైపుణ్యం విద్యార్థులలో కల్పిస్తూ జీవన నైపుణ్యాలపై. కేజీబీవీ వసతి గ్రహంలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహించడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ పరికి రత్నం , స్పెషల్ ఆఫీసర్, పి మంజుల, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు

# వ్యాధుల కాలం.. అప్రమత్తతే కీలకం!



ములుగు: పల్లెలు, పట్టణాల్లో అపరిశుభ్రం నెలకొంటోంది. గుంతలు, మురుగు కాల్వలు, ఖాళీ స్థలాల్లో నిలిచే నీరు మశకాలకు ఆవాసంగా మారుతున్నాయి. కీటక, నీటిజనిత వ్యాధులకు ఊతమిస్తున్నాయి. ముసురుకొస్తున్న వ్యాధుల ముప్పు అధికారుల్లో అప్రమత్తతను హెచ్చరిస్తోంది. జిల్లా పరిధిలో 419 గ్రామాల్లో 3.52 లక్షల జనాభా ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ములుగు జిల్లా ఆసుపత్రి, వెంకటాపురం, ఏటూరునాగారంలో సీహెచ్‌సీలు, 15 పీహెచ్‌సీలు జిల్లాలో ఉన్నాయి. అనుబంధంగా పల్లెస్థాయిలో 51 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లు, 38 ఆరోగ్య ఉప కేంద్రాలు నిర్వహిస్తున్నారు. ఇదంతా ఓ వైపు కాగా.. వైద్యులు, సిబ్బంది కొరతతో గ్రామీణంలో సకాలంలో సేవలు అందని పరిస్థితి ఉంది. ఇది వ్యాధుల ముప్పేట దాడికి ప్రతీ ఏటా కారణమవుతోంది. వ్యాధులు వ్యాప్తి చెందటంపై వైద్యశాఖ అప్రమత్తమైంది. ఇందుకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి వలసల కారణంగానే దోమల వ్యాప్తి చెందుతున్నట్లు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చింది. ఈ క్రమంలో జిల్లా వ్యాప్తంగా గొత్తికోయ గూడేలపై ఈ ఏడాది ప్రత్యేక దృష్టి సారించేలా ప్రణాళిక చేసింది. జిల్లాలో 60కి పైగా గొత్తికోయగూడేల్లో 6,426 మంది నివసిస్తున్నట్లు క్షేత్రస్థాయి సర్వే ద్వారా తేల్చారు. ఈ గూడాల్లో వ్యాధులపై చైతన్యం కలిగించడం, ఛత్తీస్‌గఢ్ నుంచి రాకపోకలు సాగిస్తే ముందస్తు ఏర్పాట్లు చేసుకునేలా చొరవ చూపుతున్నారు. దోమతెరల ఊసేలేదు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రభావిత పల్లెలకు అందాల్సిన తెరలు గ్రామాలకు చేరలేదు. రెండేళ్ల కిందట సరఫరా చేపట్టగా, ప్రస్తుత ఏడాదికి వైద్యశాఖ ఎదురుచూస్తోంది. జిల్లా వ్యాప్తంగా 34 వేల దోమతెరలు అవసరం ఉన్నట్లు ప్రాథమికంగా అంచనా వేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదించినట్లు వైద్యశాఖ చెబుతోంది. వానాకాలానికి ముందే రావాల్సిన ఈ సామగ్రి నేటికీ అందకపోవడం గుబులు కలిగిస్తోంది. దోమల నివారణకు పిచికారి సైతం నెమ్మదిగానే సాగుతోంది. వ్యాధుల కాలం ఆరంభానికి ముందే జిల్లాలోని పలు ప్రాంతాల్లో మలేరియా, డెంగీ కేసులు నమోదయ్యాయి. కన్నాయిగూడెం, రొయ్యూరు, కొడిశాల, తాడ్వాయి, పస్రా, వాజేడు, పేరూరు, ఎదిర తదితర ఎనిమిది పీహెచ్‌సీల పరిధిలోని 15 ఆరోగ్య ఉప కేంద్రాలు మలేరియా ప్రభావిత ప్రాంతాల జాబితాలో చేరాయి. ఈ పరిధిలోని 123 గ్రామాలు తీవ్ర ప్రభావిత పల్లెలుగా వైద్యశాఖ నిర్ధారించింది. దోమకాటు ప్రభావిత ప్రాంతాలతో పాటు ఇతర పల్లెల్లోనూ ఈ ఏడాది మే నాటికి 13 మలేరియా, 4 డెంగీ కేసులు నమోదయ్యాయి. అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో తీవ్రంగా శ్రమిస్తేనే కాలానుగుణ వ్యాధులను కట్టడి చేయొచ్చు. ఇందుకు ప్రభుత్వశాఖల్లో సమన్వయం అవసరం.

# బాహ్యావలయ రహదారి నిర్మాణానికి కసరత్తు

మహబూబాబాద్,పట్టణంలో ద్విచక్రవాహనాలతో పాటు ఇతర వాహనాలు కలిపి సుమారు 30 వేల వరకు ఉంటాయని అంచనా. వీటితో పాటు నిత్యం వివిధ ప్రాంతాల నుంచి వచ్చి వెళ్లే వాహనాలతో సంఖ్య రెట్టింపవుతోంది. పట్టణంలోని ప్రధాన వీధుల్లో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారుతోంది.

బాహ్యావలయ రహదారి నిర్మాణంతోనే ఈ ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభించనుందని పురపాలక సంఘం భావించింది. జిల్లా కేంద్రంలో నలువైపుల సుమారు 11.750 కి.మీ., పొడవులో జాతీయ రహదారులకు అనుసంధానిస్తూ నాలుగు బాహ్యావలయ రహదారుల నిర్మాణం చేపట్టేందుకు ఇటీవల పురపాలకవర్గం నిర్ణయించింది. రహదారి నిర్మాణం ప్రారంభమైన ప్రదేశం

నుంచి పూర్తయ్యే వరకు అవసరమయ్యే నిధులపై అంచనాలను తయారు చేసేందుకు సర్వే చేపట్టడానికి రూ. 23.50 లక్షలు కేటాయిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించింది. అనుభవం కలిగిన సంస్థ ద్వారా సర్వే చేబట్టి అనంతరం సమగ్ర నివేదిక(డీపీఆర్) రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదించనుంది.